జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 30 ఆగస్టు 2025 | సంపుటి: 18 | సంచిక: 175 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , భాద్రపద మాసము , దక్షణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:33 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## జపాన్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం

**చంద్రయాన్ మిషన్ కోసం కలసి పరిశోధనలు**
**ప్రధాని పర్యటన సందర్భంగా రెండు దేశాల అంగీకారం**

న్యూఢిల్లీ,ఆగస్ట్29(ప్రజాజ్యోతి): అంతరిక్షరంగంలో గొప్ప విజయాలు సాధిస్తోన్న భారత్ కీలక భాగస్వామ్యాన్ని కుదుర్చుకుంది. చంద్రుడిపై పరిశోధనల కోసం చేపట్టే

మిగతా1 2లో..

## లంబాడీ, సుగాలీ, బంజారాలు ఎస్టీలు కాదు

**వారిని జాబితా నుంచి తొలగించాలని పిటిషన్**
**విచారణ చేపట్టిన సుప్రీం.. కేంద్ర, రాష్ట్రాలకు నోటీసులు**

న్యూఢిల్లీ,ఆగస్ట్29(ప్రజాజ్యోతి): లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలోనుంచి తొలగించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు కాగా, దీనిపై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ జరిపింది. కేంద్రం,

మిగతా 2లో..

# జీఎస్టీ సవరణల నష్టాన్ని కేంద్రమే భరించాలి

- రాష్ట్రాల ఆదాయం దెబ్బతినకుండా చూడాలి
- **జీఎస్టీ కౌన్సిల్ భేటీలో పలు రాష్ట్రాల ఆర్థికమంత్రుల డిమాండ్**
- జీఎస్టీ రేట్ రేషనైలేజేషన్‌తో రెవెన్యూపై ప్రభావం
- రాష్ట్రాలు బలపడితేనే.. దేశం పటిష్టంగా ఉంటుంది
- జీఎస్టీ నష్టాలకు కేంద్రమే ప్రత్యామ్నాయం చూడాలి
- తెలంగాణ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క డిమాండ్



న్యూఢిల్లీ,ఆగస్ట్29(ప్రజాజ్యోతి): కేంద్రం వస్తు సేవల పన్ను జిఎస్‌టి రేటు నిర్మాణాన్ని సవరించడంతో ఆదాయ నష్టాన్ని ఎదుర్కొంటున్న రాష్ట్రాలకు పరిహారం చెల్లించాలని ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు శుక్రవారం డిమాండ్ చేశాయి. జిఎస్‌టి రేటు నిర్మాణ సవరణ ప్రతిపాదనతో రాష్ట్రాలకు సుమారు రూ. 1.5కోట్ల నుండి రూ.2 లక్షల కోట్ల వరకు ఆదాయ నష్టం

మిగతా 2లో..

## నగర వీధుల్లో బాల్యం బరువెక్కుతోంది

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29, (ప్రజాజ్యోతి): భద్రాద్రి కొత్తగూడెం కార్పొరేషన్ వీధుల్లో కనిపించిన ఒక చిన్నారి దృశ్యం ఇది. ఎవరూ చూసినా మనసును కదిలించేలా చేసింది. చెప్పులు లేకుండా



వేడి రహదారిపై వంగిన తలతో, భుజంపై సంచి వేసుకుని నడుస్తున్న ఆ చిన్నారి అడుగులు.. మనకు పేదరికం, ఆకలి, ప్రభుత్వ నిర్లక్ష్యంపై చెబుతున్న కబుర్లు. అసలు బాల్యం అంటే బడి గోడలు, ఆటల మైదానాలు, కలల పుస్తకాలు. కానీ ఈ చిన్నారికి మాత్రం.. బాధ్యతల భారం, ఆకలి ఆవేదనలే మిగిలింది. ఇలాంటి దృశ్యాలు మన కార్పొరేషన్ పరిధిలో తరచూ కనిపిస్తూనే ఉన్నాయి. విటిపై స్పందించే అధికార యంత్రాంగం మాత్రం పెద్దగా స్పందించకపోవడమే ఇప్పుడు గమనార్హం. మెప్మా పేరుతో, బాల కార్మికుల నివారణ పథకంగా ప్రత్యేక వారోత్సవాలు అధికారులు ప్రతి యేటా నిర్వహిస్తారు. అందులో అప్పుడప్పుడు పెద్ద పెద్ద నినాదాలు వినిపిస్తాయి. కానీ ఆ పండుగ రోజులు గడిచిపోయాక మళ్లీ వీధుల్లో అదే చిన్నారులే భారమైన సంచులు మోస్తూ తిరుగుతారు. ఆ బాధని ఎవరు గుర్తించరు. అనునిత్యం పేదరికపు గొలుసులు ఈ బాల్యాన్ని బంధిస్తూనే ఉన్నాయి. బడి గంట మోగుతున్నా ఈ పిల్లల చెవులకు వినిపించడం లేదు. సంక్షేమ పథకాలు ప్రచారంతోనే ఆగిపోతున్నాయా..? లేక వీధి పిల్లల కళ్లలో వెలుగులు నిమ్పుతున్నయా.. ? అన్న ప్రశ్నలు ఈ దృశ్యం చూసిన ప్రతివాడినీ వెంటాడుతున్నాయి.

## సుప్రీం జడ్జిలుగా జస్టిస్ అరాధే, జస్టిస్ పంచోలీలు

**నూతన జడ్జిలతో ప్రమాణం చేయించిన చీఫ్ జస్టిస్**



న్యూఢిల్లీ,ఆగస్ట్29(ప్రజాజ్యోతి): జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ విపుల్ ఎం.పంచోలీలు సుప్రీంకోర్టు జడ్జీలుగా ప్రమాణస్వీకారం చేశారు. భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్ శుక్రవారం వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఇద్దరు కొత్త జడ్జీల నియామకంతో కోర్టులో పూర్తి స్థాయి జడ్జీల సంఖ్య తిరిగి 34కి చేరుకుంది. 2025 నవంబర్ 23న సిజెఐ బి.ఆర్.గవాయ్ పదవీవిరమణ చేసే వరకు సుప్రీంకోర్టు ఫుల్ బెంచ్ విధులు నిర్వహించనుంది. అయితే జస్టిస్ పంచోలీని సుప్రీంకోర్టుకు ఎంపిక చేస్తూ కొలిజీయం తీసుకున్న నిర్ణయంపై ఆసభ్యుల్లో ఒకరైన జస్టిస్ బి.వి.నాగరత్న భిన్నాభిప్రాయం

మిగతా 12లో..

## దెబ్బతిన్న పంచాయితీరాజ్ రోడ్ల పునరుద్ధరణ

**తాత్కాలిక మరమ్మత్తుల కోసం రూ.22.71 కోట్లు**

హైదరాబాద్,ఆగస్ట్29(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో భారీ వర్షాలకు దెబ్బతిన్న పంచాయతీరాజ్ రహదారులను వీలైనంత త్వరగా పునరుద్ధరించాలని

మిగతా 2లో..

# మెరుగైన బోధన దిశగా ప్రమాణాలు

- అన్ని విద్యా సంస్థల్లో ఫేషియల్ రికగ్నేషన్
- నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలి
- విద్యాశాఖపై ఐసీసీలో సీఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్,ఆగస్ట్29(ప్రజాజ్యోతి): పాఠశాలలు మొదలు విశ్వ విద్యాలయాల వరకు ప్రతి విద్యా సంస్థలోనూ మెరుగైన బోధన సాగాలని.. విద్యా బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రొఫెషినల్ కోర్సులు బోధించే కళాశాలల్లో విద్యార్థులు, బోధన సిబ్బందికి ఫేషియల్ రికగ్నేషన్ తప్పనిసరి చేయాలని సీఎం ఆదేశించారు. పాఠశాల నుంచి విశ్వవిద్యాలయాల వరకు విద్యా బోధనలో నాణ్యతా ప్రమాణాలు మరింత పెంచాలని రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. ముఖ గుర్తింపుతో హాజరు శాతం మెరుగవడంతో పాటు– ప్రొఫెషనల్ విద్యాసంస్థల్లో లోటు–పాట్లను అరికట్టవచ్చన్నారు. విద్యాశాఖపై ఐసీసీలో సీఎం సమీక్ష నిర్వహించారు. విద్యాశాఖ పరిధిలో అదనపు గదులు, వంట గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణం వేర్వేరు విభాగాలు చేపట్టడం సరికాదని సీఎం అభిప్రాయపడ్డారు. నిర్మాణాల నాణ్యతా ప్రమాణాలు, పర్యవేక్షణ, నిధుల మంజూరు, జవాబుదారీతనం కోసం ఒకే విభాగం కింద ఉండాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేపట్టాలని..

మిగతా 2లో..



# హైదరాబాద్‌లో మరోమారు భారీ వర్షం

## వరద నీటిలో లోతట్టు ప్రాంతాలు

- మూసీనదికి పెరిగిన వరద
- మంచిరేవ్ల వద్ద బ్రిడ్జిపై నుంచి ప్రవాహం
- ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు మూసివేత
- కాళేశ్వరం వద్ద పోటెత్తిన గోదావరి
- పుష్కర ఘాట్లపై నుంచి వరద ప్రవాహం
- నగరంలో జంటజలాశయాలకు పోటెత్తిన వరద
- గేట్లు ఎత్తడంతో మూసీలోకి భారీగా వరదనీరు
- పలు మార్గాల్లో రాకపోకలు నిలిపివేత



హైదరాబాద్,ఆగస్ట్29: హైదరాబాద్‌లో మళ్లీ వర్షం దంచికొట్టింది. శుక్రవారం సాయంత్రం పలు చోట్లు– భారీ వర్షం కురిసింది. నగరంలోని సికింద్రాబాద్, బేగంపేట్, అమీర్ పేట్, పంజాగుట్ట, ఖైరతాబాద్, బంజారాహిల్స్, మణికొండ, కూకట్ పల్లి తదితర ప్రాంతాల్లో వాన పడుతోంది. దీంతో లోతట్టు– ప్రాంతాలు వరద నీటిలో చిక్కుకున్నాయి. పలు చోట్ల రహదారులపై వరద నీరు ప్రవహిస్తుండటంతో వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు గత మూడు నాలుగు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. కుండపోత వానలకు కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, తదితర జిల్లాలు ఆగమాగమయ్యాయి. వరద ప్రవాహంలో పలు గ్రామాలు, తండాలు నీట మునిగిపోయాయి. దీంతో చాలా మంది నీరాశ్రులయ్యారు. ఎగువ నుంచి జంట జలాశయాలకు భారీగా వరద వస్తున్నది. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలు పూర్తిస్థాయిలో నిండటంతో జలమండలి అధికారులు ఉస్మాన్‌సాగర్ 8 గేట్లు ఎత్తారు.

మిగతా 2లో..

## కమిషన్ చెల్లింపులో నిర్లక్ష్యం

**1నుంచి రేషన్ షాప్‌ల బంద్**
**తెలంగాణ రేషన్ డీలర్ల సంఘం వెల్లడి**

హైదరాబాద్, ఆగస్ట్29(ప్రజాజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ డీలర్లకు రావలసిన కమిషన్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రేషన్ డీలర్ల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఉచిత బియ్యం పథకాన్ని విజయవంతం చేసినట్లు- గొప్పలు చెప్పకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం డీలర్ల కమిషన్ డబ్బులు ఇవ్వడంతో తీవ్ర జాప్యం చేస్తోందని రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయికోటి రాజు

మిగతా 12లో..

## తీరనున్న యూరియా కష్టాలు


**ఫలించిన రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి**
**వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల వెల్లడి**

హైదరాబాద్,ఆగస్ట్29(ప్రజాజ్యోతి): యూరియా కోసం ఎదురు చూస్తోన్న రైతులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు శుభవార్త చెప్పారు. యూరియా సరఫరా కోసం రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలిస్తున్నాయని.. ఇందులో

మిగతా 12లో..

# నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ

- కాళేశ్వరం, బిసి రిజర్వేషన్లపై చర్చ
- ఏర్పాట్లను సమీక్షించిన స్పీకర్
- అసెంబ్లీలో కాళేశ్వరంపైనే ప్రధాన చర్చ
- కెసిఆర్ వస్తారా లేదా అన్నది అనుమానమే



హైదరాబాద్,ఆగస్ట్29(ప్రజాజ్యోతి): తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు శనివారం నుంచి అంటే.. ఆగస్టు 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై చర్చించనున్నారు. తొలిరోజు దివంగత జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు సంతాపం ప్రకటిస్తారు. నేటి నుండి ప్రారంభం కానున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాల నేపథ్యంలో నిర్వాహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసుశాఖ ఉన్నతాధికారుల తో శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముందస్తు సమావేశం నిర్వహించారు. శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , డిప్యూటీ– చైర్మన్ శ్రీ బండా ప్రకాష్ ముదిరాజ్ ,లెజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన

మిగతా 12లో..

# సంపాదకీయం

## రైతులకు దెబ్బమీద దెబ్బ !

ఇప్పటికే యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడ్డ రైతులపై దెబ్బమీద దెబ్బ అన్నట్లుగా అకాల వర్షాలు తీవ్రంగా దెబ్బతీసాయి. పలు జిల్లాల్లో విపరీతమైన భారీ వర్షాలతో పంటలన్నీ నీటమునిగాయి. వేసిన పంటలన్నీ నీటి పాలయ్యాయి. పెట్టుబడులు పూర్తిగా తుడిచి పెట్టుకు పోయాయి. అనేక జిల్లాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ఉత్తకాది రాష్ట్రాల్లోనూ ఇలాగే ఉంది. వరదలు వచ్చిన ప్రతిసారీ పంటనష్టం సకాలంలో అందడం లేదు. ప్రభుత్వం నష్టం అంచనా వేసి ఇచ్చే అరకొర పరిహారం కూడా ఎప్పుడు అందుతుందో తెలియదు. ఇకపోతే యూరియా సమస్య ఇప్పటికీ పరిష్కారం కాలేదు. దీనిని బట్టి రైతులు ఎంతగా ఇబ్బంది పడుతున్నారో అర్థం చేసు కోవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత మాత్రాన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టడం తగదు. బిజెపి నేతలు కూడా స్థానిక సమస్యపై చర్చించకుండా ఇక్కడి ప్రభుత్వంపైనే నిందలు వేసి చేతులు దులుపుకున్నారు. ప్రభుత్వం పలుమార్లు విన్నవించినా పెద్దగా స్పందించలేదు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు కేటాయించిన ఎరువులు కోటాను పరిశీలిస్తే తెలంగాణపై కొంత పక్షపాతం చూపిస్తున్నట్టుగానే కనిపిస్తోంది. ఈ సంవత్సరం పంటల సేద్యం పెరగవచ్చుననే దృష్టితో రాష్ట్రం 20 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించాలని కోరితే, రాష్ట్రానికేంద్రం కేటాయించింది 9.80 లక్షల టన్నులు మాత్రమే. ఆగస్టు ఆఖరినాటికి 8.30 లక్షల టన్నులు సరఫరా చేయాల్సిఉండగా ఈనెల ఆఖరికి వచ్చింది 5.66 లక్షల టన్నులు మాత్రమే. ఆ వివరాలు వ్యవసాయశాఖ మంత్రి పత్రికా ముఖంగా వివరించారు. ఇంకా సుమారు 3 లక్షల టన్నుల లోటు ఉండటం.. సకాలంలో కేంద్రం సరఫరా చేయకపోవటంతో రాష్ట్రవ్యాప్తంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. ఎప్పటికప్పుడు వస్తున్న ఎరువులను మానిటరింగ్ చేస్తూ యూరియాను డిమాండ్ ఉన్న ప్రాంతానికి పంపిస్తున్నామని, రైతులు ఎరువులు దొరకవని ఆందోళన చెందనవసరం లేదని ప్రభుత్వంప్రకటించింది. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నాయకులు.. పాలకుల వైఫల్యమే అంటూ, ఎరువులు సరఫరా చేయలేని చేతకాని ప్రభుత్వాలంటూ విమర్శనాస్త్రాలు గుప్పిస్తున్నారు. విమర్శలు, మాటలు పక్కకుపెట్టి యుద్ధప్రాతిపదికన ఎరువులు సరఫరా జరిగేలా చూడమని రైతులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. నిజానిజాలు పరిశీలించకుండా రాష్ట్రంలో ఒకరిపై ఒకరు రాజకీయ విమర్శలు చేసుకుంటున్నారు. రైతులు రాత్రింబవళ్లు సహకార బ్యాంకు గోదాముల వద్ద క్యూలైన్లో ఉంటూ.. పట్టా పాస్ బుక్కులు, చివరికి చెప్పులు కూడా క్యూలైన్లలో పెడుతూ, లైన్ లో ఘర్షణలు పడుతూ, కొన్నిచోట్ల లాఠీచార్జీలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఎందుకు ఈ పరిస్థితి వచ్చింది? దీనికి బాధ్యులు ఎవరన్నది ఆలోచించాలి. రాష్ట్రాలకు యూరియా కేటాయింపులు, సరఫరా పూర్తిగా కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ పరిధిలో ఉంటాయి. రాష్ట్రం గత ఏడాది వేసిన పంటలను దృష్టిలో పెట్టుకుని 10 శాతం విస్తీర్ణం పెరుగుతుందని అంచనా వేస్తూ కేంద్ర ప్రభుత్వానికి ఖరీఫ్ సీజన్ రాకముందే ప్రణాళిక రూపొందించి, 20 లక్షల మెట్రిక్ టన్నులు ఎరువులు కావాలని కేంద్రాన్ని కోరింది. గతంలో ఇచ్చిన 2 లక్షల టన్నులు ఇప్పటికే రాష్ట్రం వద్ద నిల్వలు ఉన్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. ఎప్పటికప్పుడు పంపుతున్నామని.. రూ. 80,000 కోట్లు సబ్సిడీ భరించామని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. యూరియాపై ప్రభుత్వం భరిస్తున్న సబ్సిడీ ఎక్కువగా ఉంది. ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోవాలి. చైనా నుంచే 20 శాతం దిగుమతి చేసుకోవాలి. సబ్సిడీని తగ్గించుకొనే ఎత్తులో భాగంగా తక్కువలో తెప్పించుకొనే ప్రయత్నం చేస్తుందని కేంద్రంపై విమర్శలు ఉన్నాయి. ఏదేమైనా అన్నదాతలకు అగచాట్లు- తప్పట్లేదు. ప్రస్తుతం వేసిన పంటలకు 15 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రభుత్వాన్ని కోరుతోంది. దాంతో డిమాండు ఎక్కువగా ఉండి.. సరఫరా తక్కువగా ఉండటంతో.. పంపిణీ కేంద్రాల దగ్గర వేకువ జాము నుంచే పడిగాపులు కాస్తున్నప్పటికీ సరుకు కొంతమందికే అందటంతో ఆందోళన మొదలయ్యింది. డిమాండును అడ్డుపెట్టుకొని పలుచోట్ల నల్ల బజారు విక్రయాలు యధేచ్ఛగా రూ.266 బస్తాను రూ. 400 వరకు అమ్ముతున్నారని విమర్శలు వస్తున్నాయి. పారిశ్రామిక అవసరాల కోసం వ్యవసాయ యూరియాను దారి మళ్ళిస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. అతిగా రసాయన ఎరువుల వినియోగం, పంట మార్పిడి విధానం లేనందున నేలలో మంచి బ్యాక్టీరియా నశిస్తుంది. అతిగా నీరు పెట్టడం, ఎరువులు, రసాయనాలు వాడటం వల్ల భూసారం క్షీణిస్తుంది. రసాయన ఎరువులు, గుమ్మరిస్తే ఫలసాయం రెట్టింపు కాదు. దీనిపై రైతాంగంలో అవగాహన పెంచడంలో ప్రభుత్వాల వైఫల్యం.. మన ఆహార భద్రతనే ప్రమాదంలోనికి నడుతుంది. సాగు భూములను కాపాడుకోవాలంటే ఎప్పటికప్పుడు భూసార పరీక్షలు నిర్వహిస్తూ, తగినంత పరిణామంలోనే ఎరువులు చల్లేలా అన్నదాతను చైతన్య పరచాలని భారత వ్యవసాయ పరిశోధన మండలి హెచ్చరించింది. అయితే మోడీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం ఇప్పటివరకు ఒక్కటంటే ఒక్క రైతు అనుకూల నిర్ణయం తీసుకోలేదు. అప్పుడప్పుడూ మద్దతు ధరలు పెంచడం తప్ప చేసిందేమీ లేదు. రైతుల సంఘాల నుంచి వ్యతిరేకతలు, ఆందోళనలు వస్తున్నా చర్చించడం లేదు. సాగుచట్టాలు తీసుకుని వచ్చాక అవి ఎందుకు మంచివో చెప్పలేక పోయింది. వాటిని రద్దుచేస్తున్న సమయంలోనూ ఎందుకు రద్దు చేస్తుందో చెప్పలేదు. గత పదేళ్లలో దేశవ్యాప్తంగా జాతీయ సాగు విధానం తీసుకుని రావవడంలోనూ.. దేశీయంగా పంటలను ప్రోత్సహించడంలోనూ విఫలమయ్యింది. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న మోడీ పండించిన పంటలను కొనుగోలు చేసే దిక్కు లేకుండా చేసింది. దేశీయంగా పంటలు పండుతున్నా ఎగుమతులపై ఆంక్షలు విధిస్తున్నారు. దీంతో రైతులు పోరుబాట పడుతున్నారు. ఈ పరిస్థితి నుంచి బయటపడే విధానాలు రావాలి. అందుకు తగిన కృషి చేయాలి.



# హైదరాబాద్‌లో మరోమారు భారీ వర్షం

మొదటిపేజీ తరువాయి..

మూసీ నదిలో వరద ఉధృతి పెరగడంతో మంచిరేవుల బ్రిడ్జిపై నుంచి వరద ప్రవహిస్తున్నది. ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ.. నార్సింగి ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు మూసివేసారు. మూసీ నదిలో వరద ఉధృతి పెరగడంతో మంచిరేవుల బ్రిడ్జిపై నుంచి వరద ప్రవహిస్తున్నది. అప్రమత్తమైన అధికారులు నార్సింగి వద్ద ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డును మూసివేశారు. సర్వీస్ రోడ్డు ఎంట్రీ-, ఎగ్జిట్‌ను మూసివేడంతో మంచిరేవుల-నార్సింగి మార్గంలో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో వాహనదారులు ఇతర మార్గాల ద్వారా వెళ్లాలని అధికారులు సూచించారు. ఉస్మాన్‌సాగర్ జలాశయానికి 900 క్యూసెక్కుల వరద వస్తున్నది. దీంతో ఎనిమిది గేట్లు- ఎత్తి 4,096 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఉస్మాన్‌సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 1790 అడుగులు. ప్రస్తుతం 1789.45 అడుగుల వద్ద ఉన్నది. అదేవిధంగా హిమాయత్‌సాగర్ జలాశయానికి 800 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండటంతో 3 గేట్లు- ఎత్తి 2,300 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 1763.50 అడుగులు. కాగా, ప్రస్తుతం 1762 అడుగులు నీటిమట్టం ఉన్నది. భారీ వర్షాలకు మరోసారి గోదావరిలోకి వరద పోటెత్తింది. కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద గోదావరి, ప్రాణహిత ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఇక్కడ వరద మొదటి ప్రమాదకర హెచ్చరిక స్థాయిని దాటింది. కాళేశ్వరంలో జ్ఞాన సరస్వతి, పుష్కర ఘాట్ల మెట్ల పైనుంచి వరద ప్రవహిస్తోంది. గోదావరి పరివాహక సమీప గ్రామాల్లో పంటలు నీట మునిగాయి. మహదేవపూర్ మండలంలో పంట భూముల్లోకి నీరు చేరింది. అన్నారం, చంద్రుపల్లి, నాగేపల్లి, మద్దులపల్లి, పలుగుల, బలిజాపూర్ గోదావరి పరివాహక ప్రాంతాల్లోని వాగులు ఉప్పొంగడంతో వందల ఎకరాల పత్తి పంట నీట మునిగింది. రెండోసారి పత్తి పంటనష్టంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీకి భారీగా వరద వచ్చి చేరుతోంది. ఎగువ నుంచి 9,71,880 క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తోంది. దీంతో 85 గేట్లు- ఎత్తి 9,71,880 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో.. కురుస్తున్న వర్షాలకు నదులు, వాగులు పొంగిపొర్లుతున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో మూసీ నది ఉగ్రరూపం దాల్చింది. జంట జలాశయాల గేట్లు ఎత్తడంతో మూసీకి వరద పోటెత్తింది. ఉస్మాన్ సాగర్ 8 గేట్లు- ఎత్తి 4100 క్యూసెక్కుల నీటిని, హిమాయత్ సాగర్ 3 గేట్లు- ఎత్తి 2300 క్యూసెక్కుల నీటిని మూసీలోకి విడుదల చేసినట్లు- అధికారులు తెలిపారు. నీటిని విడుదల చేయడంతో బాపుఘాట్, అత్తాపూర్, పురానాపూల్, చాదర్ఘాట్, మూసారంబాగ్ వద్ద వరద తీవ్రత పెరిగింది. దీంతో మూసి పరివాహక ప్రాంతాల ప్రజలను జీహెచ్ఎంసీ అప్రమత్తం చేసింది. జంట జలాశయాల గేట్లు- ఎత్తడంతో జియాగూడ 100 ఫీట్ రోడ్డుపై భారీగా వరద నీరు చేరింది. దీంతో రోడ్డును అధికారులు మూసివేశారు. జియాగూడ పురానాపూల్ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. ఈ క్రమంలో పురానాపూల్ నుంచి హైకోర్టుకు వెళ్లే వాహనాలను కార్వాన్ నుంచి దారి మళ్లించారు. కాగా, మూసారాంబాగ్ బ్రిడ్జ్‌పై కూడా.. మూసి నది ఉధృతంగా ప్రవహిస్తుండటంతో బ్రిడ్జిని మూసివేశారు. వరద ధాటికి బ్రిడ్జ్ పిల్లర్లు పూర్తిగా డ్యామేజ్ అయినట్లు- అధికారులు తెలుపుతున్నారు. అంబర్‌పేట్, దిల్‌షుక్‌నగర్ మార్గంలో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే మంచిరేవుల వద్ద కూడా మూసీ ఉధృతితో ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డును మూసి వేశారు. దీంతో ఈ ప్రాంతంలో వహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## జపాన్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం

మొదటిపేజీ తరువాయి..

చంద్రయాన్-5 మిషన్ కోసం జపాన్‌తో కలిసి పనిచేయనుంది. ఇందుకోసం ఇరుదేశాల అంతరిక్ష సంస్థలు కలిసి పనిచేస్తాయని ప్రధాని మోదీ వెల్లడించారు. రెండు ఆసియా దేశాల మధ్య పెరుగుతోన్న వ్యూహాత్మక, శాస్త్రీయ భాగస్వామ్యానికి ఈ ప్రకటన నిదర్శనంగా కనిపిస్తోంది. ఆర్థిక సహకారం, ఆరోగ్యం, ఏఐ, సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంపొందించుకోవడంపై ఇరు దేశాల ప్రధానులు ఈ పర్యటనలో భాగంగా ప్రధానంగా దృష్టిసారించారు. చంద్రయాన్-5 మిషన్ చంద్రుడి ఉపరితలం, పర్యావరణంపై శాస్త్రీయ అవగాహనను పెంచుతుందని భావిస్తున్నారు. జపాన్ తో కలిసి పనిచేయడం ద్వారా అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించుకునే వీలు కలగనుంది. ఇదిలాఉంటే.. చంద్రుడిపై పరిశోధనల కోసం చేపట్టే చంద్రయాన్-5 మిషన్‌కు కొన్నినెలల క్రితం కేంద్రం ఆమోదం తెలిపింది. 2023లో ప్రయోగించిన చంద్రయాన్-3లో భాగంగా 25 కిలోల ప్రజ్ఞాన్ రోవర్‌ను జాబిల్లిపై దించామని ఆ సందర్భంగా ఇస్రో ఛైర్మన్ పేర్కొన్నారు. చంద్రయాన్-5లో మాత్రం 250 కిలోల రోవర్‌ను చంద్రుడి ఉపరితలంపై ల్యాండ్ చేస్తామన్నారు. జపాన్‌తో కలిసి ఈ ప్రాజెక్టును చేపడతామని వెల్లడించారు. ఇప్పుడు దీనిపై మోదీ స్వయంగా ప్రకటన చేశారు. ఇక, జాబిల్లి నుంచి నమూనాలను భూమికి రప్పించేందుకు ఉద్దేశించిన చంద్రయాన్-4 మిషన్‌ను 2027లో ప్రయోగించనున్నారు.

# జీఎస్టీ సవరణల నష్టాన్ని కేంద్రమే భరించాలి



మొదటిపేజీ తరువాయి..

వాటిల్లుతోందని పేర్కొన్నాయి. ఎనిమిది రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, కర్నాటక, కేరళ,పంజాబ్, తమిళనాడు, తెలంగాణ మరియు పశ్చిమబెంగాల్ రాష్ట్రాల ఆర్థికమంత్రులు సెప్టెంబర్ 3 మరియు 4 తేదీల్లో జరిగే తదుపరి జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో తమ ప్రతిపాదనను సమర్పించాలని నిర్ణయించారు. రేటు- నిర్మాణ సవరణ, ఆదాయ నష్టాన్ని సమతుల్యం చేయడానికి అల్ట్రా లగ్జరీ, సిగరెట్ వంటి వస్తువులపై ప్రతిపాదిత 40శాతం రేటుతో పాటు అదనపు సుంకాన్ని విధించాలని సూచించాయి. ఈ లెవీ నుండి వచ్చే ఆదాయాన్ని రాష్ట్రాల మధ్య పంపిణీ చేయాలని ప్రతిపక్షపాలిత రాష్ట్రాలు డిమాండ్ చేస్తున్నాయి. ఆదాయ భద్రతను లెక్కించడానికి బేస్ ఇయర్‌ను 2024-25గా నిర్ణయించాలని ఎనిమిది రాష్ట్రాలు డిమాండ్ చేశాయి. ప్రతిపాదిత అదనపు లెవీ విధించిన తర్వాత కూడా లోటు ఉంటే, కేంద్ర ప్రభుత్వం అదనపు లెవీ భవిష్యత్ రసీదులకు బదులుగా సెక్యూరిటీ- కల్పించబడిన రుణాలను సేకరించాలని రాష్ట్రాలు తమ ప్ర తిపాదనలో పేర్కొన్నాయి. సమావేశం అనంతరం ఎనిమిది రాష్ట్రాల ఆర్థికమంత్రులు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రాల ఆదాయ ప్రయోజనాలను కాపాడాలని వారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలకు నష్టం కలిగితే.. ప్రజలు, అభివృద్ధి పనులు ప్రభావితమవుతాయని, రాష్ట్ర స్వయంప్రతిపత్తికూడా దెబ్బతింటుందని అన్నారు. ప్రతి రాష్ట్రం ప్రస్తుత జిఎస్‌టి ఆదాయంలో 15-20శాతం నష్టపోతున్నట్లు- అంచనా వేశామని కర్నాటక ఆర్థికమంత్రి కృష్ణబైరె గౌడ తెలిపారు. 20శాతం ఆదాయనష్టం దేశవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక నిర్మాణాన్ని తీవ్రంగా అస్థిరపరుస్తుందని అన్నారు. ఆదాయం స్థిరీకరించే వరకు రాష్ట్రాలకు ఐదేళ్ల పరిహారం చెల్లించాలని సూచించారు.

జిఎస్‌టి అమల్లోకి వచ్చినపుడు ఆదాయ తటస్థ రేటు 14.4శాతం ఉందని, తర్వాత పన్ను రేటు నిర్మాణ సవరణ తర్వాత నికర పన్ను రేటు 11శాతానికి తగ్గింది. జిఎస్‌టి రేట్లను తగ్గించడం, స్లాబ్‌లను సవరించడం అనే కేంద్ర ప్రభుత్వ ప్రస్తుత ప్రతిపాదనతో నికర పన్ను రేటు- 10శాతానికి పడిపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.రేటు నిర్మాణ సవరణకు తాము అంగీకరిస్తున్నామని, అయితే రాష్ట్రాలకు పరిహారం చెల్లించాలని హిమాచల్ ప్రదేశ్ సాంకేతిక విద్యమంత్రి రాజేష్ ధర్మాని పేర్కొన్నారు. రేటు-నిర్మాణ సవరణ ప్రయోజనాలు సామాన్యులకు చేరేలా, లాభాలను గుర్తించేందుకు ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని పంజాబ్ ఆర్థికమంత్రి హర్పాల్ సింగ్ చీమ డిమాండ్ చేశారు. రేట్ రేషనలైజేషన్ పేరుతో రాష్ట్రాలకు రెవెన్యూ తగ్గే ప్రమాదం ఉందని డిప్యూటీ- సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఫెడరల్ స్ఫూర్తితో కేంద్రం వ్యవహరించాలని అన్నారు. ఢిల్లీలో జరిగిన సమావేశంలో జిఎస్టి రేషనలైజేషన్ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగిందన్నారు. ఈ సందర్భంగా భట్టి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులు బాగేంటేనే.. దేశం బాగుంటుందని తెలియజేశారు. రేషనలైజేషన్ ను ఆహ్వానిస్తూనే రాష్ట్రాలకు జరిగే నష్టానికి..పరిహారం చెల్లించే మార్గాలను కేంద్రం ఆలోచించాలని కోరారు. సెప్టెంబర్ 3న మరోసారి ఢిల్లీలో 8 రాష్ట్రాల ఆర్థిక మంత్రులు, జిఎస్టి కౌన్సిల్ సమావేశంలో తమ డిమాండ్లు లేవనెత్తాలని కేంద్రం నిర్ణయం తీసుకోవాలని భట్టి విక్రమార్క సూచించారు. జీఎస్టీ సంస్కరణలతో తెలంగాణ రాష్ట్రానికి రూ.7వేల కోట్లు- నష్టం వస్తుందని అంచనా ఉన్నట్లు- మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. దిల్లీలో జరిగిన జీఎస్టీ సంస్కరణలపై ప్రతిపక్ష పార్టీ పాలిత రాష్ట్రాల సమావేశం'లో ఆయన పాల్గొన్నారు. తెలంగాణ తరఫున భట్టి విక్రమార్క హాజరుకాగా.. తమిళనాడు, కర్ణాటక, కేరళ, పశ్చిమ బెంగాల్, పంజాబ్, ఝార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల ఆర్థిక మంత్రులు హాజరయ్యారు. జీఎస్టీ సంస్కరణలతో కలిగే నష్టానికి పరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా మంత్రులు డిమాండ్ చేశారు. కొత్త జీఎస్టీ ప్రతిపాదనలతో మొత్తంగా రూ.2లక్షల కోట్ల వరకు నష్టం వాటిల్లుతుందని అంచనా వేశారు. జీఎస్టీ కౌన్సిల్ భేటీలో తమ ప్రతిపాదనలు సమర్పిస్తామని చెప్పారు.



## లంబాడీ, సుగాలీ, బంజారాలు ఎస్టీలు కాదు

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చటంపై గతంలో తెలంగాణ హైకోర్టులో తెల్లం వెంకట్రావు పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. దీంతో హైకోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ తెల్లం వెంకట్రావు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలో నుంచి తొలగించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. లంబాడీ, సుగాలీ, బంజారాలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మెరుగైన స్థానంలో ఉన్నారని పిటిషన్‌లో తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు. వారిని ఎస్టీ జాబితాలో చేర్చడం వల్ల కోయ సామాజిక వర్గానికి అన్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. శుక్రవారం జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఈ నేపథ్యంలోనే సుప్రీంకోర్టు ధర్మాసనం కేంద్రం, తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఎస్టీ జాబితా నుంచి వారిని తొలగించాలని కోరుతూ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, మాజీ ఎంపీ సోయం బాపురావు, మరికొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పిటిషనర్ల తరపున సుప్రీం కోర్టులో సీనియర్ అడ్వకేట్ అల్లంకి రమేష్ పిటిషన్ దాఖలు చేశారు. బంజారా, లంబాడాలు, సుగాలీలు గిరిజనులు కారని, 1976 వరకు ఉమ్మడి ఏపీలోని తెలంగాణ జిల్లాల్లో వారిని ఎస్టీలుగా పరిగణించలేదని, ఇతర రాష్ట్రాల నుంచి వారు తెలంగాణకు వచ్చి, అప్పటి నుంచి గిరిజనుల హక్కులను కొల్లగొడుతున్నారని పిటిషనర్లు తమ పిటిషన్ లో పేర్కొన్నారు. వాస్తవానికి మొదట బంజారా, లంబాడా, సుగాలీలు బిసి జాబితాలో ఉన్నారని కోర్టులో వేసిన పిటిషన్ లో తెలిపారు. పిటిషన్ విచారణ జరిపిన సుప్రీంకోర్టు జస్టిస్ జె కె మహేశ్వరి, జస్టిస్ బిష్ణోయ్ ధర్మాసనం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీ-సులు జారీ చేసింది. పూర్తి వివరాలతో రిజైండర్ దాఖలు చెయ్యాలని ఆదేశాలు జారీ చేసింది.

# మెరుగైన బోధన దిశగా ప్రమాణాలు

మొదటిపేజీ తరువాయి..

ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. కం-టైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలని తెలిపారు. కంటైనర్లపై సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని సూచించారు. విభాగాల నుంచి వెంటనే డిప్యూటేషన్‌పై తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేపట్టాలని... ఈ విషయంలో ఎటువంటి అలసత్వం చూపొద్దని సీఎం అన్నారు. తెలంగాణలోని మహిళా కళాశాలలు, అధికారులను సీఎం ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులకు సంబంధించిన బిల్లులు తక్షణమే విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. సంక్షేమ గురుకుల పాఠశాలల్లోని బాలికలకు వివిధ సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారని సీఎం తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న వారిలో 90 శాతానికి పైగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలే ఉన్నారని, ఈ విషయాన్ని నిర్ధారించేందుకు గత పదేళ్లలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివిన



ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అవసరమైతే కాంట్రాక్టు పద్ధతిలో వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న విద్యా, సంక్షేమ వసతుల అభివృద్ధి సంస్థ కిందనే రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల నిర్మాణాలు కొనసాగాలని సీఎం ఆదేశించారు. ఈ సంస్థకు అవసరమైన ఇంజినీరింగ్, ఇతర సిబ్బందిని ఇతర బాలికల పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. కం-టైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలని.. కం-టైనర్లపైన సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని సీఎం తెలిపారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. అవసరమైతే కాంట్రాక్ట్ పద్ధతిన వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని అంశాలపై కౌన్సెలింగ్ ఇచ్చేందుకు మహిళా కౌన్సెలర్లను నియమించాలని సీఎం సూచించారు. విద్యా రంగంపై పెడుతున్న ఖర్చును తాము ఖర్చుగా కాక పెట్టు-బడిగా చూస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. యంగ్ ఇండియా ఇంటెగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లతో పాటు- విద్యా రంగం అభివృద్ధికి తీసుకునే రుణాలను ఎఫ్ఆర్‌బీఎం పరిమితిలో లేకుండా చూడాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా వారి వివరాలపై నివేదిక రూపొందించాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంచాయితీరాజ్ రోడ్ల పునరుద్ధరణ

మొదటిపేజీ తరువాయి..



పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలకు రహదారులు దెబ్బతిన్న నేపథ్యంలో సీతక్క పంచాయతీరాజ్ ఇఎన్‌సి ఎన్.అశోక్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులతో శుక్రవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. దెబ్బతిన్న రహదారుల వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 1291 ప్రాంతాల్లో రహదారులు, కల్వర్టులు దెబ్బతిన్నట్లు- ఇంజనీరింగ్ అధికారులు మంత్రికి నివేదించారు. వీటి తాత్కాలిక మరమ్మత్తుల కోసం రూ.22.71 కోట్లు-, శాశ్వత మరమ్మత్తుల కోసం రూ.352 కోట్లు-, మొత్తంగా గ్రామీణ రహదారుల పునరుద్ధరణకు రూ.374.71 కోట్లు- అవసరమని ప్రాథమికంగా అంచనా వేసినట్లు- తెలిపారు. మొత్తం 22 గ్రామాలకు రాకపోకలు దెబ్బతినగా, వాటిలో 14 గ్రామాలకు తాత్కాలికంగా రహదారులను పునరుద్ధరించామని వెల్లడించారు. మిగిలిన గ్రామాలకు పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నట్లు- ఇఎన్‌సి అశోక్ మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజలకు రవాణా ఇబ్బందులు లేకుండా వీలైనంత త్వరగా రహదారుల పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఆదేశించారు. రాకపోకలు పూర్తిగా దెబ్బతిన్న గ్రామాలకు యుద్ధ ప్రాతిపదికన రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. వర్షాలకు తడిచి కూలే ప్రమాదం ఉన్న పంచాయతీరాజ్ భవనాలను తక్షణం ఖాళీ చేయించాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు వేగంగా చేపట్టాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

## హైదరాబాద్‌లో నిమజ్జన సందడి

హైదరాబాద్,ఆగస్ట్29(ప్రజాజ్యోతి): హైదరాబాద్ మహానగరంలో గణేష్ నిమజ్జనాలు ప్రారంభం అయ్యాయి. శుక్రవారం ట్యాంక్ పరిసర ప్రాంతాల్లో వినాయక నిమజ్జనాలు ప్రారంభమయ్యాయి. గణేష్ నిమజ్జనాల సందర్భంగా శుక్రవారం నుంచి సెప్టెంబర్ 5 వరకు ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. నిమజ్జనానికి వచ్చే విగ్రహాలను బట్టి ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ప్లాజా పీవీఎన్ఆర్ మార్గ్‌లలో మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి వరకు ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయి.ట్రాఫిక్ డైవర్షన్లు ఏర్పాటు- చేశారు. సికింద్రాబాద్ నుంచి వచ్చే వాహనాలను కవాడిగూడ మీదుగా దారి మళ్లించారు. ట్యాంక్ బండ్, ఎన్టీఆర్ స్టేడియం దగ్గర నిమజ్జనాల కోసం క్రేన్లను ఏర్పాటు చేశారు. నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నిమజ్జన ఊరేగింపునకు సీసీ కెమెరాలు, డ్రోన్లు, కోడ్ స్టిక్కర్లతో పర్యవేక్షిస్తున్నారు. గణేశ్ నిమజ్జనం సందర్భంగా శుక్రవారం నుంచి హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు- పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. ఈ ట్రాఫిక్ ఆంక్షలు సెప్టెంబర్ 5వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు. ప్రతి రోజూ మధ్యాహ్నం 3:00 గంటల నుంచి అర్ధరాత్రి వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని వెల్లడించారు. ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ఎ÷-లాజా, పీవీఎన్ఆర్ మార్గ్ వద్ద వినాయకుని విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు- చేశామన్నారు. ఈ నేపథ్యంలో సెయిలింగ్ క్లబ్ జంక్షన్, వీవీ విగ్రహం, తెలుగు తల్లి జంక్షన్, డీబీఆర్ మిల్స్, కవాడిగూడ ఎక్స్ రోడ్డు, నల్లగుట్ట బ్రిడ్జ్, బుద్ధ భవన్ వద్ద ట్రాఫిక్‌ను మళ్లిస్తామని వివరించారు.

## ఘనంగా కుంకుమ పూజలు

– తరలి వచ్చిన మహిళలు



మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 29 ప్రజాజ్యోతి : మంచిర్యాల జిల్లాకేంద్రంలో వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని అంజనీ పుత్ర సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం కుంకుమ పూజలు నిర్వహించేందుకు భక్తులు, మహిళలు తరలి వచ్చారు. వంద ఫీట్ల రోడ్డు వద్ద అంజనీ పుత్ర సంస్థ కార్యాలయ ఆవరణలో కొలువైన లంబోదరుని వద్ద మహిళలు కుంకుమ పూజలు నిర్వహించి, ఒకరికొకరు వాయనాలు ఇచ్చి పుచ్చుకున్నారు. గణనాథుని వద్ద మహిళలు కోలాటాలు ఆడి భక్తులను అలరించారు. ఈ సందర్భంగా అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు వినాయక చవితి పండుగ అద్దం పడుతుందని పేర్కొన్నారు.అన్నివర్గాల ప్రజలు ప్రేమను రాగాలతో కలిసి జరుపుకునే పండుగ వినాయక చవితి అన్నారు. అనంతరం మహిళా మణులతో 3000 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంజనీ పుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు సూరినేని కిషన్, కాసర్ల సదానందం, సంస్థ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## అందరూ సమిష్టిగా ఉండండి.... విచ్చినకర శక్తులను తిప్పికొట్టండి

– ఏఐటీయూసీ శ్రీరాంపూర్ బ్రాంచ్ సెక్రటరీ ఎస్కే బాజీ సైదా



**మంచిర్యాల, 29, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** ఏఐటీయూసీ మైనింగ్ స్టాఫ్ సిబ్బంది సమస్యల పైన స్ట్రక్చర్ మీటింగ్‌లో మాట్లాడుతామని పరిష్కరించేందుకు కృషి చేస్తామని, ఇతర యూనియన్ నాయకుల మాటలు నమ్మి మోసపోకండి అని ఏఐటీయూసీ శ్రీరాంపూర్ బ్రాంచ్ సెక్రటరీ ఎస్కే బాజీ సైదా అన్నారు . శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ ఆర్ పి –3 గనిని సందర్శించిన ఏఐటీయూసీ శ్రీరాంపూర్ బ్రాంచ్ సెక్రటరీ ఎస్కే బాజీ సైదా, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మోత్కూరి కొమరయ్య లు శుక్రవారం మైనింగ్ స్టాప్ సిబ్బంది సమస్యల పైన మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యలను తెలుసుకున్నారు, కేవలం మైనింగ్ స్టాప్ సిబ్బంది లో 2013,2016,2017 బ్యాచ్ లు అని డిప్లమా, నాన్ డిప్లమా సిబ్బంది అని మిమ్మల్ని విడగొట్టడానికి ప్రయత్నిస్తున్నారని, అందరూ ఐక్యంగా ఉండి మీ సమస్యలను తమ దృష్టికి తీసుకరండి తప్పకుండా సమస్యలు పరిష్కరించేందుకు ఏఐటీయూసీ ఎప్పుడూ ముందుంటుంది బ్రాంచ్ సెక్రటరీ ఎస్కే బాజీ సైదా అన్నారు. మైనింగ్ స్టాప్ సిబ్బంది మెడికల్ అన్ఫిట్ అయితే సర్ఫేస్ లో సూటబుల్ జాబ్ ఇవ్వడానికి ఆర్ ఎల్ సి దగ్గర అగ్రిమెంట్ జరిగిందని త్వరలో సర్కులర్ రాబోతుందని, 2016, 2017 బ్యాచ్ లకు సంబంధించిన వారికి ఓవర్ మెన్ గా ప్రమోషన్ వచ్చేలాగా ఎన్ఓసి ఇప్పించడానికి కృషి చేస్తామని, అండర్ మేనేజర్లు పరీక్షకి రాసేందుకు యాజమాన్యంతో మాట్లాడి పరీక్ష రాసేందుకు అరత గురించి మాట్లాడుతామని, 2013 మరియు 2016 బ్యాచ్లకు సంబంధించిన సమస్యలపై గతంలో గుర్తింపు సంఘంలో లేనప్పుడే యాజమాన్యంతో కొట్లాడి సమస్యలు పరిష్కరించిన ఘనత ఏఐటీయూసీడి అన్నారు .ఈ కార్యక్రమంలో మైనింగ్ స్టాప్ శ్రీరాంపూర్ వైస్ ప్రెసిడెంట్ అడ్డు శ్రీనివాస్, మైనింగ్ స్టాప్ ఏరియా సెక్రటరీ బాలకృష్ణ, ట్రేడ్స్ మెన్ ఇంచార్జి సురేష్, పిట్ సెక్రటరీ మురళి చౌదరీ, వైస్ ప్రెసిడెంట్ తౌటం మల్లేష్, మైనింగ్ స్టాప్ సిబ్బంది కిరణ్,సాయి బాబా, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పర్యావరణహితంగా నవరాత్రి ఉత్సవాలు





**మంచిర్యాల, 29, ఆగస్ట్, (ప్రజా జ్యోతి) :** టిఎన్జీఓస్ హౌజింగ్ సొసైటీ బోర్డు శ్రీ సిద్ధి వినాయక గణేశ్ మండలి ఆధ్వర్యంలో పర్యావరణహితంగా నవరా ఉత్సవాలుత్రి ఘనంగా నిర్వహిస్తున్నారు. సొసైటీ సొంత స్థలంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి పర్యవేక్షణలో తయారు చేసిన ప్రత్యేక బంక మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పర్యావరణ హితంగా నవరాత్రి ఉత్సవాలు జరుపుతున్నారు. సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడకుండా పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి. శుక్రవారం మహిళలు అధిక సంఖ్యలో కుంకుమ పూజలను నిర్వహించారు. టిఎన్జీఓస్ అధ్యక్షుడు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నామని, త్వరలోనే ఇదే స్థలంలో అందరి సలహాల మేరకు ఆలయాన్ని నిర్మిస్తామని, ప్రభుత్వం కూడా ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపి పరిష్కరించాలని కోరారు. వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహక అధ్యక్షుడు,పర్యావరణ వేత్త, మట్టి విగ్రహ దాత గుండేటి యోగేశ్వర్ మాట్లాడుతూ, సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిర్వహణకు అన్ని చర్యలు తీసుకుంటూ అన దానం, ప్రసాద వితరణ, పూజలు స్టీలు పళ్ళాలు, గ్లాసులు, ఆకు దొప్పల్లో ద్వారా నిర్వహిస్తున్నామని, పచ్చని మొక్కలు ఏర్పాటు చేసామని, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో నాయకులు, హబీబ్, రామ్మోహన్, పొన్న మల్లయ్య,మొండయ్య, నాగేశ్వర్,శ్రీపతి బాపురావు, సలహాదారులు, కమిటీ సభ్యులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజుజ్‌కు జాతీయ బీసీ హక్కుల పోరాట సమితికు బహిరంగ లేఖ

న్యాయవ్యవస్థలో బీసీలకు జనాభా ప్రతిపాదికన అవకాశాలు కల్పించాలి



**మంచిర్యాల, 29, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజుజ్‌కు మంచిర్యాల జిల్లా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి తరపున శుక్రవారం బహిరంగ లేఖ రాశారు. న్యాయవ్యవస్థలో బీసీలకు జనాభా ప్రతిపాదికన అవకాశాలు కల్పించాలని కోరారు. దేశ జనాభాలో 60 శాతం బీసీ జనాభా ఉంటే న్యాయవ్యవస్థలో బీసీలు కేవలం రెండు శాతం మాత్రమే ఇది కాదా బీసీలపై వివక్ష అని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితిగా అడుగుతున్నామన్నారు . 2018 నుంచి వివిధ హైకోర్టులలో 604 మందిని న్యాయమూర్తులుగా నియమిస్తే అందులో 458 మంది అగ్ర కులాల వారే బీసీలు 72 మంది మాత్రమే బీసీల జనాభా ప్రతిపాదికన 300 మంది న్యాయమూర్తులుగా ఉండవలసిన స్థానంలో కేవలం రెండు శాతం మాత్రమే అంటే ఇది అన్యాయం కాదా అని, ఒకపక్క విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ అలాగే న్యాయవ్యవస్థలో మా జనాభా ప్రతిపాదికన అవకాశాలు కల్పించాలని ఉద్యమాలు నడుస్తున్నప్పటికిని మాకు రావలసిన ప్రజాస్వామ్య బద్ధంగా వాట ఇవ్వకపోవడం బాధాకరం న్యాయవ్యవస్థలో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేసి బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేస్తున్నామని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ రాష్ట్ర నాయకులు, గజ్జల్లి వెంకన్న, శాఖపూరి భీమ్సేన్,వేముల అశోక్, చెలిమెల అంజయ్య, కీర్తి బిక్షపతి, అంకం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవపూర్ సిమెంట్ ఫ్యాక్టరీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో తరాజు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి

ఎన్నికల బూతుల వద్ద ఐఎన్టీయూసీ శ్రేణులు ఎలక్షన్ ప్రచారం



**మంచిర్యాల, 29, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** దేవపూర్ సిమెంట్ ఫ్యాక్టరీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో తరాజు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, శాశ్వత వేజ్ బోర్డ్ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి.జనక్ ప్రసాద్ స్వీయ పర్యవేక్షణలో, ఎన్నికల బూతుల వద్ద ఐఎన్టీయూసీ శ్రేణులు ఎలక్షన్ ప్రచారాన్ని నిర్వహించారు. సింగరేణిలోని ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు, జెట్టి శంకర్రావు సారథ్యంలో, ఐఎన్టీయూసీ కేంద్ర నాయకులు, బ్రాంచ్ నాయకులు, పిట్ కమిటీ నాయకులు పోలింగ్ సెంటర్ల వద్ద కార్మికులను నేరుగా పలకరిస్తూ, కార్మిక శ్రేయోభిలాషి స్థానిక నాయకుడు కొక్కిరాల సత్యపాల్ రావు తరాజు గుర్తుకు ఓటు వేసి గెలిపించుకోవాలని కోరారు.

తెలంగాణ ప్రభుత్వ అండదండలు కలిగిన సత్యపాల్ రావు గెలుపుతో దేవపూర్ సిమెంట్ ఫ్యాక్టరీ ఉద్యోగులు తమ సంక్షేమం, ఆర్థికపరమైన హక్కులు సాధించుకోవచ్చని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు బెల్లంపల్లి రిజియన్ ఇంచార్జ్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ కాంపెల్లి పెల్లి సమ్మయ్య, కలవేని శ్యాం, మిట్ట సూర్యనారాయణ, భీమ్ రవి, జీవన్ జోయల్, దేవి భూమయ్య, సంఘ బుచ్చయ్య, మనోజ్, మేకల రాజయ్య రౌతు సత్యనారాయణ, బెల్లం పెల్లి రిజియన్ ఐఎన్టీయూసీ శ్రేణులు పాల్గొన్నారు.

## క్రీడ మైదానం లేక క్రీడాకారులపై ఆటలకు వెళ్లలేక పోతున్నారు

– అభివృద్ధికి నోచుకోని క్రీడా మైదానం – సిఎస్ఆర్ నిధులు ఇచ్చిన అభివృద్ధి చేయని అధికారులు

– క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేయాలని డివైఎఫ్ఐ డిమాండ్



**వాంకిడి,ఆగస్టు 29(ప్రజాజ్యోతి) :** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో క్రీడా మైదానం లేక యువత క్రీడాకారులు ఆటల పోటీలకు దూరమవుతున్నారు, జిల్లా కేంద్రంలో యువత క్రీడాకారులు విద్యార్థి యువజన సంఘాలు పోరాడి తెచ్చుకున్న క్రీడా మైదానాన్ని అప్పటి జిల్లా అధికారులు పోలీస్ బెటాలియన్ అప్పగించారు, దానికి క్రీడాకారులకు ఆడుకోవడానికి లేకుండా పోయింది, 2021 2022 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం క్రీడా మైదానం జనకాపూర్ నందు సుమారుగా 15 ఎకరాల ప్రభుత్వ భూమిలో మైదానానికి కేటాయించారు, సింగరేణి సి ఎస్ ఆర్ నిధుల నుండి సుమారుగా 23 లక్షలు మైదాన అభివృద్ధి కోసం కేటాయించారు, దానిని అధికారులు ఓ కాంట్రాక్టుకు టెండర్ ఇచ్చారు, కానీ ఇప్పటివరకు మైదానాన్ని అభివృద్ధి చేయలేదు, మైదానం మొత్తం పిచ్చి మొక్కలతో నిండి మందు బాబులకు అడ్డాగా మారింది, తూతూ మంత్రంగా రన్నింగ్ ట్రాక్ కబడి కోకో వాలీబాల్ కోర్ట్ వేశారు, విద్యుత్ దీపాలు అమర్చారు కానీ కలెక్షన్ ఇవ్వలేదు, ఉదయం సాయంత్రం పూట మైదానంలో ట్రెండింగ్ వాకింగ్ చేయాలంటే ఇబ్బందిగా మారింది, మైదానం లోనికి వెళ్లాలంటే సరైన మార్గం కూడా లేనటువంటి పరిస్థితి ఇలా జిల్లా కేంద్రంలో క్రీడా మైదానం ఉంటే క్రీడాకారులు వారి యొక్క ప్రతిభను ఎలా ముందుకు తీసుకెళ్తారు, ఆటలు రాష్ట్ర జాతీయ స్థాయిలో ఎలా నెగ్గుతారు, యువతను క్రీడాకారులను ప్రోత్సహించడానికి జిల్లా కేంద్రంలో క్రీడా మైదానం చాలా ముఖ్యమైనది కావున జిల్లా అధికారులు స్పందించి జనకాపూర్ లో గల క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా కమిటీగా డిమాండ్ చేస్తున్నాము, లేని పక్షంలో యువతను క్రీడాకారులను కలుపుకొని జిల్లాలో ఆందోళన కార్యక్రమం చేస్తామని తెలియజేస్తున్నాము, ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గెడం టీకానంద్, గొడిసెల కార్తీక్, యువత క్రీడాకారులు చక్రి, వర్షిత్,జస్వాల్, ప్రేమ్ జయవంత్ హరీష్ మింటు ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి-ఎస్టిపిపి ఆధ్వర్యంలో షెట్పల్లి గ్రామములో ఉచిత వైద్య శిబిరం



**మంచిర్యాల, 29, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ యాజమాన్యం ఆధ్వర్యంలో షెట్పల్లి గ్రామంలో గల గ్రామపం చాయతీ భవనంలో శుక్రవారం సింగరేణి-ఎస్టిపిపి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఎస్టిపిపి ఈడి సిహెచ్. చిరంజీవి పాల్గొని ప్లాంట్ ప్రభావిత గ్రామాలలో వైద్య శిబిరాలను నిర్వహించాలని సింగరేణి యాజమాన్యం మరియు ఉన్నతాధికారుల సూచన మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా గ్రామ ప్రజల ఆరోగ్య స్థితిగతులు తెలుసుకొని, తద్వారా ముందస్తుగా వ్యాధి నివారణ చర్యలు చేపట్టవచ్చని, గ్రామంలోని ప్రతి ఒక్కరు ఈ వైద్య శిబిరాన్ని ఉపయోగించుకోవాలని 30న జైపూర్ గ్రామ పంచాయతీలో ఈ వైద్య శిబిరం నిర్వహించబడు నని, గ్రామస్తులు అందరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని కోరారు. స్టిపిపి డిస్పెన్సరి వైద్యులు డా.రవీందర్ మాట్లాడుతూ, ఈ వైద్యశిబిరంలో 84 మంది గ్రామప్రజలు వైద్యపరీక్షలు చేయిం చు కున్నారని, తగు మందులను పంపిణి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్, డా.రవీందర్ హాస్పిటల్ సిబ్బంది, సీనియర్ ఇన్స్ పెక్టర్ సత్యనారాయణ రెడ్డి, షెట్పల్లి పంచాయితీ సెక్రెటరీ ప్రతిభ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**వన్ టిఎంసి పంప్ హౌస్‌ను తనిఖీ......** అనంతరం ఎస్టిపిపి ఈడి సిహెచ్. చిరంజీవి షెట్పల్లిలో గల వన్ టిఎంసి పంప్ హౌస్‌ను తనిఖీ చేశారు. పవర్ మెక్ ఇంజనీర్, పంప్ హౌస్ ఆపరేటర్‌లకు ఈ పంప్ హౌస్‌కు సంబంధించి తీసుకోవలసిన జగ్రతలను సూచనలను తెలిపారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం సంబరాలు

– తెలుగు భాష ప్రాధాన్యతను, భాషను అందరం కాపాడుకోవాలి

– కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగ శర్మ – మంచిర్యాల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల






**మంచిర్యాల, 29, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** తెలుగు భాష ప్రాధాన్యతను, భాషను అందరం కాపాడుకోవాలని మంచిర్యాల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగ శర్మ కోరారు. తెలుగు భాష గొప్పతనాన్ని అందులోని మాధుర్యాన్ని తెలియజేస్తూ తెలుగు భాషను కాపాడవలసిన బాధ్యత మన అందరిది అని ప్రిన్సిపల్ సందేశాన్ని అందించారు. శుక్రవారం కళాశాలలో "తెలుగు భాష దినోత్సవం" సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలుగు శాఖ వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగ శర్మ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.అనూష, తెలుగు అధ్యాపక బృందం, ఇతర అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాష ప్రాధాన్యతను, భాషను ఏవిధంగా కాపాడుకోవాలనే అంశంపై తెలుగు శాఖ అధ్యాపకులు కె.సరిత, కెరజిత, ఆర్.మమతలు వివరించారు. తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు ఉపన్యాస, పాటల పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపల్ బహుమతులు అందజేస్తూ అభినందనలు తెలిపారు.

## పశువులను రోడ్లపై వదిలితే గోశాలకు పంపిస్తాం

**జన్నారం, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి) :** రోడ్లపైకి ఆవులను, గేదెలను వదిలేసి వెళ్తే గోశాలకు పంపిస్తామని పొనకల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాహుల్ గుప్తా పశు యజమానులను హెచ్చరించారు. పశువులను రోడ్లపైన వదలకూడదని, రోడ్లపైకి వదిలితే గోశాలకు తరలిస్తామని పొనకల్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఆటో ద్వారా ఊరూరా అనౌన్స్మెంట్ చేయించారు. రోడ్లపై ఎక్కడపడితే అక్కడ పశువులు తిరగడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని, ఎవరి పశువులను వారు బాధ్యతగా ఇంటి పరిసరాల్లోని పాకల్లో ఉంచుకునేలా చూసుకోవాలని పశు యజమానులకు సూచించారు. రోడ్లపైన గాని, వీధుల్లో గాని పశువులు కనిపిస్తే గోశాలకు తరలిస్తామని, ఆ తర్వాత తమకు ఫిర్యాదు చేసిన పట్టించుకోమని తెలిపారు. పశు యజమానులు బాధ్యతగా ప్రమాదాలు జరగకుండా రోడ్లపైన ఆవులను, గేదెలను వదిలేయకుండా సహకరించాలని కోరారు.

## శ్రీ శ్రీ శ్రీ పూలజి బాబా పుణ్యతిథీ ఆలయనీ సందర్శించిన మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ రావ్



**జైనూర్ ఆగస్టు 29 (ప్రజాజ్యోతి) :** కొమురం భీం అసిఫాబాద్ జిల్లా జైనుర్ మండల కేంద్రంలోని పట్నాపూర్ గ్రామంలో పర్యటనలో భాగంగా పూలజి బాబా పుణ్యతిథి ఆలయాన్ని సందర్శించి బాబా యొక్క ఆశీర్వాదం తీసుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ రావ్ అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ గారు మొదటి సారిగా బాబా ఆలయాని సందర్శించిన సందర్భంగా బాబా తనయుడు ఎంగిలి కేశావు దాదా గారు మరియు బాబా భక్తులు మరియు కమిటీ సభ్యులు చైర్మన్ గారికి సాల్వాతో సన్మానము చేసి ఆశీర్వాదించారు, తదనంతరం చైర్మన్ గారు రేపు జరిగే శ్రీ శ్రీ శ్రీ పూలజీ బాబా 101వ జయంతి వేడుకలు ఉండడం వల్ల ఏర్పాట్లను పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని అధికారులను కోరారు అదేవిధంగా బాబా యొక్క దామాజి రోడ్డును సందర్శించి మర్మతులు జరుగుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అనాడు వారి వెంట మండల అధికారులు మరియు ఐటిడిఎ అధికారులు నాయకులు ఆత్రం దత్తు హైదర్ వాషిమ్ సుభాష్ తదితరులు ఉన్నారు.

## కలమడుగు గోదావరి వరద తీవ్రతను పరిశీలించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**జన్నారం, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని కలమడుగు గోదావరి వరద తీవ్రతను శుక్రవారం రోజున మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నుండి 5 లక్షల 25 వేల క్యూసెక్కులు, కడం ప్రాజెక్టు నుండి 30 వేల పైన క్యూసెక్కులు విడుదల చేశారని, దీనివలన వరద తీవ్రత ఉధృతంగా ఉందని సమీపంలోని పత్తి, వరి చేనులు పూర్తిగా నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. అనంతరం ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ తో ఫోన్లో మాట్లాడి వరద తీవ్రత ఎక్కువగా ఉంది కానీ, అదృష్ట వశాత్తు ప్రాణ ఆస్తి నష్టం సంభవించలేదని, కానీ గోదావరి సమీపంలో ఉన్న పత్తి,వరి పొలాలు పూర్తిగా నేత మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని,పంట నష్టం వ్యయాన్ని అంచనా వేసి ప్రభుత్వం తరపున నష్టపరిహారాన్ని అందించేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కు సూచించారు.ఆనాడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి మరియు ఆర్ అండ్ బి మంత్రి జీవన్ రెడ్డి హయాంలో కలమడుగు బ్రిడ్జి కావడంతో కలమడుగు గ్రామస్తులు మాజీ మంత్రి జీవన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.

## పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

– పూరెళ్ల నితీష్ జాతీయ బీసి విద్యార్థి సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు



**మంచిర్యాల, 29, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బీసి విద్యార్థి సంఘం పూరెళ్ల నితీష్ కోరారు .జాతీయ బీసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యారంగ సమస్యలుతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరిస్తుందని. పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఎంతో వరంగా ఉండే ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్‌లను విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారన్నారు. ప్రైవేటు కళాశాలలో విద్యార్థులు రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో, ప్రైవేట్ కళాశాలలు విద్యార్థుల నుంచి వసూలు చేస్తూ కళాశాలలను వ్యాపార కేంద్రాలుగా మార్చుతున్నాయని, డిగ్రీ తర్వాత పై చదువులకు వెళ్లాలంటే విద్యార్థుల సర్టిఫికెట్స్ లను కళాశాలలు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకి గురి చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు 8300 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ లని పెండింగ్లో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం మరో ఎన్నికలకు సిద్ధమవుతుందని, ప్రభుత్వము ఇకనైనా విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని , హాస్టళ్లకు పక్కా భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, రాష్ట్రంలో పాఠశాలల నుంచి కళాశాలల వరకు ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలన్నారు. సమస్యలు పరిష్కరించాకుంటే ఉద్యమానికి శ్రీకారం చుడతామని పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయకపోతే ఎక్కడికక్కడ మీ రాజకీయ నాయకులను జాతీయ బీ.సి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అడ్డుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్, అదనాన్, శ్రీకర్, శివ, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు గ్రామాల ప్రజల మధ్య ఘర్షణ



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 29:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఐజ మండలం యాపదిన్నె గ్రామస్తులు,వెంకటాపురం గ్రామస్తుల మధ్య ఘర్షణ వాతావరణ ఏర్పడింది.యాపదిన్నె గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం యాపదిన్నె గ్రామానికి చెందిన బర్న అనే వ్యక్తి పొలం వెంకటాపురం గ్రామానికి చెందిన కురువ కేశవులు పొలం ఒకే చోట ఉండగా బర్న కొడుకు ప్రసంగి ఉల్లిగడ్డల పంట వేయగా ఉల్లిగడ్డ పంట పూర్తి కావడంతో ఆ ఉల్లిగడ్డలు తీసుకొని కురువ కేశవులు పొలంకు ఆనుకొని ఎద్దుల బండి ద్వారా పోతుండగా,మా పొలంలో ఎందుకు పోతున్నావు నీకు ఇక్కడ బాటలేదని ప్రసంగిని కురువ కేశవులు కొట్టడం జరిగింది.గత నాలుగు రోజుల క్రితం జరిగిన సంఘటన.గొడవ జరిగి నాలుగు రోజులైన అట్టి విషయాన్ని ప్రసంగి వాళ్ళ నాన్నకు చెప్పలేదు గ్రామస్తులు అట్టి విషయాన్ని బర్న కుటుంబీకులకు తెలపడంతో మా వాడిని ఎందుకు కొట్టారు అని యాపదిన్నె గ్రామం నుండి వెంకటాపురం గ్రామానికి వెళ్లి కురువకేశవ కుటుంబీకులపై దాడి చేయడం జరిగింది.ఈ దాడిలో రెండు గ్రామాల ప్రజలకు తీవ్ర గాయాలు కావడం జరిగిందని ఈ దాడి శుక్రవారం ఉదయం 8 గంటలకు జరిగింది అని తెలిపారు.

# బాల బ్రహ్మేశ్వర స్వామిని దర్శించుకున్న కర్ణాటక మంత్రి

– స్వాగతం పలికిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్







**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 29:** శుక్రవారం కర్ణాటక రాష్ట్ర మైనర్ ఇరిగేషన్,సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి ఎన్.ఎస్.బోసురాజు సతీమణి తో కలిసి జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ లోజోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి నీ దర్శించుకోవడం జరిగింది.మంత్రి కి ఘన స్వాగతం పలికిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఎఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్,మహాలక్ష్మీ దంపతులు అనంతరం ఇరువురు కలిసి దేవాలయంలో ప్రత్యేక పూజలు, చండీ హెూమన్నీ నిర్వహించడం జరిగింది. మంత్రి కి సంపత్ కుమార్ కి దేవాలయ అర్చకులు పూర్ణ కుంబంతో స్వాగతం పలికి శాలువాతో సత్కరించడం జరిగింది.ఆలయ కమిటీ చైర్మెన్ నాగేశ్వర్ రెడ్డి తో కలిసి దేవాలయ అభివృద్ధి తదితర అంశాలు కర్ణాటక మంత్రి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప,వైస్ చైర్మెన్ కుమార్, దేవాలయ కమిటీ సభ్యులు, మార్కెట్ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### బాల్య వివాహలను

# అరికట్టి వారి భవిష్యత్తుకు తోడ్పాటు నివ్వాలి

– మహిళ సాధికారత కేంద్రం స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ సుమ




**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)** బాల్య వివాహాల నిర్మూలనకు తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరించి తమ పిల్లల భవిష్యత్తుకు తోడ్పాటు ఇవ్వాలని మహిళా సాధికార శాఖ కేంద్రం స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిట్రసి సుమ అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పెద్ద మందడి మండలంలోని దోడగుంటపల్లి గ్రామంలో అంగన్వాడీ సెక్టార్ మీటింగు లో ఆమె పాల్గొని అంగన్వాడీ టీచర్స్ కు ఆర్థిక అక్షరాస్యత, బాల్య వివాహలపై అవగాహన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సైబర్ క్రైమ్, బాలల చట్టాలు, చైల్డ్ లేబర్, బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఆడ పిల్లలను చదివించాలని, ఆడపిల్లల భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. అదే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందించే అన్ని రకాల పథకాలు, రుణాలు, బీమా సదుపాయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సుకన్య సమృద్ధి యోజన, ముద్ర, పిఎంకెవివై, పీఎం జీవన్ జ్యోతి, అటల్ పెన్షన్ యోజన, పీఎం సురక్ష బీమా యోజన ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆర్థిక అక్షరాస్యతను ప్రజల్లో పెంపొందించడానికి ఆర్థిక మోసాలను అరికట్టడానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్ వైజర్ సుధ, అంగన్వాడి యూనియన్ పెద్ద మందడి మండల అధ్యక్షులు నారాయణమ్మ, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# భక్తుల చేత పూజలు అందుకుంటున్న గణపయ్య





**దేవరకద్ర ఆగస్టు 29 ప్రజాజ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో వినాయక చవితి సందర్భంగా మూడవ రోజు అయిన శుక్రవారం భక్తుల చేత గణపయ్య పూజలు అందుకుంటున్నారు. వివిధ వాడలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద భక్తులు ప్రత్యేకంగా అభిషేకాలు పూజలు నిర్వహిస్తున్నారు. అలాగే వాసవి కనకా పరమేశ్వరి ఆలయంలో కూడా గణేష్ విగ్రహానికి భక్తి శ్రద్ధతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే మండల పరిధిలోని వివిధ గ్రామాలలో కూడా గణేష్ మండపాల వద్ద గణపతి విగ్రహాలను కూర్చోబెట్టి భక్తులు భక్తి శ్రద్ధతో పూజా కార్యక్రమాలు నిర్వహించి భజన కార్యక్రమాలు చేస్తున్నారు. అలాగే మంటపాల వద్ద దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేస్తున్నారు.

### యూరియ కేంద్రాల వద్ద ఎలాంటి

# సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలి

జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు



**గద్వాల ఆగస్టు29(ప్రజా జ్యోతి ప్రతినిధి):** యూరియ సరఫరా కేంద్రాల వద్ద రైతులకు ఏలాంటి సమస్యలు రాకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు అన్నారు.జిల్లాలో ఉన్న యూరియ సరఫరా కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పోలీస్ శాఖ పరంగా తీసుకోవలసిన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు తెలిపారు.జిల్లాలోని ఆయా మండల కేంద్రాలలో రైతులకు యూరియ సరఫరా చేస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాల వద్ద సిబ్బందిని కేటాయించడం తో పాటు అధికారులు అక్కడే ఉండి పరిస్థితులను పర్యవేక్షించడం జరుగుతుందని అన్నారు.రైతులకు క్యూ లైన్ లో ఎలాంటి సమస్యలు లేకుండా చూడటంతో పాటు,ఎప్పటికప్పుడు యూరియ సరఫరాకు సంబందించిన వివరాలను రైతులకు తెలియజేయడం జరుగుతుందని అన్నారు.



# మహిళా సాధికారత పై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

– కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం..!

– కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి





**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 29 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో అప్పుడు, ఇప్పుడు ఎప్పుడైనా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, మహిళా సాధికారత పై ప్రత్యేక దృష్టి పెట్టిందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పెద్దమందడి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులను పంపిణీ చేశారు. 35 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ.7,64,500, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులు 35 మంది కి రూ 100116 చొప్పున మొత్తం రూ. 3804408 సంబంధించి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో సర్వతో ముఖాభివృద్ధి సాధించాలని ఆర్టీసీ బస్సుల కొనుగోళ్లలో మహిళల భాగస్వామ్యం, విద్యార్థులకు పాఠశాల దుస్తుల తయారీ, వడ్డీ లేని రుణాలు, మహిళల భాగస్వామ్యంతోనే డీజిల్ బంకులు, రైస్ మిల్లులు లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేసిందన్నారు. మహిళలకు 2500 భృతి, పింఛన్లు, అమలు చేసేది ఉందన్నారు. గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ చేసిన మితిమీరిన అప్పులకు వడ్డీలు కడుతూనే ఇన్ని పథకాలు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. దాంతో మిగిలిన పథకాల అమలుకు కొంత లేట్ అవుతుందనీ అయినా త్వరలోనే అమలు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. మరో వారం రోజుల్లో పాఠశాలలకు, వసతి గృహాలకు సంబంధించిన నూతన భవనాల నిర్మాణాలకు కావలసిన అనుమతులు జారీ అవుతాయని తెలిపారు. పెద్దమందడి మండలానికి మార్కెట్ గోదాములు, పెద్దమందడి వనపర్తి రోడ్డు పనులు త్వరలోనే చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు. నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. ఇసుక కావలసిన లబ్ధిదారులు అధికారులకు ముందస్తు సమాచారం అందించి సమకూర్చుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ జడ్పిటిసిలు వెంకటస్వామి, రమేష్ గౌడ్, గట్టు యాదవ్, మణిగిల్ల తిరుపతి రెడ్డి, టైలర్ రవి, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాల బాలికలు తప్పనిసరిగా చదువుకోవాలి

– మొబైల్ ఫోన్ వాడకంలో అప్రమత్తంగా ఉండాలి

– లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య





**నాగర్ కర్నూల్ (టౌన్) ఆగస్ట్ 29 ప్రజా జ్యోతి** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ మరియు సెక్రెటరీ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్ స్కీం పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కాన్సిల్ శ్రీరామ్ ఆర్య హాజరైమాట్లాడుతూ బాల బాలికలందరూ తప్పనిసరిగా పాఠశాలకు వచ్చి చదువుకోవాలి ఫోన్ వాడకంలో అప్రమత్తంగా ఉండాలని ఫోన్ లో వచ్చిన మెసేజ్ లకు గాని వీడియోలను గాని ఇతరులకు ఫార్వర్డ్ చేయడం వాటికి తిరిగి రిప్లై ఇవ్వడం చేయరాదని అన్నారు.విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తల్లిదండ్రులను ఉపాధ్యాయులను గౌరవిస్తూ ఉన్నత స్థితిని పొందాలని అన్నారు. ముఖ్యంగా మైనర్ బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులకు ఫోక్సో చట్టం అడ్డుకట్ట వేస్తుందని అమ్మాయిలు అందరూ తమకు ఏ విధమైన సమస్యలు ఉన్న షీ-టీం కు గాని,చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098 కు గాని సమాచారం ఇవ్వాలన్నారు.ఉచిత న్యాయ సహాయం కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా లబ్ధి పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గోవింద్ రెడ్డి,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు

– పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు కె సురేష్




**దామరగిద్ద ఆగస్టు 29 (ప్రజాజ్యోతి):** జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని దామరగిద్ద మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం క్రీడామాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు కె సురేష్ మాట్లాడుతూ హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రోజు వ్యాయామం క్రీడల సాధన చేయాలన్నారు. క్రీడల వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలిగి రోగ నిరోధక శక్తి పెరుగుతుందని విద్యార్థులకు సూచించారు. అనంతరం పిడి రత్నం పిఇటి రమేశ్ విద్యార్థిని విద్యార్థులకు ఆట పోటీలు నిర్వహించి పోటీలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అంతకుముందు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె సురేష్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలవేసి నారికెళ్ళమ ను సమర్పించి పూజ కార్యక్రమం చేపట్టి ఒకరికి ఒకరు మిఠాయిలు పంచుకొని జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్టాఫ్ సెక్రటరీ శంభు లింగం లక్ష్మీనారాయణ విజయకుమార్ శ్రీనయ్య పిడి రత్నం పిఇటి రమేశ్ జి విజయలక్ష్మి రమాదేవి మంజుల సిద్దేశ్వరి అనురాధ శిరీషలు విద్యార్థులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసిత నేతల అక్రమ అరెస్టులను ఖండించండి

– భూనిర్వాసితుల సంఘం అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి



**దామరగిద్ద ఆగస్టు 29(ప్రజాజ్యోతి):** మక్తల్ నారాయణపేట కోడంగల్ ఎత్తిపోతల పథకం భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని గత 44 రోజులకు పైగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్న సమస్యలను పరిష్కరించకుండా నేడు ప్రభుత్వం అక్రమ అరెస్టులకు పాల్పడడం హేయమైనా చర్య అని భూనిర్వాసితుల సంఘం అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి విమర్శించారు. శుక్రవారం తెల్లవారుజామునే పోలీసుల చేత ప్రభుత్వం అక్రమ అరెస్టులకు పాల్పడడం దారుణం అన్నారు. అరెస్టు చేసి ధన్వాడ పోలీస్ స్టేషన్ కు తరలించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందివ్వడంలో ప్రభుత్వం ముందుకు రావాలన్నారు. అరెస్టు చేసి నిర్బంధించి ఉద్యమాన్ని అణచివేయాలని చూస్తే అది మరింత ఉవ్వెత్తున లేస్తదని ప్రభుత్వాని హెచ్చరించారు. అనంతరం నారాయణపేట దామరగిద్ద భూనిర్వాసితుల నేతలను అరెస్టు చేసి ధన్వాడ పోలీస్ స్టేషన్ కి తరలించారు. అరెస్ట్ అయిన వారిలో భూ నిర్వాసిత నేతలు గోపాల్ బండమీది బలరాం మహేష్ కుమార్ గౌడ్ ఆంజనేయ గౌడ్ జోషి రామకృష్ణ తదితరులు ఉన్నారు.

### కొప్పునూర్ ఎస్సీ బాలుర

# హాస్టల్లో "ఫ్రైడే - డ్రైడే" కార్యక్రమం

**చిన్నంబావి మండలం ఆగస్టు 29 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి :మండల పరిధిలోని కొప్పునీర్ ఎస్సీ బాలుర హాస్టల్లో శుక్రవారం



"ఫ్రైడే – డ్రైడే''కార్యక్రమం జరిగింది. ఇందులో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి పాల్గొని వర్కర్స్ చేత హాస్టల్ లోని వాటర్ ట్యాంక్, బాత్రూమ్స్, మరుగుదొడ్లు, చుట్టు పక్కల పరిసరాలలో ఎక్కడ నీళ్ళు నిలవకుండా శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ -విద్యార్థులెవ్వరు దారివెంబడి వచ్చే కలుషిత నీళ్లు తాగవద్దని, ఒకవేల తెలియక తాగితే, దానివల్ల వాంతులు, వీరేచనాలు కలిగే అవకాశం ఉందని, అలాగే, స్కూళ్ళ దగ్గర అమ్మే ఐస్ క్రీములు,చిరుతిళ్ళు కొని తినవద్దని, దానివలన వాటిపై వాలే దోమలు, ఈగల వలన దారి పొడవుగా తిరిగే వాహనాల దుమ్ము,దూలి వాటిపై పడటం వల్ల,అవి తిన్న మనకు అనారోగ్యం కలిగే అవకాశం ఉ%శీ%దన్నారు.ఈ వర్షాకాలంలో వచ్చే డెంగీ,మలేరియా వ్యాధులు రాకుండా ఉపాధ్యాయులు,ఆరోగ్య సిబ్బంది చెప్పే విషయాలు ఏకాగ్రతతో విని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.ముఖ్యంగాఈ వర్షాకాలంలో తడి వాతావరణం కారణంగా పాములు కూడా మన పరిసరాల్లో సంచరించే అవకాశం ఉంది.అందుకే,హాస్టల్ పరిసరాల్లో, హాస్టల్ బయట ఎక్కడ రాళ్ళ కుప్పలు లేకుండా చూసుకోవాలి. ప్రభుత్వ ప్రాథమిక వైద్య సిబ్బంది సైతం పాము కాటుకు మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమ%శీ%లో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి తో పాటు వర్కర్ నరేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

### నది అగ్రహారంలో గణేష్ నిమజ్జనం

### ప్రాంతాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు





**గద్వాల ఆగస్టు29)ప్రజా జ్యోతి (ప్రతినిధి):** శుక్రవారం నుండి(మూడవ రోజు నుండి) గణేష్ నిమజ్జనం జరుగుటకు ఎక్కువ అవకాశం ఉన్నందున జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు శుక్రవారం నది అగ్రహారం దగ్గర కృష్ణ నదిలో గణేష్ విగ్రహల నిమజ్జన ప్రదేశంను, పరిశీలించి అక్కడ ఏర్పాటు చేయాల్సిన భద్రత చర్యలను,పోలీస్ బందోబస్తు గురించి గద్వాల్ సర్కిల్ ఆఫీసర్ శ్రీను గారిని,గద్వాల్ టౌన్ ఎస్ఐ కళ్యాణ్ ని ఆదేశించడమైంది. క్రేన్స్ ఏర్పాటు చేయాల్సిన స్థలాన్ని పరిశీలించారు.నది ప్రవాహానికి దగ్గరలో భద్రత కోసం,ఎలాంటి ప్రమాదాలు జరగకుండా బారికేడ్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు తగు సూచనలు చేశారు,నదిలో నిమజ్జనం సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గజ ఈతగాళ్లను ఏర్పాటు చేసి పర్యవేక్షించాలి అని ఎస్పీ తెలిపారు.నదిలో నీటి ప్రవాహం ఎంతవరకు రావచ్చు,ప్రస్తుత నీటి మట్టం,వారు ఎలాంటి ఏర్పాట్లు చేసుకున్నారు.తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.నిమజ్జన పాయింట్ దగ్గర మెడికల్ ఎమర్జెన్సీ సదుపాయాన్ని కూడా సంబంధిత అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు.అనంతరం అయా శాఖల అధికారుల సమన్వయంతో గణేష్ నిమజ్జనం ఎలాంటి ఇబ్బందులు ఆటంకాలు లేకుండా శాంతియుతంగా జరిగేలా చూడాలని గద్వాల్ సి.ఐ కి ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో గద్వాల్ సిఐ శ్రీను,గద్వాల్ ఎస్సై కళ్యాణ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## స్నేహితుని జ్ఞాపకార్థం విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ



**భీమదేవరపల్లి, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి) :** ఇటీవల మృతి చెందిన బాల్య స్నేహితుని జ్ఞాపకార్థం ముల్కనూర్ ప్రభుత్వ పాఠశాలలో నీ విద్యార్థులకు భోజన సౌకర్యార్థం ప్లేట్లను పంపిణీ చేశారు. ఇటీవల అకాల మరణం చెందిన ముల్కనూర్ వాస్తవ్యుడు అందరికీ సుపరిచితుడైన ఈరాళ్ల శ్రీనివాస్ మృతి చెందడంతో దశదినకర్మ స్వగృహంలో నిర్వహించడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో ఈరాళ్ల శ్రీనివాస్ జ్ఞాపకార్థం స్టీల్ ప్లేట్లని దశదినకర్మకు వచ్చిన ప్రతి ఒక్కరికి బహుకరించడం జరిగింది. ముల్గనూరులోని ప్రభుత్వ పాఠశాలలో స్టీల్ ప్లేట్లని శ్రీనివాస్ జ్ఞాపకార్థం పంపిణీ చేయడం జరిగింది. స్టీల్ ప్లేట్లనిలో కుటుంబ సభ్యులు, స్నేహితుల పాల్గొన్నారు.

## గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శ



**పరకాల, ఆగస్టు 29, (ప్రజాజ్యోతి) :** పరకాల పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పూజారి సాంబయ్య అనారోగ్యంతో గురువారం మృతిచెందగా శుక్రవారం భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణ రెడ్డి పూజారి సాంబయ్య భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో 03వ వార్డు మాజీ కౌన్సిలర్ పోరండ్ల సంతోష్, ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్, మాజీ ఎంపీపీ ఒంటెరు రామ్మూర్తి, మాజీ ఎంపీటీసీ కొత్తపెల్లి రవి, డాక్టర్. మడికొండ శీను, బొచ్చు భాస్కర్, ఏకు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉకల్లు గ్రామంలో వెన్నప్ప కృష్ణమూర్తినీ పరామర్శించిన మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి, ఆగస్టు 29 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఊకల్ గ్రామంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెన్నప్ప కృష్ణమూర్తి ఇటీవల అనారోగ్యంతో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని ఇంటి వద్ద పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జిఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, ఎంపీపీ మాజీ అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ఐత రామచంద్రన్, మండల పార్టీ అధ్యక్షులు నరసింహ నాయక్, కార్యదర్శి పూస మధు మండల నాయకులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సత్తా చూపెట్టాలి

**- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



**రాయపర్తి ఆగస్టు 29 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఊకల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ పార్టీ ఇంచార్జిలు, మండల పార్టీ ముఖ్య నాయకులతో శుక్రవారం మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రి మాట్లాడుతూస్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా రూపకల్పనలో ప్రభుత్వం అక్రమాలకు పాల్పడే అవకాశం ఉంది కావున పార్టీ నాయకులు ఓటర్ లిస్ట్ పట్టుకొని గ్రామంలో ఇంటి ఇంటికి తిరిగి ఓటు హక్కు ఉందా లేదో అవగాహన కార్యక్రమం నిర్వహించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలని పిలుపు ఇచ్చిన రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ ఇంచార్జిలు, యూత్ నాయకులు, సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెండ్లి లావణ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**రాయపర్తి ఆగస్టు 29 ప్రజాజ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరుగ్రామంలో నిరుపేద కుటుంబనికి చెందిన పెండ్లి లావణ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుల పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, తాజా మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, గ్రామ పార్టీ అధ్యక్షులు దేశబోయిన ఉపేందర్, మాజీ ఉప సర్పంచ్ కొమ్ము రాజు, పార్టీ ముఖ్య నాయకులు పెండ్లి వెంకన్న, పూస వెంకటేశం, పెండ్లి సంపత్, పెండ్లి నరేష్, పూస కుమార్, కాసారం రాంరెడ్డి, పెండ్లి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొండ సురేఖ దంపతుల పరామర్శ





**పరకాల, ఆగస్టు 29, (ప్రజాజ్యోతి) :** గురువారం పరకాల పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పూజారి సాంబయ్య అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం వారి పార్థివదేహాన్ని సందర్శించి, పూల మాల వేసి నివాళులు అర్పించిన అటవీశాఖ, దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారు మాట్లాడుతూ సాంబయ్య అకాల మరణం చాలా బాధాకరమని, ప్రజాసేవలో ఆయనకున్న అంకితభావం, కాంగ్రెస్ పార్టీకి ఆయన చూపెట్టిన విధేయత మరువలేనిదని పేర్కొన్నారు. పూజారి సాంబయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అని అన్నారు.

# స్థానిక ఎన్నికలలో సత్తా చాటాలి

**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29, (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా పరిధిలోని పలు మండలాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులతో ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ శుక్రవారం రోజున బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ రానున్నస్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఓటర్ల ముసాయిదా క్షుణంగా పరిశీలించాలని,ఓటర్ల జాబితాలోని తప్పులను స్థానిక బీఎల్వోల దృష్టి తీసుకెళ్లి సవరణలు జరిగే విధంగా చూడాలని సూచించారు. ఓటర్ల జాబితాలోని నూతన ఓటర్ల వివరాలను సరిచూసి, వారిని కలిసే ప్రయత్నం చేయాలని అన్నారు. 20 నెలల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరగుతోందని, ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన మోసపూరిత హామీలను, వాటిని అమలు చేయకపోవడాన్ని వివరించాలని పేర్కొన్నారు. కేసీఆర్ 14 ఏండ్ల ఉద్యమ ప్రస్థానాన్ని, 10 ఏండ్ల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజలకు వివరించాలని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గుర్తు లేకున్నా, పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.నిత్యం ప్రజల్లో ఉంటున్న బీఆర్ఎస్ శ్రేణులు నేటి నుంచి స్థానిక ఎన్నికల ఫలితాలు వచ్చే వరకు మరింత ఐక్యంగా, నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.

# ఒకే చోట ఓటు ఉండేలా చర్యలు తీసుకోవాలి





- రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం
- గ్రామపంచాయతీల్లో ఓటర్ల ముసాయిదా జాబిత
- అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈనెల 30నాటికి తెలియజేయాలి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29, (ప్రజాజ్యోతి) :** జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఓటర్ల ముసాయిదా జాబితాను ప్రదర్శించామని, ఓటర్ల ముసాయిదా జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తెలియజేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రదర్శించిన ఓటర్ల ముసాయిదా జాబితాపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. గ్రామపంచాయతీలో ప్రదర్శించిన ఓటర్ల ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల గురించి అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ జిల్లాలో 210 గ్రామపంచాయతీలు ఉన్నాయని, గ్రామపంచాయతీల్లో ఓటర్ల ముసాయిదా జాబితాను గురువారం ప్రదర్శించామని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా పై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే వాటి వివరాలతో కూడిన సమాచారాన్ని అందజేయాలన్నారు. ఓటర్ల జాబితాపై గ్రామస్థాయికి తీసుకెళ్లాలని సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీలో ప్రతినిధులకు సూచించారు. మండల స్థాయిలో ఈనెల 30వ తేదీన మండల స్థాయిలో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏ చిన్న సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. ఓటర్ల ముసాయిదా జాబితా పై అభ్యంతరాల స్వీకరణ పూర్తి చేసి తుది ఓటర్ల జాబితాను వచ్చే నెల రెండవ తేదీన ప్రచురణ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో గ్రామపంచాయతీ ఓటర్లు 3,70,867 ఉన్నారని, 1986 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీలతోపాటు మున్సిపల్ పరిధిలో ఓటు ఉన్నవారిని గుర్తించి ఒకే చోట ఓటు ఉండేలా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా రెండు చోట్ల ఓట్లు ఉన్న వారిని తొలగించాలని కోరుతూ ఆ జాబితాను బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి, కార్పొరేటర్ డాక్టర్ ఇండ్ల నాగేశ్వర్ రావు, తదితరులు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ.వి.శ్రీనివాస్ రావు, ఇండ్ల నాగేశ్వరరావు, నిశాంత్, ప్రభాకర్ రెడ్డి, రజినీకాంత్, ఎండి. నేహాల్, శ్యాంసుందర్, సయ్యద్ ఫైజుల్లా, కొట్టె ఏసోబు, మణి, తదితరులు పాల్గొన్నారు.

# ధ్యాన్ చంద్ అందించిన సేవలు మరువలేనివి

**ప్రధానోపాధ్యాయులు విజయ్ పాల్ రెడ్డి**





**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (ఆగస్టు 29) :** భారతదేశానికి మేజర్ ధ్యాన్ చంద్ అందించిన సేవలు మరువలేనివని జడ్పి హెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ పాల్ రెడ్డి, పి.డి.రాజయ్యలు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని జెడ్పి హెచ్ ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన జాతీయ క్రీడా దినోత్సవం; సమావేశంలో వారు మాట్లాడారు.

క్రీడారంగములో; క్రీడాకారులు, క్రీడా శిక్షకులు దేశానికి అందించిన విశేష సేవలను గుర్తించి వారిని గౌరవించుటకు;జాతీయ క్రీడా దినోత్సవం జరుపుతారని ఈ దినోత్సవాన్ని 2012 నుండి జరుపుతున్నారని తెలిపారు.

క్రీడాకారుల, క్రీడా శిక్షకుల సేవలకు గాను వారిని ప్రోత్సహించుటకు అవార్డులు ప్రశంస పత్రాలతో పాటు జాతీయ జెండాను కప్పి గౌరవిస్తారని

అలాంటి క్రీడా ప్రపంచంలో దేశ ప్రతిష్టను ఇనుమడింపజేసిన భారత హాకీ క్రీడా మాంత్రికుడిగా కీర్తి గడించిన ఆటగాడు మేజర్ ధ్యాన్ చందు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు.క్రీడల వలన మానవులు ఆరోగ్యంగానూ శారీరకంగానూ మానసికంగానూ ఎదుగుతారని క్రీడలలో అత్యంత ప్రతిభ చూపిన మన దేశానికి గొప్ప కీర్తి ప్రతిష్టలు తెచ్చిన వారిలో ధ్యాన్ చంద్ ఒకరని ప్రతిభ చూపిన వారిలో పరుగుల రాణి పి.టి.ఉష , గాడ్ ఆఫ్ క్రికెట్ సచిన్ టెండూల్కర్, ; కెప్టెన్;ఎం.ఎస్ ధోని తదితరులు ఉన్నారని మేజర్ ధ్యాన్ చంద్ 1905 ఆగస్టు 29న ఉత్తరప్రదేశ్ లోని అలహాబాదులో జన్మించారని అతని ప్రాథమిక విద్య తర్వాత 1922లో ఆర్మీలో సైనికుడిగా చేరి అతని యొక్క అత్యంత ప్రతిభ వల్ల 1927లో లాన్స్ నాయక్ గా, 1932లో నాయకుగా, 1936లో సుబేదార్ గాను,మేజర్ గాను ఉన్నత పదవులు పొందారని తెలిపారు.

హాకీ క్రీడలో దేశ జట్టుకు నాయకత్వం వహించి 1928 1932,1936, ఒలంపిక్స్ లలో గోల్డ్ మెడల్ సాధించి హాట్రిక్ సాధించాడని 1921 నుంచి 1956 వరకు భారత సైన్యంలో పని చేసి విశేష;సేవలు అందించారని 1926; నుండి 1948 వరకు భారత హాకీ జట్టుకు నాయకత్వం వహించి అనేక సేవలందించారని అంతర్జాతీయ క్రీడలలో 185 మ్యాచుల్లో 570; గోల్స్, మొత్తము తన కెరీర్లో వేల గోల్స్ సాధించిన మహా క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చందు అందించిన సేవలు మరువలేనివన్నారు. క్రీడాకారుడిగాను సైనికుడిగాను ఎనలేని సేవలు అందించి

ప్రపంచంలో అందరికీ ఆదర్శ పురుషుడు;ధ్యాన్ చందు గౌరవార్థం బెర్లిన్ లో అతడి శిలా విగ్రహాన్ని ఏర్పాటు చేసి అక్కడి వీధికి ఈ హాకీ మాంత్రికుడి పేరును పెట్టారన్నారు.ఈ సందర్భంగా,జాతీయ, రాష్ట్ర స్థాయిలోనూ, అత్యంత ప్రతిభ చూపినటువంటి విద్యార్థులను; అభినందించి పాఠశాల స్థాయిలో జరిగిన క్రీడా పోటీలలో; గెలుపొందినటువంటి విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు; భాగ్యశ్రీ, వెంకన్న, సురేందర్, ఏ.వీ. ఎల్ కళ్యాణి,అనిల్ కుమార్,ప్రవీణ్, రాజు,పద్మ, లలిత, విజయ భాస్కర్, శ్రీకళ; విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రాయపర్తి మండలంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీకి భారీగా వలసలు

- బీఆర్ఎస్‌లో చేరికలతో కాంగ్రెస్ కుదేలు
- బీఆర్ఎస్‌లోకి భారీగా చేరుతున్న ఇతర పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు
- స్థానిక సంస్థల ఎన్నికల ముందు జోష్‌లో బీఆర్ఎస్, డీలా పడుతున్న కాంగ్రెస్
- రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





**రాయపర్తి ఆగస్టు 29 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పూకలు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరిన కాంగ్రెస్ పార్టీ పార్టీ ముఖ్య నాయకులు శుక్రవారం రాయపర్తి మండలం ఊకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపేందర్ రెడ్డి, దామారాశెట్టి యాకయ్య, బండపల్లి యాకయ్య, డికొండ నరహరి, అద్లూరి సత్యనారాయణ, భూక్య వెంకన్న, భూక్య రాజు, భూక్య రమేష్ తదితరులు బీఆర్ఎస్ పార్టీ లో చేరగా గులాబీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించిన రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్ మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, పూస మధు,మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్య సమాజ్‌లో అన్నదాన వితరణ కార్యక్రమం





**నర్సంపేట, ఆగస్టు 29 ప్రజాజ్యోతి :** నర్సంపేట ఆర్య సమాజ్ నందు గణపతి నవరాత్రి ఉత్సవంలో భాగంగా మూడవరోజు దొడ్డి పాటి అనిల్ రజిని (విశ్వం సౌండ్స్) దంపతులచే మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో 1500 మందికిపైగా భక్తులు పాల్గొన్నారని వితరణ దాతలు అనిల్ తెలిపారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ అన్ని ఆడంబరాలు మరిచిపోయి అందరూ ఒకచోట చేరి సంపత్తి భోజనం చేయడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్య సమాజ్ వినాయక మండపం నిర్వాహకులు పెండెం శివానంద్,మండ హరీష్, పుల్లూరి శ్రీనివాస్,పుల్లూరి చిన్న రవి ,పుల్లూరి స్వామి గౌడ్ తో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తిలో లభించే సంతృప్తి వెలకట్టలేము

**- కుర్రెముల యాదగిరి**



**రఘునాథపల్లి, ఆగస్టు 29(ప్రజాజ్యోతి) :** ప్రయోజకుడైన శిష్యుడు తారసపడి నమస్కారం చేసి పలుకరించినపుడు పొందే అనుభూతి అనిర్వచనీయం కనుక ఉపాధ్యాయ వృత్తి లో లభించే సంతృప్తి వెలకట్టలేమని కుర్రెముల యాదగిరి అన్నారు. 36 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తి లో కొనసాగి రఘునాథపల్లి మండలం మండలగూడెం ప్రభుత్వ పాఠశాల స్కూల్ అసిస్టెంట్ గా పదవీ విరమణ చేసిన సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన వీడ్కోలు అభినందన సభలో ఆయన మాట్లాడుతూ తనను అభినందించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తాను పని చేసిన కోలుకొండ, నిడిగొండ, పెద్దమడురు, చించనకోట, మండలగూడెం తదితర ప్రతి పాఠశాలలో సహకరించిన సహచర ఉపాధ్యాయులు, గ్రామస్థుల ప్రోత్సాహ సహకారాలను గుర్తు చేస్తూ అభినందించారు. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పూర్వ ఏపిటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఏ నరసింహ రెడ్డి, ప్రస్తుత టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు ఎన్.రాజు మండల విద్యాధికారులు ఇతర వక్తలు మాట్లాడుతూ యాదగిరి ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూనే బహుముఖ ప్రజ్ఞా శాలిగా రాణించారని అన్నారు. పరపతి సంఘాల ద్వారా బంధు మిత్రులు స్నేహితులలో పొదుపు గురించి ప్రోత్సహించారు. లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపట్టి అవసరార్థులను ఆదుకోవడంలో ప్రధాన భూమిక పోషించారు. వృత్తి పరమైన సంఘ నాయకునిగా రాణించి, విద్యార్థుల అభిమానం చూరగొన్న యాదగిరి అభినందనీయులని వక్తలు ప్రశంసించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజుపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రఘునాథపల్లి మండల విద్యాధికారి రఘునందన్ రెడ్డి, నర్మేట మండల విద్యాధికారి ఎం.ఆయిలయ్య, లింగాలఘనపూర్ మండలవిద్యాధికారి విష్ణు మూర్తి, లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ భారతి రవీందర్, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకుడు రామస్వామి తదితర ప్రముఖులు ప్రసంగించారు.

ఈ సందర్భంగా యాదగిరి మాధవి దంపతులను పాఠశాల విద్యార్థులు, గ్రామస్థులు, వివిధ సంఘాల నాయకులు, బంధు మిత్రులు పాల్గొని ఘనంగా సన్మానించారు.

# చింతపల్లి మండలంలోని స్థానిక ఎన్నికల గ్రాఫ్




## పార్టీలకు సవాల్ గా మారిన స్థానిక సమరం

## బస్తిమే సవాల్ అంటున్న ఇరుపార్టీల నాయకులు

చింతపల్లి ఆగస్టు 29 (ప్రజాజ్యోతి) పార్టీలకు సవాలుగా మారిన స్థానిక ఎన్నికలు.. బస్తిమే సవాల్ అంటున్న ఇరుపార్టీల నాయకులు..ఉనికి చాటుకునేదుకు బీజేపీ తహతాహ,,పుంజుకున్నాము అని చెప్పుకునేందుకు గులాబీ తంటాలు,,బలం తగ్గలేదంటూ అధికార పార్టీ ప్రయత్నం.. మేమున్నామంటున్న వామపక్ష పార్టీలు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికలపై ఉత్కంఠం నెలకొంది.ఓ పక్కన 42 బీసీ ల రిజర్వేషన్ కోసం కాంగ్రెస్ కొట్లాట.. మరొపక్క కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేస్తున్న బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు, సర్పంచ్ పదవి కాలం ముగిసి 20 నెలలు గడుస్తున్న స్థానిక ఎన్నికలు పెట్టకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడింది.దీంతో స్పెషల్ అధికారుల పాలన కావడంతో అభివృద్ధికి నోచుకోక గ్రామాలు అస్తవ్యస్తంగా మారాయి.. దీంతో ప్రభుత్వంపై గ్రామాల్లో గుస్సుమాంటున్నారు...ఇప్పటికే స్థానిక ఎన్నికల కోసం పోటీ చేద్దామనుకున్న ఆశవాహుల ప్రయత్నం మాత్రం ఆకాశానికి హద్దులు లేకుండా పోతున్నాయి.ఢిల్లీ లీడర్ల కంటే గల్లీ లీడర్లే ఓటర్లను ఆకట్టుకునే పనిలో పడ్డారు.బీసీరిజర్వేషన్ పై ఎలాంటి ప్రకటన రాకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం పాత రిజర్వేషన్స్ ప్రకారమే స్థానిక ఎన్నికలకు పోయే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం...దేవరకొండ నియోజకవర్గంలో మొత్తం ఏడు మండలాలు .దేవరకొండ, కొండమల్లేపల్లి, చందంపేట, డిండి, నేరడుకొమ్మ,పి.ఏ పల్లి, చింతపల్లి.ఉన్నాయి.ఇందులో చింతపల్లి మండల స్థానిక ఎన్నికల గ్రాఫ్ చూసుకుంటే 2019 స్థానిక ఎన్నికల్లో ఉన్న ఓట్లు మొత్తం 45 వేలకు పైచిలుకు ఉన్నాయి.అయితే గత స్థానిక ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండటంతో చింతపల్లి మండలంలో 35 పంచాయతీలు ఉండగా అదులో 1బీజేపీ, 12 కాంగ్రెస్,1టీడీపీ, 21 బిఆర్ఎస్ పార్టీలు గెలుపొందయి.అయితే అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం పార్టీనీ చూసి ఓట్లు వేసేవాళ్ళు ఎక్కువుంటే గ్రామాల్లో మాత్రం సర్పంచిగా నిలబడే వ్యక్తినీ చూసి ఓట్లు వేస్తారు.దీంతో గ్రామాల్లో ప్రజల శ్రేయ్యాసు కోరిన వారికే పట్టం కడుతారు.గత స్థానిక ఎన్నికల్లో మాత్రం అధికారంలో బిఆర్ఎస్ పార్టీ ఉండటంతో మెజార్టీ సర్పంచులు గెలవడానికి దాదాపు కెసిఆర్ నీ చూసి ఓట్లు వేసినవారు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు.కుర్మేడు, కుర్మపల్లి గ్రామాల్లో మాత్రం టీపీడీ,బీజేపీ గెలుపుకు మాత్రం అక్కడ నిలబడిన వ్యక్తి చూసి ఓట్లు వేసినట్లు స్పష్టంగా అర్ధమౌతుంది.ఇందులో తీదేడు గ్రామపంచాయతీలో గెలుపొందిన కాయితీ జితేందర్ రెడ్డి మాత్రం మండలంలోని అభివృద్ధి చేయడంలో రారాజుగా పేరు పొందాడు.గత స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన వారిలో 50శాతం సర్పంచులు పార్టీ గుర్తులను బట్టే గెలిచారు.ఇప్పుడు జరగబోయే స్థానిక ఎన్నికల్లో గెలువు మాత్రం స్థానిక పోటీచేసే వ్యక్తుల వ్యక్తిత్వంపైనే ఆధారపడి ఉంటుంది.ఇక స్థానిక ఎన్నికలు సమిపిస్తుండటంతో గ్రామాల్లో యువతను ఆకట్టుకోవడం కోసం ఆశవాహుళ ప్రయత్నం మములుగా లేదు.వినాయక విగ్రహాల దాతలుగా మరీ వినాయక నిమర్జనం వరకు తమదే ఖర్చులు అంటు ఆఫర్ ఇస్తున్నారని మండలంలోని ప్రచారం జరుగుతుంది.

**ప్రజాజ్యోతిలో రేపటి కథనంలో ఏ గ్రామపంచాయతీలో ఏ పార్టీ గెలుస్తుంది అనే శీర్షిక.**

# గణేష్ ఉత్సవాల్లో విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు

### అత్యధిక సార్లు పట్టుబడ్డ మద్యం బాబులకు కౌన్సిలింగ్

### ప్రజల శ్రేయసు కొరకు నిరంతరం శ్రమిస్తాం

### సూర్యాపేట పట్టణ సీ ఐ వెంకటయ్య

### పట్టణ ట్రాఫిక్ ఎస్సై సాయిరాం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 29(ప్రజాజ్యోతి): గణేష్ ఉత్సవాల్లో భాగంగా గణేష్ నిమజ్జనం వరకు,ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని సూర్యాపేట పట్టణ సీఐ




వెంకటయ్య సూచించారు.సూర్యాపేటలో గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ ఐ సాయిరాం తన సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.అత్యధిక సార్లు మద్యం సేవించి పట్టుబడిన వారిని స్థానిక పోలీస్ స్టేషన్కు పిలిపించి సీఐ కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు.మద్యం సేవించి మద్యం మత్తులో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని తెలిపారు.అదేవిధంగా ఊరేగింపుల సమయంలో భక్తి గీతాలు,శాంతి సందేశాలు,సాంస్కృతిక కార్యక్రమాలు మాత్రమే నిర్వహించే విధంగా ప్రతి ఒక్కరు తన వంతు బాధ్యత వహించాలని సూచించారు.ఇతరులను రెచ్చగొట్టే ప్రసంగాలు,నినాదాలు, పాటలు,వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఘనంగా క్రీడా దినోత్సవం

చిట్యాల ఆగస్టు 29(ప్రజాజ్యోతి ప్రతినిధి): జాతీయ భారత ప్రముఖ హాకీ క్రీడాకారుని ధ్యాన్ చంద్ జన్మదినం పురస్కరించుకొని శుక్రవారం నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో భాగంగా ధ్యాన్ చంద్ చిత్ర పటానికి



పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ధ్యాన్ చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని భారతదేశానికి హాకీ క్రీడలో తను చేసిన సేవలకు గుర్తుగా అతని జన్మదినాన్ని జాతీయ క్రీడా దినోత్సవంగా భారత ప్రభుత్వం 2012 నుండి జరుగుతుందని అన్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో భారత దేశ కీర్తిని చాటి చెప్పాడని , ఆటల వల్ల వినోదంతో పాటు శారీరక మానసిక రుగ్మతలను దగ్గరికి రాకుండా ఉంటాయని అన్నారు. విద్యార్థులకు క్రీడల వల్ల ఉన్నత ఉద్యోగాలు కూడా సంపాదించుకోవచ్చు అని, విద్యతోపాటు క్రీడలు కూడా ప్రతి విద్యార్థికి అవసరమని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో పోల గోవర్ధన్, వ్యాయామ ఉపాధ్యాయుడు గంగాపురం రాము, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకున్నారు.

# ఈనెల 31న కోదాడకు మందకృష్ణ మాదిగ రాక

కోదాడ టౌన్, ఆగస్టు 29 (ప్రజా జ్యోతి): కోదాడ పట్టణంలో ఆర్ఎస్సీ ఫంక్షన్ హాల్లో నియోజకవర్గ సంఘాల ఆధ్వర్యంలో జరిగే మహాసభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు



పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు ఎమ్మార్పీఎస్ ,ఎంఎస్పి రాష్ట్ర నాయకులు యలమర్తి రాము శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని చిమిరియాల గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు 6000 రూపాయలు, వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు, నేత, గీత, బీడీ కార్మికులకు 4000 రూపాయలు, పూర్తి అంగవ్యం ఉన్నవారికి 15000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాది నాయకత్వంలో వికలాంగుల చేయూత పెన్షన్ దారుల కోదాడ నియోజకవర్గ సంగాల మహాసభను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి దుడ్డేల గోపి మాదిగ, డిహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు దావీదు మాదిగ పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర జాగో బంజారా సేన జిల్లా కమిటీ నియామకం

దేవరకొండ, ఆగస్టు29(ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర జాగో బంజారా సేన జిల్లా కమిటీ నియామకం కొరకు హైదరాబాదులోని హయత్ నగర్




మునగనూరు జాగో బంజారా సేన కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర జాగో బంజారా సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు రత్నావత్ రవి నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షులు రవి నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గిరిజన బిడ్డలు వెనుకబడిన ఎస్టీ సామాజిక ప్రజల కొరకు తోడ్పడుతామంటూ అలాగే బంజారా అభివృద్ధి కోసం ప్రతి ఒక్క బంజారా కష్టపడి పని చేయాలని సూచించారు . అలాగే నూతనంగా ఎన్నికైనటువంటి నల్లగొండ జిల్లా అధ్యక్షులు బాలు నాయక్ మాట్లాడుతూ ఈ యొక్క అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు రవి నాయక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ తెలంగాణలో గిరిజన బంజారా బిడ్డల కొరకు మేము కూడా పోరాడుతామని నిత్యం బంజారాకై నిలబడతామని బాలు నాయక్ సభ ముఖంగ తెలియజేయడం జరిగింది అలాగే జనరల్ సెక్రెటరీ గా నియమితులైన దేవోజీ నాయక్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినప్పటికీని ఏ ప్రభుత్వం కూడా వెనుకబడిన గిరిజన బంజారాల గురించి ఆలోచించడం లేదని గిరిజన అభివృద్ధి కి కృషి చేయడం లేదని తెలిపారు. సామాజిక వర్గాల అభివృద్ధి కొరకు ప్రతి ఒక్క బంజారా ని కలుపుకుంటూ అభివృద్ధి కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర జాగో బంజారా సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు రవి చేతుల మీదుగా అధికారకంగా నియమిస్తూనియమక పత్రాలు అందజేశారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు ఈ అవకాశాన్ని జాగో బంజారా సేన కమిటీ సభ్యులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. బంజారా అభివృద్ధి కోసం పాటుపడాలని వారు ఆకాంక్షించారు. అనంతరం దేవరకొండ ప్రాంతంలో ఉన్న బంజారా ప్రజల కోసమే పని చేస్తాము అంటూ అధ్యక్షులు బాలు నాయక్ సెక్రెటరీ దేవోజి నాయక్ తెలిపారు.. ఈ నియమకానికి సహకరించిన కమిటీ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర జాగో బంజారా సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా రాజేష్ నాయక్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రవి నాయక్,రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ వినోద్ నాయక్, ఉపాధ్యక్షులు సిత్య నాయక్, ట్రెజరర్ రమేష్ నాయక్, ఉపాధ్యక్షులు రమేష్ నాయక్, జాయింట్ సెక్రెటరీ లక్ష్మీబాయి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ దిలీప్ నాయక్, ఉపాధ్యక్షులు శంకర్ నాయక్, మరియు బంజారా కమిటీ సభ్యులు %డ% బంజారా నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# కొత్త కలెక్టర్ కార్యాలయ నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలి

### భవన నిర్మాణ పనులు, నాణ్యత పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

### నూతన కలెక్టర్ కార్యాలయ భవన నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ

నల్గొండ ఆగస్టు 29(ప్రజాజ్యోతి ప్రతినిధి): నల్గొండ కొత్త కలెక్టర్ కార్యాలయ భవనం



గ్రౌండ్ ఫ్లోర్ ను డిసెంబర్ లోగా, మొత్తం భవనాన్ని వచ్చే సంవత్సరం జూన్ 2 నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆర్ అండ్ బి అధికారులు, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. శుక్రవారం అయన పాత కలెక్టర్ కార్యాలయం వెనకవైపు నిర్మిస్తున్న నూతన కలెక్టర్ కార్యాలయ భవన నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. 82 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో మూడు అంతస్తులతో నిర్మిస్తున్న ఈ భవనంలో పూర్తిగా రెవెన్యూ విభాగం, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ల ఛాంబర్లు, మంత్రి ఛాంబర్, ఉండేలా ఏర్పాటు చేయాలని, పాత కలెక్టర్ కార్యాలయంలో పూర్తిగా జిల్లాలోని అన్ని శాఖల అధిపతుల కార్యాలయాలు ఏర్పాటు చేయాలని, ఇందుకుగాను పాత కలెక్టర్ కార్యాలయాన్ని పూర్తిగా ఆధునీకరించాలని ఆదేశాలు జారీ చేశారు. కొత్త కలెక్టర్ కార్యాలయంలో మీటింగ్ హాల్ ను ఫాల్ సీలింగ్, ఎల్ ఈ డి స్క్రీన్లు, అన్ని సౌకర్యాలతో తో నిర్మించాలని చెప్పారు. కొత్త కలెక్టర్ కార్యాలయ భవన నిర్మాణ అంచనాలను ఎట్టి పరిస్థితులలో మార్చకూడదని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. గ్రౌండ్ ఫ్లోర్ ను డిసెంబర్ నాటికి పూర్తి చేసి ఇవ్వాలని, కార్యాలయ భవనం మొత్తాన్ని జూన్ 2 నాటికి పూర్తి చేసి అప్పగించాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. భవన నిర్మాణ పనులు, నాణ్యత పై ప్రత్యేక దృష్టి నిలపాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కోరారు. నల్గొండ కొత్త కలెక్టర్ కార్యాలయ నిర్మాణం ఆయా జిల్లాలలో ఉన్న సమీకృత జిల్లా అధికారుల కార్యాలభవనాల కన్నా బాగుండాలని అన్నారు. ఈ కార్యాలయం మొత్తం పూర్తి అయితే బయట ఉన్న డిఈఓ ,డిఎంహెచ్ఓ కార్యాలయాలను ఇక్కడికి తీసుకురావడం జరుగుతుందని మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి బ్రహ్మంగారి గుట్ట, లతీఫ్ సాబ్ దర్గా గుట్టలపై నిర్మిస్తున్న ఘాట్ రోడ్ల నిర్మాణ పనులపై ఆర్ అండ్ బి అధికారులతో సమీక్షించారు. రెండు గుట్టలపై నిర్మిస్తున్న ఘాట్ రోడ్లకు సంబంధించి ఇప్పటివరకు 5 కిలోమీటర్ల రోడ్డు పూర్తయిందని ఆర్ అండ్ బి అధికారులు మంత్రికి తెలిపారు. సాధ్యమైనంత త్వరగా ఘాట్ రోడ్ల నిర్మాణాలను పూర్తిచేయాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఆర్ అండ్ బి సూపరింటిండెంట్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి , నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, కాంట్రాక్టర్ రామ్ ప్రసాద్, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

# రైతులకు యూరియా సరఫరా చేయాలి: సిపిఐ

చిట్యాల ఆగస్టు 29(ప్రజాజ్యోతి ప్రతినిధి): మండలంలో రైతాంగానికి సరిపడా యూరియాను సరఫరా చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడింగ్ శ్రవణ్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ ఆధ్వర్యంలో చిట్యాల తాసిల్దార్



కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వేసిన వరి, పత్తి పంటలకు యూరియా కొరత మూలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్. తక్షణమే యూరియా కొరత లేకుండా చూడాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గీత పని వారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోడిగె సైదులు, మండల కార్యదర్శి ఎం డి అక్బర్, సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, పట్టణ కార్యదర్శి ఎస్ కే .షరీఫ్, మండల నాయకులు బాలరాజు, గుండాల సత్తయ్య, పశువుల దేవేందర్ ,పెండ్యాల శంకర్, నరసింహ, యుగంధర్ రెడ్డి, వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

# తమ్మర సిపిఐ గ్రామశాఖ ఆధ్వర్యంలో సురవరం కు ఘన నివాళులు

కోదాడ టౌన్, ఆగస్టు 29 (ప్రజా జ్యోతి): కోదాడ సీపీఐ జాతీయ నాయకుడు కామ్రేడ్ సురవరం సు ధాకర్ రెడ్డి మరణం నిరుపేదలకు, బహుజనులకు, భారత కమ్యూనిస్ట్ పార్టీకి తీరని లోటని కమ్యూనిస్టు పార్టీ కోదాడ మండల



కార్యదర్శి బత్తినేని హనుమంతరావు అన్నారు శుక్రవారం మున్సిపల్ పరిధిలోని తమ్మర బండ పాలెం లో కమ్యూనిస్టు పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్వర్గీయ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమంతరావు పాల్గొని సురవరం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి రాజకీయాల నుంచి జాతీయ రాజ కీయాల వరకు తన చివరి శ్వాస వ రకు రాజీపడని నిరాడంబర జీవి తం , తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేశారని గుర్తు చేశారు ఏఐఎస్ఎఫ్ నుంచి కమ్యూనిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, పార్లమెంట్ సభ్యుడిగా పనిచేసినా, ఏనాడూ అహంకారం,అహంభావం తన దరిదాపుల్లోకి రానయకుండా సామాన్య జీవితం గడిపిన గొప్ప నాయకుడు అని కొనియాడారు తమ్మర గ్రామ శాఖ కార్యదర్శి మాతంగి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు బొల్లు ప్రసాదు, ఏఐటియుసి ప్రాంతీయ నాయకులు పోతురాజు సత్యనారాయణ ,సిపిఐ సీనియర్ నాయకులు గొట్టిముక్కల కోటి నారాయణ , కమతం పుల్లయ్య, గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు కొండ కోటేశ్వరరావు, నిడికొండ రామకృష్ణ, సిపిఐ నాయకులు పసుపులేటి గోవిందరావు, బత్తినేని శ్రీనివాసరావు, రాయపూడి కాటమరాజు, గోసు దిబ్బయ్య, మల్లారెడ్డి గూడెం బాబు, తదితరులు పాల్గొన్నారు.

## గాంధారి వాగులో కొట్టుకుపోయిన గంగమ్మ గుడి: పునర్నిర్మాణానికి శ్రీకారం

– మాజీ జెడ్పీటీసీ హరలే తానాజీ రావు తొలి విరాళం




**గాంధారి, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి)** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గాంధారి వాగు ఉధృతంగా ప్రవహించింది. ఈ ప్రభావంతో వాగులో ఉన్న గంగమ్మ గుడి నీటి ప్రవాహానికి కొట్టుకుపోవడం స్థానికులను తీవ్ర ఆందోళనకు గురి చేసింది.విగ్రహం వాగులో సుమారు 500 మీటర్ల దూరంలో చిక్కుకుపోయినట్టు గుర్తించిన గ్రామస్థులు వెంటనే గంగపుత్ర సంఘ సభ్యులు, మాజీ జడ్పీటీసీ హరలే తానాజీ రావు సహకారంతో సంఘటితంగా శ్రమించి విగ్రహాన్ని వెలికితీశారు.ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం సభ్యులు, స్థానికులతో సమావేశమై అదే ప్రదేశంలో గుడిని పునర్నిర్మించాలనే నిర్ణయం తీసుకున్నారు. గుడి పునర్నిర్మాణానికి తొలి అడుగుగా హరలే తానాజీ రావు రూ. 51,000 విరాళాన్ని ప్రకటించారు.గ్రామ ప్రజలు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, మరింతమంది ముందుకు వచ్చి సహకరించి గుడి నిర్మాణాన్ని విజయవంతం చేయాలని ఆకాంక్షిస్తున్నరు.

## కూలిన స్తంభం - గండి పూడ్చిన ప్రజల జోష్




**గాంధారి, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి)** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో గాంధారి మండలంలోని కాయితి తాండలో మద్దెల చెరువు గండి పడింది. దీంతో చెరువు నీరు పొంగిపొర్లగా, అదే ప్రాంతంలో ఉన్న 11 కేవీ విద్యుత్ స్తంభం కూలిపోవడంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు.తండావాసులు స్వయంగా ముందుకు వచ్చి విద్యుత్ స్తంభాన్ని లేపి సర్దారు. అలాగే చెరువు గండి పూడ్చివేయడానికి సుమారు 20 ట్రిప్పుల జెసిబి సాయంతో ట్రాక్టర్ల ద్వారా మొరంను పోసి మరమ్మతులు చేపట్టారు.ఈ విషయాన్ని గమనించిన అధికారులుడీఈ, ఏఈలుకాయితి తాండకు వచ్చి పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ గంగాధర్ వారిని సమాచారమిచ్చి పరిస్థితిని వివరించగా, అధికారులు త్వరితగతిన మరమ్మత్తులు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ ముకుందరావు, డైరెక్టర్ జనార్దన్ గౌడ్, అలాగే తండావాసులు జగ్మల్, గణేష్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు రోదనతో రగులుతున్న గాంధారి

– తక్షణమే పరిహారం డిమాండ్



**గాంధారి, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి)** గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గాంధారి మండలంలో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. వరి, పత్తి, సోయాబీన్ పంటలు అతలాకుతలమై రైతులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు.ఈ నేపథ్యంలో గాంధారి మండల కేంద్రంతో పాటు రామ్‌లక్ష్మణపల్లి, మాతసంగం, నల్లమడుగు తదితర గ్రామాలలో పంట నష్టాన్ని సమగ్రంగా పరిశీలించాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ప్రకాష్ నాయక్ డిమాండ్ చేశారు.రైతుల నష్టాన్ని పరిగణనలోకి తీసుకుని ఎకరానికి కనీసం రూ. 50,000 చొప్పున నష్టపరిహారం కేటాయించాలని ఆయన కోరారు. పంటల నష్టాన్ని తక్షణమే అంచనా వేసి రైతులకు ఉపశమనం కల్పించాలంటూ ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

## దొంగతనం కేసులో ఒకరి అరెస్ట్




**మోర్తాడ్ ఆగస్టు 29(ప్రజా జ్యోతి)** మోర్తాడ్ లోని భగత్ సింగ్ కాలనీలో నాలుగు రోజుల క్రితం జరిగిన ఓ దొంగతనం కేసు విషయంలో దొంగను పట్టుకొని అరెస్టు చేసినట్లు భీంగల్ సి ఐ పి సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం మోర్తాడు పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు తెలుపుతూ, భగత్ సింగ్ కాలానికి చెందిన గురుడి అమృత్ రావు ఇంట్లో నాలుగు రోజుల క్రితం రాత్రి సమయంలో ఎవరో గుర్తు తెలియని దొంగలు ఇంట్లోకి ప్రవేశించి 9 మసాలా బంగారం మరియు ఐదు వేల రూపాయాలు దొంగిలించారని పిర్యాదు చేశారని అయన తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీస్ బృందాలు ఎర్ల అశోక్ అనే నిందితుని అరెస్ట్ చేసి దొంగిలించన బంగారం ను రికవరీ చేయడం జరిగిందని అన్నారు. ఎర్ల అశోక్ కోర్టుకు పంపగా రిమాండ్ విధించారని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో మోర్తాడ్ ఎస్ ఐ బి రాము తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## పలు గ్రామాలను సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

– ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుంది – భారీ వర్షాలతో భారీగా నష్టం..!

– మండలంలో పలు గ్రామాలలో తెగిన చెరువు కట్టలు

**ఇందల్వాయి, మండల( ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు, 29** ఇందల్వాయి మండలంలోని మల్లాపూర్,లోలం గ్రామాల మధ్య ఉన్న బ్రిడ్జిని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి గురువారం సందర్శించారు.గత మూడు రోజుల నుండి భారీ కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇందల్వాయి మండలంలో గ్రామాల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఇరిగేషన్ ఏఇతో మాట్లాడారు.ప్రమాద దశలో ఉన్న చెరువు కట్టలు,వాగులు వంటి వివరాలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులకు తెలియజేయమన్నారు. మరో రెండు రోజులపాటు భారీ వర్షాలు ఉన్నందున అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. భారీ వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు, ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో ఇందల్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## రహదారుల పునరుద్ధరణ తదితర పనులను వేగవంతం చేయాలి

– జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్





**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 29. (ప్రజాజ్యోతి)** జిల్లాలో అధిక వర్షాల వల్ల సంభవించిన వరద అనంతరం ఆయా పునరుద్ధరణ పనులను పరిశీలించారు. అధిక వర్షాలతో ముంపుకు గురైన కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జిఆర్ కాలనీలో పర్యటించి ప్రజల సాధారణ జీవనానికి ఇబ్బంది కలుగకుండా చేపట్టిన విధ్యుత్, డ్రైనేజ్, త్రాగునీరు సరఫరా, రహదారుల పునరుద్దరణ తదితర పనులను వేగవంతం చెయ్యాలని సంభందిత అధికారులను ఆదేశించారు. కామారెడ్డి పట్టణ పరిధిలోని పెద్ద చెరువును సందర్శించి వాటర్ ఫిల్టర్ ను పరిశీలించి కామారెడ్డి పట్టణ ప్రజలకు ఇబ్బంది కలగకుండా శుద్ధి చేసిన త్రాగునీటిని నిరంతరాయంగా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అధిక వర్షాలతో దెబ్బతిన్న కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలంలోని బిక్కనూర్ వాగుపై గల చెక్ డ్యాంను పరిశీలించి వెంటనే మారమ్మత్తు పనులు పూర్తి నీరు నిలువ ఉండేలా చూడాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. బిక్నూరు మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ లో ఏర్పాటు చేసిన వరద బాధితుల పునరావాస కేంద్రమును పరిశీలించి ప్రజలకు కల్పించిన సౌకర్యాలపై అరా తీసి పునరావాస కేంద్రాలలో ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. అధిక వర్షాలతో దెబ్బతిన్న కామారెడ్డి మండలంలోని చిన్నమల్లారెడ్డి గ్రామం వద్ద కామారెడ్డి ఎల్లారెడ్డి రహదారిలో ఆర్ %డ%బి రోడ్డును క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజా రవాణాకు ఇబ్బంది కలగకుండా వెంటనే రోడ్డు పునరుద్ధరణ పనులను పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మూడు రోజుల నుండి నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలతో ప్రజలను అప్రమత్తం చేసి ఎలాంటి సమస్య వచ్చిన ప్రజలకు ఇబ్బంది సహాయక చర్యల కోసం జిల్లాలో నాలుగు ఎస్.డి.ఆర్.ఎఫ్ మరియు రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచడం జరిగిందని, జిల్లా కేంద్రంలోని ముంపుకు గురైన జిఆర్ కాలనీలో ప్రజలతో పాటు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించి వేడి వేడి ఆహారాన్ని, శుద్ధమైన త్రాగునీరు అందించడం జరుగుతుందని, దెబ్బ తిన్న రహదారులు, విద్యుత్ సరఫరా యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించబడుతున్నాయని తెలిపారు.

## కామారెడ్డి జిల్లాలో వరదల ప్రభావిత ప్రాంతాలను పర్యటించిన జిల్లా ఎస్పీ: రాజేష్ చంద్ర





**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 29. (ప్రజాజ్యోతి)** భారీ వర్షాల కారణంగా దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని టేక్రియాల్ చెరువు దగ్గరలో జాతీయ రహదారి 44 డ్యామేజ్ కావడంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ విషయమై జిల్లా ఎస్పీ స్వయంగా సందర్శించి, నేషనల్ హైవే అథారిటీ అధికారులతో మట్లాడి రహదారిని త్వరగా పునరుద్ధరించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. నిజాంసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొగ్గుగుడిశా%-%బాన్సువాడ రూట్, బొగ్గుగుడిశా%-%నిజాంసాగర్ రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నందున వాటిని పరిశీలించారు. నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి విడుదలవుతున్న నీటి ప్రభావంతో చిన్న పూల్ బ్రిడ్జ్ వద్ద పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు.వాహనదారులు అప్రమత్తంగా ప్రయాణించాలని సూచించారు. తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత ఉన్నత అధికారులకు ఆదేశించారు.అనంతరం నిజాంసాగర్ పోలీస్ స్టేషన్ను సందర్శించారు. భారీ వర్షాల కారణంగా భవనం కొంతవరకు దెబ్బతినడంతో పాటు పరిసరాల్లో నీరు నిల్వ ఉ న్న విషయాన్ని గమనించి, వెంటనే నీటిని తొలగించే చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.నిజాంసాగర్ మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన సుమారు 78 మందిని గోర్గల్ పునరావాస కేంద్రంలో ఉంచగా ఎస్పీ వారిని కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారికి పండ్లు అందజేశారు. ఈ భారీ వర్షాలలో పోలీసుల సేవలను వారు ప్రశంసిస్తూ ఎన్నో ప్రాణాలు మీ చేతుల మీదుగా కాపాడబడ్డాయి" అంటూ అభినందించారు.తడి హిప్పర్గా, చిన్న టాక్లీ, పెద్ద టాక్లీ, సిర్పూర్, లింబూర్ గ్రామాల నుంచి సుమారు 250 మందిని మద్నూర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి, అలాగే 150 మందిని డోంగ్లి ప్రభుత్వ పాఠశాలలో తరలించి వసతి కల్పించారు. ఈ కేంద్రాలను జిల్లా ఎస్పీ స్వయంగా సందర్శించి బాధితులకు పండ్లు అందజేసి వారితో ముచ్చటించారు. మద్నూర్ పోలీసుల సేవలను ఎస్పీ అభినందించారు.అలాగే మద్నూర్ పోలీస్ స్టేషన్ను కూడా సందర్శించి స్థానిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

**జిల్లా ఎస్పీ ప్రజలకు చేసిన ముఖ్య సూచనలు:**

వరద ప్రభావిత రహదారులపై ప్రయాణించే సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. రహదారి అంచులు, బ్రిడ్జ్‌లు లేదా నీరు ప్రవహిస్తున్న ప్రాంతాల వద్దకు వెళ్లకూడదు. అధికారుల సూచనలు పాటిస్తూ, అవసరమైతే ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలి. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలు ఆందోళన చెందకూడదని ప్రభుత్వ యంత్రాంగలు అన్ని విధాలా ఏర్పాటు మరియు సహాయం అందిస్తుందని తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు వెంటనే స్థానిక పోలీసులకు లేదా కంట్రోల్ రూమ్ నెంబర్ 08468-220069 లేదా డయల్ 100 కు సమాచారం అందించాలి అని తెలిపినారు.

## భారీ వర్షంతో దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించిన రెవెన్యూ ఇన్స్పెక్టర్




**గాంధారి, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి)** గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో గాంధారి మండలంలోని గుర్జాల్ గ్రామంలో పలు ఇండ్లు దెబ్బతిన్నాయి. శుక్రవారం రోజు రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రదీప్ గ్రామాన్ని సందర్శించి నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో దెబ్బతిన్న ఇళ్ల పరిస్థితిని అధికారికంగా నమోదు చేసి, తగిన చర్యలు తీసుకునేలా నివేదికను సమర్పిస్తామని తెలిపారు.

## కమ్మర్పల్లి మండల కార్యాలయం ఆఫీసర్ ఆకస్మిక తనిఖీ: డిప్యూటీ సిఇఓ



**కమ్మర్ పల్లి ఆగస్టు 29, ( ప్రజా జ్యోతి)** కమ్మర్ పల్లి మండల కార్యాలయం ను శుక్రవారం రోజున డిప్యూటీ సీఈవో సాయన్న ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న ఎంపీటీసీ మ్యాపింగ్ ఆయన సమీక్షించారు. అధికారుల పనితీరును తెలుసుకొని రికార్డులను పరిశీలించారు. కార్యక్రమం లో ఎంపీడీఓ రాజా శ్రీనివాస్, ఎంపీవో సదా శివ్ సిబ్బంది ఉన్నారు.

## నష్టపోయిన పంట పొలలను పరిశీలించిన ఏవో శ్రీకాంత్




**ఇందల్వాయి, మండల( ప్రజా జ్యోతి న్యూస్ ) ఆగస్టు, 29** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు జరిగిన పంట నష్టాన్ని మండల స్థాయి అధికారులు నివేదికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని సూచించడంతో ఇందల్వాయి మండల కేంద్రంలోని చంద్రయాన్ పల్లి,త్రియంబక్ పేట్ గ్రామాలలో శుక్రవారం భారీ వర్షాలకు నష్టపోయిన వ్యవసాయ పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ రైతులతో పంట పొలాల దగ్గరికి వెళ్లి పరిశీలించారు. అనంతరం మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ గ్రామాన సర్వే చేసి ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నట్లు ఏ ఈవో శ్రీకాంత్ తెలిపారు. దీనికి వ్యవసాయ పంట పొలాలు నష్టపోయిన రైతులందరూ సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రకాష్ గౌడ్, ప్రశాంత్, ౦తులు గ్రామ కమిటీలు పాల్గొన్నారు.

## భారీ వరద..భారీ నష్టం..

- రెండు పౌల్ట్రీ పామ్ లోకి భారీ వరద నీరు
- సుగుణ కోళ్ల ఫారం కంపెనీకి భారీ మొత్తంలో నష్టం
- పెంపకం నిర్వాహకుడికి 4 లక్షల వరకు నష్టం
- పదివేల కోళ్లు మృతి - భారీగా నష్టపోయిన బాధితుడు
- ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని వేడుకోలు



**ఇందల్వాయి, మండల( ప్రజా జ్యోతి న్యూస్ ), ఆగస్టు, 29** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందాల్వాయి గ్రామానికి చెందిన తోట చిన్న రాజన్న అనే వ్యక్తి కోళ్ల ఫారం నందు ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో వరద నీరు రెండు కోళ్ల ఫారలలోకి రావడంతో అందులో ఉన్న సుమారు పదివేల కోళ్ల వరకు మరణించాయని బాధితుడు తోట చిన్న రాజన్న తెలిపారు. జీవనాధారం కొరకు పౌల్ట్రీఫారాలు పెట్టుకుంటే భారీ వరద రూపంలో ఇలా నష్టం జరుగుతుందని ఊహించలేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వపరంగా ప్రభుత్వం స్పందించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని వేడుకున్నారు. సుగుణ కోళ్ల కంపెనీకి చెందిన వారికి భారీ నష్టం వాటిల్లిందని తెలిపారు.అలాగే కోళ్ల పెంపకం నిర్వహకులు తోట చిన్న రాజన్నకు నాలుగు లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించి తమ కుటుంబాన్ని ఆదుకోవాల్సిందిగా కోరారు.

# విపత్తులో ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి

- రాయన్ పల్లి ప్రాజెక్టును సందర్శించిన మాజీ ఎమ్మెల్యే
- రాయిన్పల్లి పంపింగ్ ఛానల్‌ను పునరుద్ధరించాలి
- నీటిలో కొట్టుకుపోయిన ఎనిమిది దిమ్మెలు, ధోనె
- 2వేల ఎకరాలకు సాగునీటి సౌకర్యం కల్పించాలి



మెదక్ (ప్రజాజ్యోతి ) ఆగస్టు 29 : మెదక్ మండలంలోని రాయన్ పల్లి ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఏం పద్మ దేవేందర్రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు.. రాయన్ పల్లి ప్రాజెక్ట్ దిగువన 2000 ఎకరాల్లో పంట పొలాలకు నీటిని అందిస్తున్నదాని అన్నారు. ప్రాజెక్ట్ సంబంధించిన పుష్పల వాగు పైన నిర్మించిన దోనే పంపింగ్ ఛానల్ నీళ్ల సరఫరా కెనాల్ కు పంపింగ్ చేసేది ఈ దోనే. మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వరద ఉధృతికి దిమ్మేలు దోనే కొట్టుకపోయిది అన్నారు. దీని వల్లనా 2000 ఎకరాలకు నీళ్లు అందించే వసతి పోయిది. కాబ్బటి 7 గ్రామాలకు సంబదించిన పంట పొలాలకు నీటి సౌకర్యం కలిగే వసతి కూడా లేకుండా పొయ్యింది అన్నారు. దీని వల్లనా రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురువుతాయి. ప్రభుత్వం వెంటనే ఈ దోనే పనులను పునరుద్దరించాలి. కెనాల్ ఛానల్ పనులను యుద్ధప్రాతి పదికన పనులను నిర్మించి రైతులకు ఆదుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఇలాంటి విపత్తు పరిస్థితులలో ప్రభుత్వం ఈ దోనే నిర్మాణ పనులను వెంటనే చెపట్టాలని పేర్కొన్నారు. వీరితోపాటు జడ్పీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్ , నాయకులు కిష్టయ్య ,రవీందర్ తదితరులు ఉన్నారు

# విఘ్నేశ్వరుని దయతో ప్రజలకు అండగా నిలుస్తాం

– ఎస్పీ డివి శ్రీనివాస్ చారి



మెదక్ (ప్రజాజ్యోతి ) ఆగస్టు 29 : ఆదిదేవుడు గణపతి ఆశీస్సులతో ఎల్లపుడు ప్రజలకు అండగా పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస్ రావ్ స్పష్టం చేశారు. గత రెండు రోజులుగా జిల్లా వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల కారణంగా రక్షణ చర్యలను ప్రత్యక్షంగా పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చి మొదటిసారిగా వినాయక పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచే బాధ్యతను పోలీసులు సమర్థవంతంగా నిర్వర్తించారు. ఎస్డి ఆర్ ఎఫ్ , ఎన్డి ఆర్ ఎఫ్, పోలీస్ బృందాలు సమన్వయంతో పని చేసి అనేక ప్రాణాలను రక్షించారాని అన్నారు. అలాగే వర్షాలు తగ్గుముఖం పట్టినా చెరువులు, వాగులు, నదులు ఇంకా ప్రమాదకరంగా ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రయాణాలు చేయవద్దని సూచించారు. ప్రజల భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ కృషి చేస్తారని, ఎలాంటి సహాయం కావాలన్నా తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

### నిమజ్జన కార్యక్రమానికి మౌలిక సదుపాయాలను పర్యవేక్షించిన

# తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్

యన్ గిరిధర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సిద్దం ఉజ్వల్ రెడ్డి






జహీరాబాద్,ఆగష్టు 29(ప్రజా జ్యోతి న్యూస్ ) మండలం,టౌన్ గణేష్ నిమజ్జనోత్సవంకీ ప్రధాన రహదారులు మరియు జహీరాబాద్ మండల కోత్తూరు నారింజ ప్రాజెక్ట్ సమీపంలో విద్యుత్ దీపాలకు సంభందించి అన్ని శాఖల అధికారులకు వెంటనే పనులు పూర్తి చెయ్యా లని తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి ఆదేశించారు. ఈ సందర్భంగా శుక్రవారం అల్గోల్ ప్రధాన రహదారి నుండి కోత్తూర్ వరకు ప్రధాన రహదారులను మరియు నారింజ ప్రాజెక్టును పర్యవేక్షించారు. అసం పూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చెయ్యాలని ఆదేశించారు, నిమజ్జనోత్సవం లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణం నిమజ్జనోత్సవం జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్,మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి,మాజీ కౌన్సిలర్లు రాజశేఖర్,డిసిసి ఉపాధ్యక్షుడు ముల్తాని, సీనియర్ నాయకులు శుక్లవర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,కోత్తూర్ గ్రామ మాజీ సర్పంచ్ జగన్మోహన్, హర్షవర్ధన్ రెడ్డి, అశ్విన్ పాటిల్, జగదీశ్వర్ రెడ్డి, బాణోత్ రాజు నాయక్, జగదీశ్ గుప్తా మరియు సర్వజనిక్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సంగప్ప ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి రంగా అరుణ్, ప్రజాప్రతి నిధులు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమీల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే







కొల్చారం (ప్రజాజ్యోతి) ఆగస్టు 29 : రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవనంద సరస్వతి స్వామిని శుక్రవారం నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి దర్శించుకొని ఆశీస్సులు తీసుకున్నారు. తుక్కాపూర్ వద్ద మంజీరా నదిలో మహిళ టేక్మాల్ ప్రమీల గల్లంతైన సంఘటన తెలుసుకున్న ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ప్రమీల కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదైర్య పడొద్దని భరోసా కల్పించారు. అలాగే చాలా రోజుల నుండి కాలు నొప్పితో భాదపడుతున్న ఎలుక గంగయ్య ను పరామర్శించారు. అనంతరం సంగయపేట్ పెద్దచెరువు ను సందర్శించి పరిశీలించారు. గంగమ్మకు కొబ్బరికాయ కొట్టి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. తహసిల్దార్ శ్రీనివాస్ చారి, ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా, మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు గౌరీశంకర్, డీసీఎం ఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్ , మాజీ ఎంపీపీ మంజుల కాశినాథ్, మాజీ జడ్పీటీసీ మేఘ మాల సంతోష్,మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ ఐ ప్రభాకర్, వెంకట్ రెడ్డి, యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి,చిట్యాల యాదయ్య,భాను ప్రకాష్ రెడ్డి, ఆంజనేయులు, రవీందర్ పాటిల్ తదితరులు ఉన్నారు.



# కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో కదిలిన పంచాయతీ అధికారులు

- అక్రమాలపై పంచాయతీ అధికారుల ఉక్కుపాదం
- ప్రజా జ్యోతి దినపత్రిక ఎఫెక్ట్
- స్పందించిన జిల్లా మండల పంచాయతీ అధికారులు
- ప్రహరీ గోడ కూల్చివేత, బాబా సీజ్













కొండాపూర్ ప్రజా జ్యోతి గత రెండు నెలలుగా కొండాపూర్ మండలంలో అక్రమ వెంచర్ల నిర్మాణాలు, అనుమతులు అనుమతులు లేకుండా వ్యాపారాలు చేస్తున్న దాబాను, వెంచర్లలో నక్షబాట కబ్జా పై పంచాయతీ అధికారులు శుక్రవారం మాందాపూర్ గ్రామ శివారులో విదుర వెంచర్లో రైతులు వెళ్లే నక్షబాటను వెంచర్ యజమానులు కబ్జాకు గురి చేస్తే డి ఎల్ పి ఓ అనిత మండల పంచాయతీ సిబ్బంది కలిసి వెంచర్ యజమానులను హెచ్చరించి నక్షబాట రెండు రోజుల్లో బాగు చేయాలని లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే అనుమతులు లేకుండా గిర్మాపూర్ శివారులో ఉన్న దాబాను సిజ్ చేసారు. దీనితోపాటు మునిదేవుని పల్లి గ్రామానికి చెందిన శ్రీరిది రఘునాథ్ డెవలపర్స్ లో ఎలాంటి అనుమతులు లేకుండా భారీ ప్రహరీ గోడ నిర్మించడంతో డి ఎల్ పి ఓ ఎంపీ ఓ పంచాయతీ కార్యదర్శి వెంచర్ కి వెళ్లి ప్రహరీ గోడను తొలగించారు. ఈ సందర్భంగా డీఎల్పీఓ అనిత మాట్లాడుతూ ఎవరైనా అనుమతులు లేకుండా అక్రమాలకు పాల్పడినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. అనుమతులు లేకుండా అక్రమంగా పనులు చేయడం నేరమని అన్నారు. రైతులకు ఇబ్బందికరంగా ఉన్న భారీ ప్రహరీ గోడను తొలగించడంతో స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డి ఎల్ పి ఓ వెంట ఎంపీ ఓ శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి కిషోర్, నవీన్,రజిని పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# క్రీడలతోనే శారీరక దృఢత్వం

– భవిష్యత్తు కోసమే ఫిట్ ఇండియా – నేషనల్ స్పోర్ట్స్ డే ర్యాలీలో పాల్గొన్న ఎంపి, కలెక్టర్








సిద్దిపేట, ఆగస్ట్29 (ప్రజాజ్యోతి):- మంచి ఆరోగ్యం కోసం, బంగారు భవిష్యత్తు కోసమే ఫిట్ ఇండియా కార్యక్రమం అని , భారతదేశం శక్తి, భవిష్యత్తు యువతే అని, యువతను క్రీడల వైపు ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని మెదక్ పార్లమెంట్ సభ్యులు ఎం. రఘునందన్ రావు అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా నిర్వహించిన ర్యాలీ కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ హైమావతి లు పాల్గొని జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ జనాభాలో చైనాను దాటుతున్న భారత్ ఒలంపిక్, ఏషియన్ గేమ్స్ మెడల్స్ విషయంలో కొంత వెనుకబడి ఉండటం బాధాకరమన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రధాని నరేంద్ర మోడీ ఖేలో ఇండియా, ఫిట్ ఇండియా, యోగా వంటి కార్యక్రమాలను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడంతో పాటు.. క్రీడాకారులను గౌరవించాలనే లక్ష్యంతో కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్సూక్ మాండవీయా ఈ రోజు ఒక లోగోను, పోర్టల్, ఒక స్కానర్ ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించి వారికి శిక్షణ ఇచ్చి జాతీయ స్థాయిలో రాణించాలనే ఉద్దేశంతో ఈ స్కానర్ ను, పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, దీనిని ప్రతి పాఠశాలకు, ప్రతి రెసిడెన్షియల్ పాఠశాలకు తీసుకువెళ్లి విద్యార్థులను ఎన్ రోల్ మెంట్ చేయాలని జిల్లా క్రీడల అధికారికి సూచించారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో నిర్వహించే క్రీడలకు తన ప్రోత్సాహం ఉంటుందన్నారు. ప్రతి విద్యార్థి మైదానంలోకి వచ్చి క్రీడలు ఆడితే శారీరక దృఢత్వం ఉంటుందన్నారు. భారత ప్రభుత్వం మొత్తం ఎనిమిది క్రీడల్లో టోర్నమెంట్ లు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కెడం లింగమూర్తి,బీఆర్ఎస్ నాయకులు పాల సాయిరాం,మాజీ జడ్పీటీసీ గిరి కొండల్, అధ్యక్షుడు బైరి శంకర్, పట్టణ అధ్యక్షుడు బాసంగారి వెంకట్,విభీషన్ రెడ్డి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### నారాయణఖే డిపో సందర్శించిన

# సంగారెడ్డి ప్రాంతీయ అధికారి విజయ భాస్కర్

– డిపో మేనేజర్ మల్లేశం



కల్హేర్. 29. ఆగస్టు ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లాలోని ఏకైక నారాయణఖే డిపోను తనిఖీ చేయడం జరిగినది. అలాగే పులకుర్తి చాలికి నెల్కల్ రోడ్డును పరిశీలించడం జరిగినది. నాయేల్కల్ బస్టాండ్ ను తనిఖీ చేయడం జరిగినది. ఆర్ఎం వెంట డి ఎం మల్లేశయ్య. సంగారెడ్డి నుండి వచ్చిన ఆర్ఎంపీఏ కనకరాజు. సంగారెడ్డి నుండి వచ్చిన మెకానికల్ ఇంజనీర్ రాజు. ఆర్ఎం పర్సనల్ అసిస్టెంట్ మేనేజర్ శివరాం. డిపోలో రికార్డ్స్ తనిఖీ చేయడం జరిగినది నారాయణఖేడ్ అసిస్టెంట్ మేనేజర్ నరసింహులు నారాయణఖేడ్ మెకానికల్ ఇంజనీర్ దశరథ రావు విజిలెన్స్ హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ అలాగే డిపో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# వైశ్యభవన్లో వైభవోపేతంగా కుంకుమ పూజలు






చేర్యాల ఆగస్టు29(ప్రజాజ్యోతి): చేర్యాల పట్టణకేంద్రంలో చేర్యాల ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం స్థానిక వైశ్య భవన్లో కుంకుమపూజలు వైభవోపేతంగా నిర్వహించారు. వినాయక నవరాత్రి సమయంలో గణనాథుని స్మరిస్తూ, భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు మహిళలు ఘనంగా నిర్వహించుకుంటారు. ఈ పూజల ద్వారా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, వానలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పండాలని మహిళలు కోరుకుంటారు. వైశ్యభవన్‌లోని వినాయక మండపం వద్ద మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలలో పాలుపంచుకొన్నారు. అనంతరం గణనాథుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. చేర్యాల పట్టణ ఆర్యవైశ్య మహాసభ లోని సభ్యుల సహకారంతో అన్న ప్రసాదవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహాసభ సభ్యులు, మహిళామణులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గంగమ్మ దేవికి పూజలు



కౌడిపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు 29 మండల పరిధిలోని కన్నారం గ్రామ చెరువు శుక్రవారం రోజున అలుగు పారడంతో గ్రామ పెద్దలు చిన్నలు అందరు కలిసి తెప్పోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు తెప్పోత్సవంలో భాగంగా గ్రామ కమ్యూనిటీ హాల్ నుండి డప్పు చప్పుళ్లతో శివసత్తుల నృత్యాలతో తేప్పను ఎదుర్కోలు జరిపి చెరువులో తేప్పను వదిలారు అనంతరం గంగమ్మ దేవికి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు గత 9 సంవత్సరాల తరువాత చెరువు అలుగు పారడంతో గ్రామస్తులందరూ ఆనందం వ్యక్తపరిచారు కార్యక్రమంలో గ్రామ పెద్దలు చిన్నలు మహిళలు గ్రామ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



చేర్యాల ఆగస్టు 29(ప్రజాజ్యోతి): చేర్యాల పట్టణానికి చెందిన ఇప్పకాయల శ్రీనివాస్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన 60 వేల రూపాయల చెక్కును జనగామ డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కొమ్మూరి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ అనేది తెలంగాణ రాష్ట్రంలోని పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేందుకు ఉద్దేశించిన ప్రభుత్వ పథకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల టౌన్ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, కొమురవెల్లి మాజీ చైర్మన్ ఆడెపు చంద్రయ్య, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మంచాల చిరంజీవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాల లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయంలో గణనాథుడి నవరాత్రి ఉత్సవాలు

ఎల్బీనగర్, ఆగస్టు 29 ప్రజాజ్యోతి ప్రతినిధి : కర్మన్ గాట్ దేవాలయంలో గణపతి నవరాత్రులలో మూడవ రోజు కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములోని ఉపలయముగా యున్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయములో మూల విరాట్టుకు అభిషేక అనంతరము శ్రీ హరిద్ర గణపతి అలంకరణ చేయడం జరిగినది. ఆలయ అచరకులు, వేద పండితులచే సామూహిక గణపతి హోమము అనంతరము ప్రతిష్ఠిత పర్యావరణహిత మట్టి గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాద వితరణ నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో ధర్మకర్తలు దిండు ప్రవీణ్ గౌడ్, తోకటి కిరణ్ కుమార్, కొండ్ర సంతోష్ కుమార్, సిబ్బంది, దాతలు కొప్పునూరు శివకుమార్, మీన దంపతులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో చేతికొచ్చిన పంట నేలపాలు

- ఆర్థిక ఇబ్బందుల్లో రైతులు - ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్



తాండూర్ ఆగస్టు 29 ప్రజాజ్యోతి : అకాల వర్షాలతో చేతి కొచ్చిన పెసర పంట నేల పాలయిందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తాండూర్ మండలంలోని సంకిరెడ్డి పల్లి, జిన్గుర్తి, ఉదండాపూర్ తదితర గ్రామాల్లో చేతికొచ్చిన పెసర పంట అప్పులు తీరుస్తుంది అనుకున్న ఆ రైతుల కళ్ళల్లో కన్నీళ్లు మిగిల్చింది. పంట సేకరించే సమయం వచ్చింది అనుకున్న అంతలోనే వర్షం రూపంలో చేతికి వచ్చిన పంట పూర్తిగా పాడై పోయిందని రైతులు చెబుతున్నారు. అకాల వర్షాల కారణంగా పంటను సేకరిస్తే మంచి దిగుబడి వస్తాదనుకుంటే అంతలోనే వర్షానికి పాడైపోయి మొలకలు ఎత్తే దశకు చేరుకుంది. సంకిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు వందలాది ఎకరాల విస్తీర్ణంలో పెరస పంట సాగు చేసారు. చేతికొచ్చిన పెసర పంట నూర్పిడి చేద్దామనుకున్న సమయం వచ్చింది అనుకుంటే అంతలోనే అకాల వర్షానికి పంట అంతా నేల పాలైపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా పలు గ్రామాలకు చెందిన రైతులు సైతం కష్టపడి పండించిన పెసర పంట చేతికొస్తే చేసిన అప్పులు తీరుస్తాం అనుకున్న సమయానికి ఇలా వర్షం రూపంలో దెబ్బతీసిందని రైతులు గుర్తు చేస్తున్నారు. అకాల వర్షంతో పంట పెట్టుబడి తోపాటు చేతి కష్టం కూడా వృధా అయిందని అన్నారు. రైతుల కళ్ళలో ఆనందం ఉంటుందనుకొన్న అంతలోనే రైతు కళ్ళలో నుండి కన్నీళ్లు రాల్చిందని రైతులు చెప్తున్నారు. వందలాది ఎకరాలలో పంట నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం...

- అన్ని రంగాలలో విఫలం
- రైతులకు మద్దతుగా యూరియా కోసం ధర్నాలు చేస్తే పోలీసుల అరెస్టులా..!
- దుర్మార్గ కాంగ్రెస్ ప్రభుత్వంలో నేడు రైతులు రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి
- మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి





పరిగి, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి) : యూరియా కొరతపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ శుక్రవారం పట్టణంలోని ప్రధాన రహదారిపై వందలాది మంది రైతులు నిరసన వ్యక్తం చేశారు. రైతుల మద్దతుగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ధర్నాకు దిగారు. రైతులకు మద్దతు గా నిలిచిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ని పోలీసులు అరెస్టు చేయడంతో బిఆర్ఎస్ నాయకుల తోపాటు రైతులు ఆందోళనను తీవ్రం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మాట్లాడుతూ యూరియాను సమయానికి అందించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల గౌరవం, సోయలేని ఈ ప్రభుత్వానికి అరెస్టులు కేసులకు ముందు వుంటుందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతులకు ఎప్పుడూ యూరియా కొరత రాలేదని, అవసరమయ్యేంత బస్తాలు సకాలంలో అందించేవారని గుర్తుచేశారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు కనీసం యూరియా కూడా దొరకని దుస్థితి నెలకొన్నదని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం నిద్ర లేచి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా తక్షణమే యూరియా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి అరవింద్ రావు, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, భాస్కర్, జాక్ రవికుమార్ తోపాటు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తండా వృద్ధులకు ఇంటి వద్దకే పింఛన్లు ఇవ్వాలి

- జి.బి.హెచ్.ఎస్.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు వినోద్ జాదవ్



పరిగి, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మారుమూల తండాలలో నివసించే వృద్ధులు, వికలాంగులు పింఛన్ పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జి.బి.హెచ్.ఎస్.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు వినోద్ జాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. తండా నుండి గ్రామపంచాయతీ కార్యాలయాలు చాలా దూరంగా ఉండటంతో, వృద్ధులు, వికలాంగులు ప్రతీ నెలా పింఛన్ కోసం తిరగాల్సి వస్తోందని ఆయన అన్నారు. వృద్ధులు, శారీరక సమస్యలు ఉన్నవారు కిలోమీటర్ల దూరం ప్రయాణించడం చాలా కష్టసాధ్యమని తెలిపారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించి, రాష్ట్ర వ్యాప్తంగా మారుమూల తండాలలో నివసించే వృద్ధులు, వికలాంగులకు పింఛన్లు వారి ఇంటి వద్దకే చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వినోద్ జాదవ్ డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్న నేపథ్యంలో, పింఛన్లు కూడా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే చేరే విధంగా చర్యలు తీసుకుంటే వృద్ధులు, వికలాంగులకు పెద్ద ఊరటనిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం పేద ప్రజల పట్ల సహానుభూతితో ముందుకు వచ్చి, ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని ఆయన కోరారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో బుల్లెట్ల కలకలం





- శంషాబాద్ విమానాశ్రయంలో సిఐఎస్ఎఫ్ అధికారుల తనిఖీలు
- ఓ ప్రయాణికుని వద్ద ఎనిమిది బుల్లెట్లు స్వాధీనం
- శంషాబాద్ విమానాశ్రయం నుండి అమృత్‌సర్ వెళ్తున్న ప్రయాణికుడు
- పంజాబ్‌కు చెందిన సుఖ్దీప్ సింగ్ అనే ప్రయాణికుడు అరెస్టు కేసు నమోదు

రాజేంద్రనగర్, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి) : శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో బుల్లెట్లు లభ్యం తీవ్ర కలకలం చెలరేగింది. శంషాబాద్ ఎయిర్పోర్ట్ ఔట్ పోస్ట్ సిఐ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి ఇండిగో (6%జూ%-6076) అభిమానంలో ఢిల్లీ మీదుగా అమృత్సర్ వెళ్లేందుకు పంజాబ్ రాష్ట్రం భవాని గడ్ ప్రాంతానికి చెందిన సుఖ్దీప్ సింగ్ అనే ప్రయాణికుడు శంషాబాద్ విమానాశ్రయం వచ్చాడు శంషాబాద్ విమానాశ్రయంలో సిఐఎస్ఎఫ్ పోలీసులు లగేజ్ తనిఖీలు చేస్తుండగా అతని లగేజ్ బ్యాగులో బుల్లెట్లు ఉన్నట్టు స్కానింగ్ లో గుర్తించారు. ప్రయాణికున్ని అదుపులోకి తీసుకొని అతని బ్యాగులో నుండి 8 లైవ్ బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నారు.

పోలీసులు అతని విచారించగా అతని వద్ద బుల్లెట్లకు సంబంధించిన ఎలాంటి లైసెన్స్ పత్రాలు లేవని పోలీసులు గుర్తించారు అతని వద్ద నుండి బుల్లెట్లు స్వాధీనం చేసుకొని సుఖ్దీప్ సింగ్ అనే ప్రయాణికుడి పై ఆమ్స్ యాక్ట్ 1959 సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మానవ మూలం కృత్రిమ మేధ, నైతికత, భవిష్యత్తు అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం





శేరిలింగంపల్లి, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి) : ప్రముఖ విద్యావేత్త, దార్శనికుడు, మేనేజ్‌మెంట్ విద్యలో మార్పులకు శ్రీకారం చుట్టిన మహోన్నత వ్యక్తి డాక్టర్ ప్రీతమ్ సింగ్ స్మారకార్థం డాక్టర్ ప్రీతమ్ సింగ్ ఫౌండేషన్,ఐఐఎల్ఎం విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మాదాపూర్‌లో ఉన్న టెక్ మహీంద్రాలో మానవ మూలం కృత్రిమ మేధ, నైతికత,భవిష్యత్తు అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రారంభించారు. భారతదేశంలో కృత్రిమ మేధ (ఏఐ) శక్తిని ఎలా సద్వినియోగం చేసుకోవాలి? నైతికత, సమగ్రత, మానవ విలువలను ఎలా కాపాడుకోవాలి? అనే అంశాలపై చర్చించేందుకు విధాన రూపకర్తలు, వ్యాపార నాయకులు, విద్యావేత్తలను ఈ వేదిక ఒకచోట చేర్చింది. ఈ సమావేశంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. అల్గారిథమ్ పక్షపాతం, డేటా గోప్యతకు ముప్పు, ఉద్యోగాల కోత వంటి అయితే, విస్తృతంగా నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు. మన దేశంలో రూపొందించే కృత్రిమ మేధలో న్యాయం, పారదర్శకత, సమగ్రత వంటి విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. హైదరాబాద్ కృత్రిమ మేధ ఆధారిత ఆవిష్కరణలు, నైతికతకు హబ్‌గా ఎదుగుతోందని చెప్పారు. శాఖల సహకారాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. కార్పొరేట్ నాయకులు దృఢమైన గవర్నెన్స్ ఫ్రేమ్‌వర్క్‌లు ఏర్పాటు చేయాలన్నారు. అల్గారిథమ్ పక్షపాతంపై ఆడిట్ చేయడం, బాధ్యతాయుతంగా కృత్రిమ మేధను అనుసరించడం అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా రిటైర్డ్ చైర్మన్ కంటిపూడి పద్మనాభయ్య మాట్లాడుతూ డాక్టర్ ప్రీతమ్ సింగ్ భారతీయ మేనేజ్‌మెంట్ విద్యను గ్లోబల్ ప్రమాణాలకు తీసుకెళ్లారన్నారు. జ్ఞానం, విలువలపై ఆధారపడి ఆయన చూపిన నాయకత్వం తరతరాల నాయకులకు ప్రేరణ ఇస్తూనే ఉందన్నారు. ఆరోగ్యం, వ్యవసాయం, విద్య, ఫిన్‌టెక్ తదితర కీలక రంగాల్లో సమగ్ర వృద్ధికి కృత్రిమ మేధను వినియోగించడం అవసరమన్నారు. అయితే, సాంకేతికత మనిషి కేంద్రీకృతంగా ఉండాలని పేర్కొన్నారు. డాక్టర్ ప్రీతమ్ సింగ్ ఫౌండేషన్‌ను జీఏస్కే మాజీ చైర్మన్ పీ ద్వారకానాథ్ వంటి ప్రముఖులు ముందుకు నడిపిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ ప్రీతమ్ సింగ్ ఒక మెంటార్ మాత్రమే కాదని, గొప్ప వక్త కూడా అన్నారు. ఆయన తరతరాలను ప్రేరేపించారన్నారు. విలువల ఆధారిత నాయకత్వంపై ఆయన చూపిన ముందు చూపు భవిష్యత్తు నాయకులకు మార్గదర్శకంగా నిలుస్తోందని తెలిపారు.

## స్కూల్ యాజమాన్యాలతో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసుల సమన్వయ సమావేశం





శేరిలింగంపల్లి, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి) : స్కూల్ ట్రాన్స్ పోర్టేషన్ కు సంబంధించిన ట్రాఫిక్ నిర్వహణ, ట్రాఫిక్ సమస్యలపై, శుక్రవారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో మాదాపూర్ జోన్ పరిధిలోని స్కూల్లో యాజమాన్యాలతో సైబరాబాద్ జాయింట్ సిపి ట్రాఫిక్ డా గజారావు భూపాల్, ఐ.పి.ఎస్. ఇతర ట్రాఫిక్ సిబ్బందితో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చర్చించిన ముఖ్య అంశాలు స్కూల్ వాహనాలను ఎక్కువ మంది విద్యార్థులు వినియోగించేలా స్కూళ్ల యాజమాన్యాలు ప్రోత్సహించాలి. ప్రైవేట్ కార్ల వినియోగం తగ్గించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి. రద్దీ ఎక్కువ గా వుండే సమయాల్లో స్కూల్ పక్కన,యు-టర్న్ తీసుకునే ప్రాంతాల్లో ప్రధానంగా ట్రాఫిక్ సమస్య ఉంది. తదనుగుణంగా స్కూల్ ట్రాన్స్ పోర్టేషన్ వాహనాలకు ప్రణాళిక వేసుకోవాలి. ముఖ్యంగా ఒకే మార్గంలో ఎక్కువ స్కూల్ వాహనాల రద్దీ పెరగకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలి. తల్లిదండ్రులు ప్రైవేట్ వాహనాల వినియోగాన్ని తగ్గిస్తే, స్కూల్ పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్య కొంతమేర తగ్గే అవకాశం ఉంది. స్కూల్ సమయాల వేళలో వ్యత్యాసం పాటించడం వలన రోడ్లపై వాహనాల రద్దీని తగ్గించవచ్చు. స్కూల్ యాజమాన్యాలు కార్ పోలింగ్ పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం ద్వారా వాహనాల రద్దీని తగ్గించే అవకాశం ఉంది. బస్సు డ్రైవర్లకు నిరంతరం ఆల్కహాల్ పరీక్షలు నిర్వహించాలి. తద్వారా విద్యార్థులకు సురక్షితమైన ప్రయాణం కల్పించవచ్చు. స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయా సంబంధిత స్కూలు యాజమాన్యాలు స్పష్టమైన ప్రయాణ మార్గాలు,మార్గదర్శకాలు సూచించాలి. పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రులు,ట్రాఫిక్ పోలీసులు కలిసి సమర్థవంతమైన, సురక్షిత ట్రాఫిక్ నిర్వహణలో భాగస్వామ్యం అవ్వాలి. ఈ సమావేశంలో మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్,మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి,ఎస్ సి ఎస్ సి సీఈఓ నావేద్ ఖాన్,శాంతా మరియా ఇంటర్నేషనల్ స్కూల్, ఫినిక్స్ గ్రీన్స్ ఇంటర్నేషనల్ స్కూల్, గ్లోబల్ ఎడ్జ్ స్కూల్ నార్సింగి,ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నానక్ రామ్ గూడ,చిరెక్ ఇంటర్నేషనల్ స్కూల్ మజీద్ బండ, మెరిడియన్ స్కూల్ మాదాపూర్,ఓక్ రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ నానక్ రామ్ గూడ,ఎన్ ఏ ఎస్ ఆర్ స్కూల్ గచ్చిబౌలి, శ్రీనిధి ఇంటర్నేషనల్ స్కూల్, బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్,పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్, తదితర స్కూల్ యాజమాన్యాలు తదితరులు పాల్గొన్నారు.

## మేజర్ ధ్యాన్ చంద్ ఎక్స్ లెన్సీ అవార్డు-25లు ప్రధానం

- జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా అందుకున్న పలువురు ప్రొఫెసర్లు, మేజర్లు




హైదరాబాద్, ఆగస్ట్ 29 (ప్రజాజ్యోతి) : జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా భారత హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్య మండలి వైస్ చైర్మన్ ప్రొ.ఇటికల పురుషోత్తం ముఖ్య అతిథిగా విచ్చేసి మేజర్ ధ్యాన్ చంద్ ఎక్స్ లెన్సీ అవార్డు-25 లను జాతీయ పర్యావరణ పరిరక్షణ మండలి సలహాదారులు లయన్ డా.కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, సంస్థ కార్యదర్శి ఇట్టా ఉదయశ్రీ లతో కలసి ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొ.బిఓసిఐయు టిఓయు కార్యదర్శి ప్రొ.కె.దీపాల, ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, ఓయూ ఫిజికల్ డైరెక్టర్ ప్రొ.ఎం.శ్రీదేవి, అసోసియేట్ ప్రొ.అంతర్జాతీయ చెస్ ఆర్బిటర్ మేజర్ కే.ఏ.శివప్రసాద్, బేగంపేట్ లోని సెయింట్ ఫ్రాన్సిస్ డిగ్రీ, పీజీ మహిళా కళాశాల అసోసియేట్ ప్రొ.ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డా.సయ్యద్ ఫరూక్ కమల్, సైనిక్ పురిలోని భవాన్స్ వివేకానంద డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డా.జి.కొండల్ రెడ్డి, న్యూ మల్లేపల్లిలోని అన్వర్ లూమ్ డిగ్రీ పీజీ కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ అధినేత డైరెక్టర్ మేజర్ డా.సయ్యద్ సిద్ధిక్ హసన్ లను సన్మానించి ప్రధానం చేశారు. విద్యార్థులు క్రీడారంగంలో ఎదిగి పథకాలు సాధించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా చేరాలని అమెరికా పర్యటనలో ఉన్న టీసీసీ అధ్యక్షులు డా.రాజనారాయణ ముదిరాజ్ పిలుపునిచ్చారు. కో-ఆర్డినేటర్లు డా.జి.వేణుగోపాల్, బి.సూర్య, మహమ్మద్ అక్తర్, షరీఫ్, చింతపర్తి స్వాతి పాల్గొని ప్రసంగించారు.

## ఎక్కడి చెత్త అక్కడే అధికారులు ఉన్నట్టా లేనట్టా

- "నిమ్మకు నీరెత్తినట్టుగా ఉంది జిహెచ్ఎంసి వ్యవహారం
- పేరుకుపోతున్న చెత్త పారిశుధ్య లోపంపై ఆగ్రహం
- అదనపు చెత్త సేకరణ వాహనాలు ఏర్పాటు చేయాలి
- కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి

ఎల్బీనగర్, ఆగస్టు 29 ప్రజాజ్యోతి ప్రతినిధి : జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో శానిటేషన్ మరియు ట్రాన్స్పోర్ట్ అదనపు కమిషనర్ సి.యస్ రఘు ప్రసాద్ కార్యాలయంలో బియన్ రెడ్డి నగర్ డివిజన్



జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి కలవడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ లో ఎక్కడికక్కడ చెత్త కుప్పలు పేరుకుపోయాయని పారిశుద్ధ్యం పనులు సరిగ్గా చేయడం లేదని, పలుమార్లు చెప్పిన అధికారులు పట్టించుకోవడంలేదని కావున ఎక్కడా పారిశుధ్య సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అదనపు చెత్త సేకరణ వాహనాలను ఏర్పాటు చేయించి కాలనీలు శుభ్రపరచాలని, చెత్త కుప్పలను తొలగించాలని కార్పొరేటర్ అదనపు కమిషనర్ ని కోరడం జరిగింది.

## చంపాపేట్ గణనాథుని సందర్శించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, ఆగస్టు 29 ప్రజాజ్యోతి ప్రతినిధి : చంపాపేట రెడ్డి కాలనీ ప్రభుత్వ పురుషుల వికలాంగుల సదనంలో నెలకొల్పిన గణనాథుడి మండపంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆ గణనాథుని వేడుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి, శ్రీనాథ్, చంద్రశేఖర్ రెడ్డి, సింగిరెడ్డి వేణుగోపాల్ మరియు కమిటీ సభ్యులు కట్ట, ప్రసాద్, మోహన్ రెడ్డి, భాస్కర్ గౌడ్, మోహన్, బొర్ర భాస్కర్, రామచంద్ర, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రూ.79 కోట్ల 58 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నాలల విస్తరణ పనులు

- వరద ముంపు సమస్య నుండి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు
- నాలల విస్తరణ పనులతో లోతట్టు, ముంపు ప్రాంతాలకు ఉపశమనం
- త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి,ఆగస్టు 29(ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్ పరిధిలోని శాంతి నగర్ కాలనీ లో రూ.18 కోట్ల 92 లక్షల రూపాయలతో పటేల్ చెరువు అలుగు నుండి గంగారం చెరువు వరకు నాల విస్తరణ పనులలో భాగంగా నిర్మిస్తున్న ఆర్ సి సి బాక్స్ డ్రైన్ నిర్మాణం పనులను, ఆర్ సి సి బెడ్, సైడ్ వాల్స్ నిర్మాణం, నాల విస్తరణ నిర్మాణం పనులకు కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి,ఉప్పలపాటి శ్రీకాంత్,దొడ్ల వెంకటేష్ గౌడ్ ఎస్ ఎన్ డి పి విభాగం అధికారులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... ఎస్ ఎన్ డి పి ఫేస్ 2 లో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రూ.79 కోట్ల 58 లక్షల రూపాయలతో అంచనా వ్యయం తో నాలల విస్తరణ పనులు చేపట్టడం తో ఎన్నో ఏండ్ల వరద ముంపు సమస్య కు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నామని, దానిలో భాగంగా శాంతి నగర్ కాలనీ లో రూ.18 కోట్ల 92 లక్షల రూపాయలతో పటేల్ చెరువు అలుగు నుండి గంగారం చెరువు వరకు నూతనంగా చేపట్టబోయే నాల విస్తరణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషంగా ఉంది అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తీరనుంది అని,నాలా విస్తరణ పనులకు అందరూ సహకరించాలని,ఒకప్పుడు వరదలు వస్తే కంటి మీద కునుకు లేకుండా ప్రజలు తీవ్ర ఆందోళన తో ఇబ్బందులకు గురయ్యేవారు అని, కానీ నేడు సమస్య లేకుండా మళ్ళీ పునరావృతం కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగినది అని, శుక్రవారం పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని,నాలల విస్తరణ పనులతో లోతట్టు,ముంపు ప్రాంతాలకు ఉపశమనం లభించింది అని ప్రజా అవసరాల దృష్ట్యా ప్రథమ ప్రాధాన్యత లో విస్తరణ పనులు చేపట్టాలని ,నాలల విస్తరణ పనులలో వేగం పెంచాలని యుద్ధప్రాతిపదికన పనులుప్రారంభించాలని, అధికారులకు పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. నాలల విస్తరణ పనులు త్వరితగతిన చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని,నాలల విస్తరణ పనులు సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా పనులు చేపట్టాలని, ప్రధాన రహదారుల పై పనులు జరుగుతున్న సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సూచించాలని,నాలల నిర్మాణం సమయంలో నీటి ప్రవాహం సాఫీగా సాగేలా లెవల్స్ ను నిర్ధారించుకొని పనులు చేపట్టాలని, వర్షాకాలంలోపు పనులు పూర్తయ్యేలా చూడలని, వరద ముంపు మళ్ళీ పునరావృతం కాకుండా నాలల విస్తరణ నిర్మాణం పనులు చేపట్టాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. నాలల విస్తరణ పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని , పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని, నాల విస్తరణ పనులు పై అధికారులకు పలు సలహాలు ,సూచనలు ఇవ్వడం జరిగినది. ప్రతి వర్షానికి వరద నీరు కాలనీలు ముంచెత్తడం జరుగుతుంది అని, సమస్య శాశ్వత పరిష్కారం దిశగా పనులు చేపట్టడం జరుగుతుంది అని, భవిష్యత్తు లో వరద సమస్య మళ్ళీ పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకొని నాల విస్తరణ పనులు చేపడుతున్నాం అని,నాల విస్తరణ ఆర్ సి సి బాక్స్ డ్రైన్ నిర్మాణము వలన ప్రజలకు



ఎంతగానో ఉపశమనం కలుగుతుంది అని, ప్రజలకు సాంత్వన చేకూరుతుంది అని,పనులు పూర్తిచేయాలని అధికారులకు పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. పనుల విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడలని, వర్షకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజా అవసరాల దృష్ట్యా అసంపూర్తిగా మిగిలిపోయిన నాలా విస్తరణ నిర్మాణ పనులను చేపట్టడం జరిగినది అని,యుద్ధప్రాతిపదికన పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని,నాల నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుడదని,పనుల లో వేగం పెంచాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడలని త్వరితగతిన నాల విస్తరణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని అధికారులకు పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. నాలల విస్తరణ పై ఏవైనా ఇబ్బందులు ఎదురైతే తప్పకుండా పరిష్కరిస్తామని,తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయి అని ఏ చిన్న సమస్య ఎదురైన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని పిఏసి చైర్మన్ గాంధీ అధికారులకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు,స్థానిక కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## శక్తి గణపతి దేవాలయంలో ఘనంగా కుంకుమ పూజలు

జగిత్యాల టౌన్, ఆగస్టు 29,(ప్రజాజ్యోతి)

జగిత్యాల పట్టణంలోని స్థానిక ధరూర్ క్యాంపులో కొలువై ఉన్న శక్తి గణపతి దేవాలయంలో వినాయక ఉత్సవాల్లో భాగంగా, శుక్రవారం రోజున కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కూర్మాచలం సాయి వివరిస్తూ గణపతి



నవరాత్రుల్లో స్వామివారి వద్ద కుంకుమ పూజలు చేసుకుంటే సకల సంతోషాలు సంతోషాలు కలిగి పిల్లలకు విద్యాబుద్ధులు ప్రసాదిస్తాడు అనే నమ్మకంతో ఏ పూజ అయినా కానీ చేసే ముందు హిందూ సాంప్రదాయం ప్రకారం గణపతిని పూజించిన తర్వాతే ప్రతి ఒక్క పూజను నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా శుక్రవారం రోజున శ్రీ శక్త గణపతి ఆలయం నందు చేశా కుంకుమ పూజలు కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాతలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సిఎం సహాయ నిధి నిరుపేదల పాలిట వరం

### ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.

జగిత్యాల టౌన్,ఆగస్టు 29, (ప్రజాజ్యోతి)

జగిత్యాల పట్టణ పొన్నాల గార్డెన్స్ లో జగిత్యాల అర్బన్ మండలం జగిత్యాల పట్టణానికి చెందిన 64 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 16 లక్షల 82 వేల 200 రూపాయల విలువగల చెక్కులను ,89 మందికి కళ్యాణ లక్ష్మీ షాది ముభారక్



పథకం ద్వారా మంజూరైన 89 లక్షల రూపాయల విలువగల చెక్కులను,జగిత్యాల రూరల్ మండలానికి చెందిన 52 మందికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 16 లక్షల,43 మందికి కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా మంజూరైన 43 లక్షల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మధుసూదన్, ఎమ్మార్వో రామ్మోహన్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,మాజీ జడ్పీటీసీ లు ఎల్లారెడ్డి,పెండెం రాములు,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,సీనియర్ నాయకులు కొలుగురి దామోదర్ రావు, అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,సురేందర్ రావు, బాల ముకుందం,బాలే శంకర్,నక్కల రవీందర్ రెడ్డి,రౌతు గంగాధర్,గడ్డం నారాయణ రెడ్డి,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,మాజీ కౌన్సిలర్ లు, పట్టణ నాయకులు,యూత్ నాయకులు,మహిళలు,
రెవెన్యూ అధికారులు,
తదితరులు పాల్గొన్నారు.

## సూర్య దేవాలయంలో ఘనంగా కుంకుమ పూజలు

జగిత్యాల రూరల్, ఆగస్ట్29, ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణం లోని చింతకుంట సమీపం లో కొలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో 2025 ఆగస్ట్ 29 భాద్రపద మాసం శుక్ల పక్షం శుక్రవారం షష్టి పర్వదినం పురస్కరించుకొని మాతలచే అమ్మవారికి ప్రత్యేక



కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడిబియ్యంసమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించారు
ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ల రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, అర్చకుల,చిలుకముక్కు నాగరాజు, మహిళా సమతి సభ్యులు శ్రీనిజ, రజిత, మానస, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వాణి నగర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజలు

జగిత్యాల టౌన్, ఆగస్ట్ 29, ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణంలోని వాణి నగర్ ఆర్యవైశ్య సేవా సంఘం వారి ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో శుక్రవారం రోజున బాతలుచే ఘనంగా కుంకుమ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 200 మందికి పైగా మాతలు పాల్గొని కుంకుమ పూజలు నిర్వహించారు.కుంకుమ పూజల అనంతరం మాతలు మాట్లాడుతూ దేశంలోనే ప్రతి ఒక్కరూ



సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, అలాగే దేశ సరిహద్దులలో మనకొరకు తమ ప్రాణాలను లెక్కచేయకుండా అహర్నిశలు శ్రమిస్తూ పాటుపడుతున్న జవానుల కుటుంబాలు చక్కని ఆయు ఆరోగ్యాలతో ఉండాలని వారి పిల్లల భవిష్యత్తు చక్కగా ఉండాలని శుక్రవారం రోజున గణపతి వద్ద కుంకుమ పూజలు చేసుకుంటూ ఆ విగ్నేశ్వరుని వేడుకున్నాము అని తెలిపారు. అలాగే పంటను పండిస్తున్న రైతులకు వర్షాలు కురిసి చక్కరి దిగుబడి రావాలని ఆ గణపయ్యని వేడుకున్నారు. ఈ కార్యక్రమ అనంతరము విచ్చేసినటువంటి భక్తులకు మహా అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు మాటలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు ఓటముల్లోనూ వ్యక్తిత్వ వెలుగు, సనాతన స్ఫూర్తి

గొల్లపల్లి, ఆగస్టు 29, ప్రజా జ్యోతి

జీవితం గెలుపుఓటముల సమ్మేళనం మనసు వాటిని ఏ కోణంలో అర్థం చేసుకుంటుందో వాటిని ఏ విధంగా స్వీకరిస్తామోనే మన వ్యక్తిత్వాన్ని నిర్ణయిస్తుంది ఎదుటివ్యక్తిగెలుపుని అంగీకరించడానికి కారణాలు వెతికే మనసు, ఓటమిఆలోచనలోమునిగిపోతుందిఎదుటివ్యక్తి ఓటమిని అంగీకరించడానికి కారణాలు వెతికే మనసు విజయం వైపు అడుగులు వేస్తుంది. ఇది సాధారణ వాక్యం కాదు, లోతైన సత్యం వ్యక్తిత్వం ఎక్కడ ఉందో తెలుసుకోవడానికి ఇదే ఒక ప్రమాణం.
ప్రస్తుత గ్లోబలైజేషన్ యుగంలో యువతకు ఇది అత్యంత అవసరం నేటి కాలంలో బాహ్య ప్రభావాలు, మాయాజాలాలు, భోగభాగ్యాల వలలు యువత ఆలోచనలను మలుపు తిప్పి, నిజమైన విలువలను దూరం చేస్తున్నాయి. కానీ గెలుపు కేవలం పదవి గెలవడం, డబ్బు సంపాదించడం, పేరు ప్రతిష్టలు పొందడమే కాదు. నిజమైన విజయం అంటే విలువలతో బ్రతకడం, ఓటమిని పాఠంగా మలచుకోవడం, సనాతన ధర్మాన్ని అనుసరించడం.
భగవద్గీతలోని శ్రీకృష్ణుడి ఉపదేశం ఇలా మన కర్మను చేయడం మన బాధ్యత, ఫలితాన్ని స్వీకరించడం మన విజయం. గెలిచినవాడిని అసూయతో చూడకూడదు, ఓడినవాడిని హేళన చేయకూడదు. సత్యాన్ని నిలబెట్టేవాడు మాత్రమే అసలైన విజయం సాధిస్తాడు ఇదే సనాతన స్ఫూర్తి
యువత ఈ పాఠాన్ని లోనికి తీసుకోవాలి. టెక్నాలజీ, సైన్స్ నేర్చుకోవడం సరే, కానీ మన సాంప్రదాయాన్ని



మర్చిపోకూడదు. మన పండుగలు, వ్రతాలు, కుటుంబ బంధాలు, ధార్మిక విలువలు ఇవే మన నిజమైన శక్తి ప్రపంచానికి వెలుగు చూపిన భారతీయ సంస్కృతిని మనమే గౌరవించాలి. అప్పుడు మాత్రమే మన గెలుపు నిజమైనది అవుతుంది.యువతకు ఓటమి అంటే పతనం కాదు, అది ఒక పాఠం గెలుపు అంటే అహంకారం కాదు అది బాధ్యత. వ్యక్తిత్వం ఈ రెండు కోణాలను అర్థం చేసుకున్నప్పుడు మాత్రమే భవిష్యత్తు దృఢమవుతుంది. సనాతన ధర్మం ఇచ్చే శాశ్వత బోధ "ప్రపంచాన్ని గెలుచుకోవాలంటే, ముందుగా మన మనసును గెలవాలి." గెలుపు ఓటముల్లోనూ వ్యక్తిత్వాన్ని కాపాడుతూ, సంస్కృతిని నిలబెట్టుకోవడమే నేటి గ్లోబలైజేషన్ యుగంలో నిజమైన విజయ గాథ.
అనంతుల భూమయ్య
సామాజిక కార్యకర్త, విశ్లేషకుడు

## ఆగస్టు 30 లోపు డ్రాఫ్ట్ ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల పై అభ్యంతరాలు అందించాలి

### పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), ఆగస్టు-29:

సెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గ్రామ పంచాయతీ ఓటర్ లిస్ట్, పోలింగ్ కేంద్రాల లిస్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితా అప్ డేట్ చేయడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని 263 గ్రామ పంచాయతీల పరిధిలోని 2432 వార్డులలో 4,04,209 ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ఆగస్టు 28న విడుదల చేయడం జరిగిందని అన్నారు.జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ వారిగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితా తయారు చేశామని, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు ఈ జాబితా పరిశీలించి ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 30 లోపు తెలియజేయాలని , ఆగస్టు 31 లోపు వచ్చిన



అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబర్ 2న తుది ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందని అన్నారు.ప్రతి మండలం పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు 2432 డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితా ఎంపీడీవో ఆగస్టు 28న తయారు చేశారని, వీటిపై అభ్యంతరాలను ఆగస్టు 30 లోపు ఎంపిడిఓ కార్యాలయంలోఅందించాలని అన్నారు. సెప్టెంబర్ 2న తుది పోలింగ్ కేంద్రాల జాబితా తయారు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టెక్స్టైల్ పార్క్ కార్మికుల సమ్మె 11వ రోజుకు చేరింది

### రెండు రోజుల్లో యజమానులు చర్చలు జరిపి కూలీ పెంచాలి
### పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్

తంగళ్ళపల్లి ఆగస్టు 29: (ప్రజా జ్యోతి)

తంగళ్ళపల్లి మండలం టెక్స్టైల్ పార్కులో ప్రభుత్వ ఆర్డర్ వస్త్రాల ఉత్పత్తి కొనసాగుతున్నా, కార్మికులకు సరైన వేతనం అందకపోవడంతో సమ్మె తీవ్రరూపం దాల్చింది.ప్రభుత్వ ఆర్డర్ వస్త్రానికి మీటర్కు యజమానులు రూ.20 లాభం పొందుతున్నప్పటికీ, కార్మికుల కూలీ పెంపుపై ముందుకు రాకపోవడం శ్రమ దోపిడీ అని పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్ తీవ్రంగా విమర్శించారు.
ప్రస్తుతం సిరిసిల్లలో ప్రభుత్వ వస్త్ర ల కార్మికులు పొందుతున్న వేతనానికి సగం వేతనం కూడా టెక్స్టైల్ పార్క్ కార్మికులకు రాకపోవడం అన్యాయమని ఆయన పేర్కొన్నారు.
ప్రభుత్వ ఆర్డర్ వస్త్రాలపై పని చేసే ప్రతి కార్మికుడికి రోజుకు కనీసం రూ.1000 వేతనం వచ్చేలా కూలీ పెంచాలని డిమాండ్ చేయడం జరిగిందని రమేష్ తెలిపారు.
ఈ నిరసన ర్యాలీలో టెక్స్టైల్ పార్క్ వర్కర్స్



చేస్తు,యజమానులు రెండు రోజుల్లో చర్చలు జరిపి కూలి పెంచే నిర్ణయం తీసుకోవాలి, లేకుంటే సమ్మె కొనసాగిస్తామని తీర్మానం యూనియన్ అధ్యక్షులు కూచన శంకర్, జెల్ల సదానందం, కిషన్, శ్రీకాంత్, సంపత్, శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుని పర్యటన విజయవంతం చేయండి

చొప్పదండి, ఆగస్టు 29(ప్రజా జ్యోతి):

సెప్టెంబర్ మూడవ తేదీ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు కరీంనగర్ పర్యటిస్తున్న సందర్భంగా



చొప్పదండి కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చొప్పదండి రూరల్ మండలం బిజెపి పార్టీ ఇన్చార్జి మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ,సర్పంచ్, వార్డ్ మెంబర్, సింగిల్ విండో డైరెక్టర్, చైర్మన్ వరకు ప్రతి స్థాయిలో బీజేపీ కార్యకర్తలు విజయం సాధించి ప్రాతినిధ్యం వహించాలని ప్రజలకు నరేంద్ర మోడీ పథకాలు, ప్రభుత్వ కార్యక్రమాలు చేరవేయడంలో ముందుండాలని ఇందుకు తగ్గ విధంగా సమయత్తం కావాలని కోరారు.బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పట్ల ప్రజలు ఆగ్రహం గా ఉన్నారని ,స్థానిక ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ సింహభాగం జడ్పిచైర్మన్లు , ఎంపీపీలను గెలుచుకోబోతున్నదని ఆయన జోష్యం చెప్పారు. చొప్పదండిలో గతంలో స్థానిక ఎన్నికలలో మంచి ఫలితాలు సాధించడమే కాకుండా కార్యకర్తలు ప్రజలకు అనేక పనుల్లో చేదోడు వాదోడుగా ఉన్నారని, ఇదే స్ఫూర్తిని ప్రతి కార్యకర్త కొనసాగించి మండల పరిషత్ జిల్లా పరిషత్ సర్పంచి స్థానాలని కైవసంచేసుకోవాలని సూచించారు.
కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎంపీటీసీ ఫోరం మండల మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, దేశాయిపేట సర్పంచ్ గుంట రవి, జిల్లా కౌన్సిల్ సభ్యులు గొల్లగట్టయ్య, స్థానిక సంస్థల మండల కన్వీనర్ మాజీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి భూమిరెడ్డి, మొగిలి సారయ్య, మావురం సుదర్శన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ విలాసగరం అంజయ్య, గన్ను నరసింహారెడ్డి, తాటికొండ కుమార్, జక్కుల శంకర్, అంజయ్య, గుండె వెంకటేష్,ఎడ్ల సురేష్, యముండ్ల రవి, శేఖర్, సింగసాని కనకయ్య, గొల్లపల్లి మునీందర్, దామెర మధుసూదన్ రెడ్డి, ఏనుగు దామోదర్ రెడ్డి, కుక్కల అంజయ్య, గుంట ఐలయ్య , కొమ్ము రమేష్, మడ్డి పరశురాములు, గంగారెడ్డి , తమ్మడి రాజు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి పొన్నం సత్తయ్య వర్ధంతి సందర్భంగా నివాళులు

తంగళ్ళపల్లి ఆగస్టు 29: ( ప్రజా జ్యోతి)

బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి పొన్నం సత్తయ్య వర్ధంతి సందర్భంగా తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్ నివాళులు అర్పించారు. వీరి వెంట ఎఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, డైరెక్టర్ లు ఆరేపల్లి బాలు, పొన్నాల పరుశురాం,కాంగ్రెస్ యూత్ నాయకులు చుక్క రాజశేఖర్, గుగ్గిళ్ల భరత్ గౌడ్, ఎగుర్ల ప్రశాంత్, గడ్డం మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



## తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయుల సన్మానం

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)

తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా స్థానిక పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ మిట్టపల్లి లక్ష్మీనారాయణ,



ఏ.వో. పద్మావతి, ఇంచార్జ్ స్వామి పాల్గొని ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ఈ కార్యక్రమంలో పాల్గొని దినోత్సవాల ప్రాముఖ్యతను వివరించారు.

## ఎల్లారెడ్డిపేటలో ఓటర్ లిస్ట్ పరిశీలన

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)

ఎల్లారెడ్డిపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో ఓటర్ లిస్ట్ పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు



కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎడ్ల సందీప్, సింగిల్ విండో డైరెక్టర్ నెవూరి వెంకట నరసింహారెడ్డి పాల్గొన్నారు.
అలాగే నాయకులు పందిర్ల పరుశరామ్ గౌడ్, బాద రమేష్, గుండాడి వెంకట్ రెడ్డి, బొల్లు భూమయ్య తదితరులు హాజరయ్యారు

## ఘనంగా కుంకుమ పూజలు

చొప్పదండి, ఆగస్టు 29(ప్రజా జ్యోతి):

చొప్పదండి వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం లో గణపతి మండపం



వద్ద మండల ఆర్యవైశ్య సంఘాల సమాఖ్య ,గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘాల సమాఖ్య, గణేష్ ఉత్సవ కమిటీ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## చొప్పదండి జెడ్ పి హెచ్ ఎస్ లో క్రీడా దుస్తుల పంపిణీ



చొప్పదండి, ఆగస్టు 29(ప్రజా జ్యోతి):

జాతీయ క్రీడా దినోత్సవాన్నిపురస్కరించుకొని చొప్పదండి జడ్పీహెచ్ఎస్ లో విద్యార్థులకు శుక్రవారం క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. భూపాలపట్నం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు తుమ్మనపల్లి శ్రీవిద్య సహకారంతో జాతీయ రాష్ట్ర స్థాయిలో రాణించిన విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేసినట్లు హెచ్ఎం వైద్యుల రాజిరెడ్డి తెలిపారు. దుస్తులు పంపిణీ చేసిన శ్రీవిద్య, విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ ఇస్తున్న పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కోమురోజు కృష్ణ ను ఈ సందర్భంగా హెచ్ఎం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# సేవా స్ఫూర్తి చాటిన కర్నాటి అప్పిరెడ్డి

## భారీ వర్షంలో మూడు గంటల కష్టం తో రోడ్డు ప్రయాణికులకు ఊరట కల్లూరు మున్సిపాలిటీ ప్రజల మనసులు గెలుచుకున్న కర్నాటి అప్పిరెడ్డి

కల్లూరు ఆగస్టు 29 ప్రజా జ్యోతి: కల్లూరు మున్సిపాలిటీ లో ఖాన్ ఖాన్ పేట కర్నాటి అప్పిరెడ్డి రెడ్డి మెడికల్స్ అధినేత కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో, చుట్టుపక్క ప్రాంతాల్లో అప్పిరెడ్డి తెలియని వ్యక్తి లేరు అంటే అతిశయోక్తి కాదు. వైద్య రంగంలో పేదలకు, ఆపదలో వున్నవారికి ఉచిత మందులు అందించడం ఆయన జీవితంలో ఓ సాధారణ విషయం. డబ్బు సంపాదించడమే కాదు %-% మనిషిగా ఉండటమే ముఖ్యం అనే గుణాన్ని ఆయన జీవితం రుజువు చేస్తుంది. ఇటీవల తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. గురువారం తెల్లవారుజాము నుండి కల్లూరు పరిధిలోనూ వర్షం బీభత్సం సృష్టించింది. ఖాన్ ఖాన్ పేట గ్రామం నాగార్జునసాగర్ కెనాల్ బ్రిడ్జిపై మట్టి, ప్లాస్టిక్ బాటిల్స్, లిక్కర్ బాటిల్స్ తో పెద్ద ఎత్తున చెత్త పేరుకుపోయి బ్రిడ్జి మీద నీరు పోయే రంధ్రాలు పూడిపోయాయి. దాంతో నీరు నిలిచిపోయి ద్విచక్రవాహనాలు, సైకిళ్లు, చిన్న వాహనాల్లో ప్రయాణించే వారికి, పాదచారులకు ప్రమాదకరంగా మారింది. ఈ సమస్యను గమనించిన అప్పిరెడ్డి అందరిలా నాకెందుకులే అని అక్కడ నుండి వెళ్లిపోలేదు , ఎవరో వచ్చి చేస్తారు. అధికారులు వస్తారు అని




ఆలోచించకుండా తాను ఒక యువకుడిలా మూడు గంటల పాటు భారీ వర్షంలో శ్రమించి బ్రిడ్జిపై పేరుకుపోయిన మట్టి, పిచ్చిమొక్కలు, ప్లాస్టిక్ వ్యర్థాలను స్వయంగా తొలగించారు. దాదాపు మూడు రంధ్రాలను శుభ్రం చేయడంతో వరదనీరు కింద కాల్వలోకి సాఫీగా వెళ్లిపోయింది. ఈ సేవా కార్యక్రమంలో మోజేష్ పాస్టర్ కూడా ఆయనతో కలసి పని చేశారు.కానీ అప్పిరెడ్డి మాత్రం 'ఎవరు చేస్తారో చూద్దాం' అనే ధోరణి కాకుండా మన వంతు మనమే చేస్తే పనవుతుందని అనే స్ఫూర్తి చూపారు. ప్రజల ఇబ్బందిని దృష్టిలో పెట్టుకుని తనకు సంబంధం లేని ప్రాంతం అయినప్పటికీ, స్వప్రయోజనం లేకుండా సహాయం చేయడం అరుదైన విషయం. రూపాయి లాభం కోసం కాదు %-% సమాజ సేవే ముఖ్యమని అప్పిరెడ్డి నిరూపించారు. వైద్యరంగంలోనే కాకుండా ప్రజల సమస్యలను గమనించి పరిష్కరించడంలో చూపిన దృక్పథం అందరికీ స్ఫూర్తిదాయకం. ఎవరో చేస్తారు" అని వేచి ఉండకుండా %-% మనమే ఎందుకు చేయకూడదు అనే ఆలోచన ప్రతి ఒక్కరికీ రావాలి.



ఎటువంటి ఆశ లేకుండా నిజమైన సేవ చాటిన అప్పిరెడ్డి కి కల్లూరు మున్సిపాలిటీ ప్రజలు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నారు. సమస్యలు పరిష్కరించడంలో సంబంధిత వ్యక్తులు, వ్యవస్థ వెనకబడిన సందర్భంలో, ఒక సామాన్యుడు కూడా అప్పిరెడ్డి లాంటి దృక్పథంతో దేశానికి, గ్రామానికి మేలు చేస్తే మనమే కాక మన దేశం కూడా ప్రపంచంలో ప్రథమ స్థానంలో నిలుస్తుంది అనుటలో ఎటువంటి సందేహం లేదు . ఈ కార్యక్రమంలో బాలాజీ ఆగ్రో ఏజెన్సీ అధినేత సత్తిరెడ్డి, స్థానికంగా నివసిస్తున్న గోపాళం నాగరాజు, హనుమంతరావు, కొండా, కోటమ్మ తమవంతు సహాయ సహకారాలు అందించారు.

## త్రివేణిలో జాతీయ క్రీడా దినోత్సవం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక భారత మేటి హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ధ్యాన్ చంద్ చిత్రపటానికి




పాఠశాల ప్రిన్సిపల్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడల్లో కూడా తమ ప్రతిభను చాటి పాఠశాలకు దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.పాఠశాల ప్రిన్సిపాల్ పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యా విషయాలతో పాటుగా క్రీడలు పట్ల కూడా అభిరుచి కలిగించే కార్యక్రమాలను మరిన్ని చేపట్టి వారిని సర్వతో అభివృద్ధిగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిఆర్ఓ మురళీకృష్ణ వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిమజ్జన ఘాట్ ను పరిశీలించిన మట్టా

సత్తుపల్లి ఆగస్టు29(ప్రజా జ్యోతి)
గణపతి నవరాత్రుల సందర్భంగా నిమజ్జన ఏర్పాటును రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ బేతుపల్లి చెరువును శుక్రవారం



పరిశీలించారు. ప్రజల సౌకర్యార్థం కోసం,నిమజ్జనం ప్రశాంతంగా జరిగేందుకు ముందస్తుగా చెరువును,అలుగును క్షుణ్ణంగా పరిశీలించారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఉండేందుకు, ప్రశాంతంగా నిమజ్జనం జరుపుకునేందుకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండాలని,అధికారులకు ఆదేశించారు. నిమజ్జనం చేసే గణేష్ భక్తులు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ప్రశాంతంగా నిమజ్జనం జరుపుకోవాలని అన్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు శివవేణు, దొడ్డా శ్రీనివాసరావు,అప్పారావు,సాయిలు,జయరాజు, సుభాని, శ్రీను,గ్రామస్తులు ఉన్నారు.

## త్రివేణి లో గిడుగు రామమూర్తి పంతులు జయంతి ఉత్సవం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక తెలుగు భాష వ్యవహారిక రూపాన్ని సంతరించుకోవడం కోసం తన జీవితాన్ని అర్పించిన వ్యవహారిక భాష ఉద్యమ స్ఫూర్తి గిడుగు రామమూర్తి పంతులు గారి



జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో వ్యవహారిక భాషా దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ వ్యవహారిక భాష ఉద్యమం కారణంగానే తెలుగు భాష యొక్క విస్తరణ పెరిగిందని విద్యార్థులకు తెలుగు భాష పట్ల మక్కువ సులభంగా నేర్చుకోగలిగిన స్థాయి అందాయని అందుకు కృషి చేసిన మహానుభావులకు నివాళులర్పించారు. పాఠశాల ప్రిన్సిపల్ పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తెలుగు భాష పట్ల ప్రేమ గౌరవం కలిగి ఉండాలని ఎన్ని ఇతర భాషలు నేర్చుకున్న మాతృభాష యొక్క స్థాయి ఎన్నడు తగ్గదని మాతృభాషలో ప్రావీణ్యం లేని వారికి ఇతర భాషల పట్ల పాండిత్యం అవ్వదని అన్నారు.ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో మహమ్మద్ ఆసాద్ హజ్జీ ఔదార్యం

భద్రాచలం టౌన్, ఆగష్టు 29(ప్రజాజ్యోతి)
భద్రాచలం పట్టణం మరోసారి మతసౌహార్దానికి నిదర్శనంగా నిలిచింది. గోదావరి నది ఒడ్డున ఉన్న ఈ భద్రాచల పట్టణం భక్త రామదాసు గుడి కట్టిన కాలం నుండి భక్తి ,మానవత్వానికి ప్రసిద్ధి చెందింది. స్థానిక నివాసి అయిన మొహమ్మద్ ఆసాద్ హజ్జీ శు



క్రవారం భద్రాద్రి కా మహారాజ్ కమిటీ ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించి గణేష్ చతుర్థి వేడుకలలో పాల్గొన్నారు. వినాయకుడిని దర్శించుకున్న అనంతరం ఆయన పూజా కార్యక్రమాలలో పాల్గొని రూ.5,116 విరాళంగా ఇచ్చి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ సంఘటన ద్వారా ఆసాద్ హజ్జీ హిందూ-ముస్లిం సోదరభావాన్ని మరింత పటిష్టం చేశారు. ఈ సందర్భంగా మండపంలో ఉన్న ప్రజలు "హిందూ-ముస్లిం భాయ్ భాయ్" అని నినాదాలు చేశారు, ఇది మత సామరస్యానికి ప్రతీకగా నిలిచింది. మతాల మధ్య విభేదాల కంటే మానవత్వమే గొప్పదని ఆయన తన చర్య ద్వారా చాటి చెప్పారు. ఈ సంఘటన మతపరమైన ఆచారాలను గౌరవించడం, ఇతరుల పండుగలలో భాగస్వామ్యం కావడం సమాజంలో స్నేహపూర్వక వాతావరణాన్ని ప్రోత్సహిస్తుందని మరోసారి నిరూపించింది. భద్రాద్రి కా మహారాజ్ కమిటీ సభ్యులు ఆసాద్ హజ్జీని శాలువాతో సత్కరించి గౌరవించారు. ఈ ఘటన కేవలం భద్రాచలానికి మాత్రమే కాకుండా యావత్ దేశానికి ఒక ఆదర్శంగా నిలవాలని పలువురు ప్రముఖులు అభిప్రాయపడ్డారు. ఇది ఐకమత్యమే భారతీయ సంస్కృతి అనే సత్యాన్ని ఆచరణలో చూపించిందని వారు పేర్కొన్నారు.

## ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించాలి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ

### స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రశాంతంగా జరిగేలా రాజకీయ



పార్టీలు సహకరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి. శ్రీజ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలకు వార్డుల వారిగా డ్రాఫ్ట్ ఫోటో ఎలక్టోరోల్ గ్రామ పంచాయతీ, మండల పరిషత్ కార్యాలయాల్లో ఈ నెల 28 న ప్రదర్శించామన్నారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై కార్యాచరణ చేశామన్నారు. అసెంబ్లీ ఓటర్లను వార్డుల వారిగా గ్రామ పంచాయతీ ఎలక్టోరోల్ పై తిరిగి కూర్పుకు సంబంధించి అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30 లోగా సంబంధిత ఎంపిడివో కు సమర్పించాలన్నారు.ఇట్టి అభ్యంతరాలను ఈ నెల 31 న పరిష్కరించి, సెప్టెంబర్ 2 న వార్డుల వారిగా గ్రామ పంచాయతీ తుది ఫోటో ఎలక్టోరల్ రోల్స్ పబ్లికేషన్ చేయనున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు.జిల్లాలో 571 గ్రామ పంచాయతీలకు గాను 5 వేల 214 వార్డులు ఉన్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. 8 లక్షల 2 వేల 690 ఓటర్లకు 5 వేల 214 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేశామన్నారు. ఈ నెల 30 న మండల స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, జెడ్పి డిప్యూటీ సిఇఓ నాగపద్మజ, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధులు స్వర్ణ సుబ్బారావు, పసుమర్తి శ్రీనివాస్,బహుజన సమాజ్ పార్టీ నుండి మిట్టపల్లి కిషోర్, బిజెపి నుండి జి. విద్యాసాగర్ రావు, వై. రాఘవ రావు, సిపిఐ ఎం నుండి బండి రావెలు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి ఏ. గోపాల్ రావు, ఎస్. రాజయ్య, భారత రాష్ట్ర సమితి నుండి బి. తిరుమల రావు,బెల్లం వేణుగోపాల్, బంక మల్లయ్య, తెలుగుదేశం పార్టీ నుండి కె. కరుణాకర్, ఎం. లహరి,సీపీఐ నుండి ఎం. శ్రీనివాసరావు,ఎస్. నరసింహ రావు, సిపిఐ ఎంఎల్ ప్రతినిధి ఝాన్సీ లక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి లో తుమ్మల యుగంధర్ పర్యటన

నేలకొండపల్లి ప్రజా జ్యోతి
నేలకొండపల్లి మండలంలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ



మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ పర్యటించారు. నేలకొండపల్లి మండల యువత ఘన స్వాగతం పలికారు. నేలకొండపల్లి మండల యువజన నాయకులు కొమ్మూరి నరేష్ శాలువా కప్పి స్వాగతం పలికారు అనంతం ఈ మధ్య కాలంలో నూతనంగా ప్రారంభించిన రుచి చికెన్ సెంటర్ షాపు నీ సందర్శించారు అనంతరం " శ్రీకర్ గార్డెన్స్ లో జరిగే పంక్షన్ హాల్ లో చెన్నరం గ్రామం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మంకెన వెంకటేశ్వరరావు కుమారుడు మంకెన అజెయ్ భాను,పూజిత పుత్రుడు బారసాల నామకరణ వేడుకలో పాల్గొన్నారు బాబు నీ ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కొమ్మూరి నరేష్, సైదరావు ,ప్రసాద్, వీరు, భైంసా జగదీష్ కోమ్మినేని విజయ,గోగినేని సతీష్ ,నరసింహారావు కడియల నరేష్,పణి, ప్రసాద్,వెంకటేష్ యూత్ నాయకులు పాల్గొన్నారు.

## సమస్యలలో తిమ్మిరిగూడెం

చర్ల, ఆగష్టు 29:(ప్రజా జ్యోతి ):
చర్ల మండలంలో శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో తిమ్మిరి గూడెం గ్రామం లో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



గిరిజనులు తమ సమస్యలు తమకు తెలిపారన్నారు గ్రామంలో అంతర్గత రోడ్లు బురదమయంగా మారి నడిచే పరిస్థితి లేక ఆదివాసీలు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు .ఓట్ల కోసం మాత్రమే వాడుకుని తర్వాత వారి గురించి పట్టించుకోవడం లేదన్నారు వెంటనే ఆదివాసీ గ్రామాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో శానిటేషన్ పడకేసిందన్నారు బ్లిచింగ్ పౌడర్ చల్లే పరిస్థితి కూడా లేకపోవడం వల్ల విష జ్వరాలు విజృంభించాయని,ప్రజలంతా ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే ఏజెన్సీ హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బందెల చంటి, శ్యామల చంద్రం, ముత్తయ్య, జోగయ్య,రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడా సౌకర్యాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ



రాణించి భవిష్యత్తులో మరింత మంచి నైపుణ్యాన్ని కనబర్చి జిల్లాకు గుర్తింపు తీసుకురావాలని, ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. సర్దార్ పటేల్ స్టేడియంలో భారతదేశ కీర్తిని ప్రపంచానికి చాటిన హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులను కలెక్టర్ సన్మానించి,జ్ఞాపికలు అందించారు. వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. మేజర్ ధ్యాన్‌చంద్ దేశానికి చేసిన సేవలు, ఆయన గొప్పతనాన్ని,క్రీడల ప్రాముఖ్యతను వివరిస్తూ,విద్యార్థులు క్రీడల్లో అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో రాణించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ క్రీడల పోటీల వలన ఆరోగ్యం,ఉల్లాసం,సాంఘిక సౌభ్రాతృత్వం పెరిగి శారీరక,మానసిక పనితీరు మరింత మెరుగవుతుందని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు తప్పనిసరిగా క్రీడలకు ప్రత్యేక సమయం కేటాయించాలని, క్రీడలు ఆడటం వల్ల మనకు ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు.

గ్రామీణా ప్రాంతాల్లో ఉండే విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం అధికంగా ఉంటుందని,ఉపాధ్యాయులు విద్యార్థులను క్రీడల్లో ఉన్నతంగా తీర్చిదిద్దాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిభావంతులైన క్రీడాకారులకు ప్రోత్సహిస్తుందన్నారు. విద్యార్థి దశ నుంచే చదువుతో పాటు క్రీడల్లో రాణించడం ద్వారా ఆత్మవిశ్వాసం,ధైర్యం వంటి లక్షణాలు విద్యార్థులలో అలవాడతాయని అన్నారు. క్రీడలలో ఎంపిక అవడం వలన విద్య, ఉద్యోగ ఉపాధి లో మరింత మెరుగైన అవకాశాలు లభిస్తాయని తెలిపారు.భారత దిగ్గజం హాకీ ఆటగాడు దేశానికి, క్రీడా రంగానికి ధ్యాన్‌చంద్ చేసిన సేవలు మరువలేనివని కలెక్టర్ కొనియాడారు.భారతదేశానికి క్రీడల్లో కీర్తి సంపాదించి పెట్టిన క్రీడా దిగ్గజం ధ్యాన్‌చంద్ పుట్టిన రోజును జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపడం అభినందనీయమన్నారు.యువతకు క్రీడా స్ఫూర్తినిచ్చేందుకు ప్రతిభను చూపి రాష్ట్ర స్థాయి క్రీడల్లో చేరేవారని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోనే యువతకు అందుబాటులో స్టేడియాల సమర్థ వినియోగం,అధునాతన పరికరాలు, కోచ్‌లకు మంచి ప్రమాణాలతో శిక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం,మంత్రుల సహకారంతో క్రీడాకారులను ప్రోత్సహించడానికి భవిష్యత్తు అవసరాలను దష్టిలో ఉంచుకొని స్టేడియంలో మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా బ్యాడ్మింటన్




ఇన్ డోర్ స్టేడియంలో యునెక్స్ సన్ రైజ్ 11వ తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ బాలబాలికల బాట్మ్ మెంట్ చాంపియన్ షిఫ్ పోటీలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లాంఛనంగా ప్రారంభించారు.
ముందుగా శుక్రవారం ఉదయం 3కె రన్ ను సర్దార్ పటేల్ స్టేడియం వద్ద ఆదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి, 3కె రన్ లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఇల్లెందు క్రాస్ రోడ్, జిల్లా కోర్టు, ఇందిరనగర్ సెంటర్ నుండి జెడ్పి సెంటర్ మీదుగా రన్ ర్యాలీ సాగింది.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, అధికారులు, కోచ్ లు,క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణపతి కుంకుమ పూజలు

టేకులపల్లి,ఆగష్టు29, ప్రజాజ్యోతి:
టేకులపల్లి క్రాఎస్ రోడు యూత్ గణేష్ కమిటీ ఆధ్వర్యంలో



ఏర్పాటుచేసిన వినాయక మండపంలో మహిళా మణులచే ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు. గణేష్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిఏట గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి వివిధ రకాల పూజా కార్యక్రమాలను నిర్వహించి ప్రాణికోటి సుభిక్షంగా ఉండాలని వానలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మహిళా మణులు కుంకుమ పూజలు నిర్వహించి, గణనాథుడి ఆశీర్వాదం తీసుకొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గణేష్ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



# నిబంధనలకు నీళ్లు!?

## పూర్తిస్థాయి అనుమతులు లేకుండా లేఅవుట్ల నిర్మాణం!

- ఇరిగేషన్ అనుమతి లేకుండానే విచ్చలవిడిగా నిర్మాణాలు
- కేవలం హెచ్ఎండీఏ అనుమతితో వెలుస్తున్న లేఅవుట్లు
- కొండకల్ గ్రామంలో లహరి "అమేయ" లేఅవుట్ వివాదం
- చెరువుకు అనుకుని ఉన్న భూమిలో వెలుస్తున్న ప్రాజెక్టులు
- అనుమతి లేకపోయినా మౌనంగా ఇరిగేషన్ అధికారులు!
- హైడ్రా చర్యలు తీసుకుంటున్న వెలుస్తున్న వెంచర్లు!!



**ఓ వైపు హైడ్రా చర్యలు తీసుకుంటున్నా అక్రమ నిర్మాణాలు చేపట్టడం ఆగడం లేదు. హైద్రరాబాద్ పరిసర ప్రాంతాల్లో రోజురోజుకి వెంచర్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. కేవలం కొందరు అధికారుల అండదండలతో హెచ్ఎండీఏ నుండి అనుమతి పత్రాన్ని తెచ్చుకొని ఇష్టారీతిన లేఅవుట్ లను ప్రారంభిస్తు న్నారు. హెచ్ఎండీఏ అనుమ తితోపాటు ఇరిగేషన్ శాఖ అనుమతులు కూడా తప్పనిస రని తెలిసినా అవేమి పట్టించు కోకుండా విచ్చల విడిగా నిర్మాణాలు చేపట్టుతున్నారు.**

హైదరాబాద్(ప్రజాజ్యోతి): శంకర్పల్లి మండలంలోని కొండకల్ గ్రామంలో లహరి ఇన్ఫ్రాస్ట్రక్చర్ సంస్థ చేపట్టిన "లహరి అమేయ" లేఅవుట్ ప్రాజెక్టుపై సందేహాలు ముదురుతున్నాయి. సర్వే నంబరు 474/1లో అభివృద్ధి జరుగుతున్న ఈ ప్రాజెక్టుకు హెచ్ఎండీఏ ఆమోదం, రెరా నమోదు ఉన్నప్పటికీ, చెరువు పరిసర నియమాలు, ఇరిగేషన్ శాఖ అనుమతి లేమి వంటి అంశాలు బయటపడినా సంబంధిత అధికారులు స్పందించకపోవడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. ప్రాజెక్టు భూమి స్థానిక చెరువుకు అనుకుని ఉంది. మొత్తం భూమిలో దాదాపు 20% చెరువు పరిరక్షణ మండలిలోకి వస్తుందని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ ప్రాంతంలో కొత్త నిర్మాణాలు జరగకూడదని స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నాయి.

నిబంధనల ప్రకారం చెరువులు, సాగు కాలువలకు ఆనుకుని ఉన్న భూములపై లేఅవుట్ అభివృద్ధి చేయాలంటే ఇరిగేషన్ శాఖ నుంచి అనుమతి తప్పనిసరి. అయితే ఈ ప్రాజెక్టు ఇంకా ఆ అనుమతి పొందలేదు. ఇరిగేషన్ శాఖ అనుమతి లేకుండానే హెచ్ఎండీఏ లేఅవుట్ ఆమోదం ఇవ్వడం చర్చనీయాంశమైంది. పత్రాలు సరిగా పరిశీలించకుండానే ఆమోదం ఇచ్చారా? లేక ఒత్తిడి వల్ల క్లియర్ అయిందా? అన్న ప్రశ్నలు లేవుతున్నాయి. స్థానికులు పలుమార్లు సమస్యను ప్రస్తావించినప్పటికీ ఇరిగేషన్ శాఖ, హెచ్ఎండీఏ అధికారులు ఇప్పటివరకు స్పష్టమైన వివరణ ఇవ్వకపో వడం ఆందోళన కలిగిస్తోంది. ఈ మౌనం ప్రాజెక్టుపై మరింత అనుమానాలను రేకెత్తిస్తోంది. "అనుమతులు సరిగా లేని ప్రాజెక్టులపై కఠిన చర్యలు తప్పవు" అని ఇటీవల హైడ్రా ప్రకటించింది. చెరువులు, జలాశయాల పరిరక్షణ హైడ్రా బాధ్యతల్లో భాగమే కావడంతో, లహరి అమేయ ప్రాజెక్టు కూడా పరిశీలనలోకి వచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు.

## ఫిర్యాదు చేస్తే పనులు ఆపుతారా...

### విచారించరా...! ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి... కార్యదర్శి బ్రేక్. న్యాయం చేయాలంటూ వేడుకుంటున్న నిరుపేద దంపతులు

మల్లాపూర్ ఆగస్టు 29,(ప్రజాజ్యోతి): ఫిర్యాదు చేస్తే పనులు ఆపుతారా... కనీసం విచారించ రా...! సొంతింటి కల సహకారం



కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని ఆర్థిక చేయూతను అందిస్తే ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి కార్యదర్శి బ్రేక్ వేసిన సంఘటన మల్లాపూర్ మండలంలో చోటుచేసుకుంది. బాధితులు న్యాయం చెయ్యాలంటూ వేడుకుంటున్న నిరుపేద కుటుంబ దంపతుల



ఆవేదన కంటతడి పెడుతుంది... వివరాల్లోకి వెళితే మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామానికి చెందిన ఓదెల సరోజన భర్త గజానంద్ నిరుపేద దంపతులు కాగా అతని ఇల్లు శిథిలావస్థలో ఉండి కూలిపోగా అతనికి గృహజ్యోతి పథకం ద్వార ప్రభుత్వం ఇల్లు మంజూరు చేయగా సదరు వ్యక్తి గ్రామపంచాయతీ అనుమతి, ఫోటో క్యాప్చర్ కోసం వెళ్ళగా అట్టి స్థలంపై తమకు ఫిర్యాదు ఉందని, వివాదం పరిష్కారమయ్యేంతవరకు తాను ఫోటో తీయనని కార్యదర్శి తెలిపారని, ఏ వ్యక్తి ఫిర్యాదు'చేసారో అట్టి ఫిర్యాదు పత్రం చూపించమని అడుగగా సదరు కార్యదర్శి ఫిర్యాదు పత్రం చూపించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నా స్వంత స్థలం లో ప్రభుత్వ మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు కట్టుకోలేని దుస్థితి నెలకొన్నదని అధికారుల పనితీరుపై దంపతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో విచారించి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## సుప్రీం జడ్జిలుగా జస్టిస్ అరాధే, జస్టిస్ పంచోలీలు

మొదటిపేజీ తరువాయి..

వ్యక్తం చేశారు. భారత హైకోర్టు జడ్జీల సీనియారిటీ-జాబితాలో జస్టిస్ పంచోలి 57వ స్థానంలో ఉన్నారని, ఆయనకంటే సీనియర్లుగా ఉన్న పలువురు ప్రతిభావంతులైన జడ్జీలు ఉన్నారని జస్టిస్ నాగరత్న పేర్కొన్నారు. జస్టిస్ పంచోలికి పదోన్నతి కల్పించాలన్న నిర్ణయం జ్యుడీషియల్ నిర్వహణకు ప్రతికూలంగా ఉ ందని, ఇది సుప్రీంకోర్టు కొలీజియం విశ్వసనీయతను ప్రమాదంలో పడేస్తుందని అన్నారు. 4:1 మెజారిటీ-



తో కొలీజియం ఆగస్ట్ 25న జస్టిస్ అరాధేతో పాటు- జస్టిస్ పంచోలిని సిఫారసు చేసింది. సుప్రీంకోర్టుకు వారి నియామకాన్ని 48 గంటల్లోనే, ఆగస్ట్ 27న ప్రకటించారు. జస్టిస్ పంచోలీ 1968, మే 28న అహ్మదాబాద్‌లో జన్మించారు. 2016 జూన్‌లో గుజరాత్ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2023 జులైలో ఆయన పాట్నా హైకోర్టుకు బదిలీ కాగా 2025 జులై 21న పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. జస్టిస్ అరాధే 1964లో జన్మించారు. 2009 డిసెంబర్‌లో మధ్యప్రదేశ్ అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2011 ఫిబ్రవరిలో హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2016లో జమ్మూకాశ్మీర్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2018లో మే నుండి ఆగస్ట్ వరకు మూడు నెలల పాటు- దాని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. జస్టిస్ అరాధే కర్ణాటక హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2022 అక్టోబర్ వరకు దాని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. 2023 జులైలో తెలంగాణ ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు అనంతరం 2025 జనవరి 21న బాంబే హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల జాబితాలో జస్టిస్ అరాధే మూడవ స్థానంలో ఉన్నారు. జస్టిస్ పంచోలి 19వ స్థానంలో ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సహకరించాలి

### – జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 29( ప్రజా జ్యోతి): రాబోతున్న స్థానిక ఎన్నికలు సజావుగా



నిర్వహించేందుకు రాజకీయ ప్రతినిధులు తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు. శుక్రవారం జిల్లా స్థాయిలో స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్ల జాబితాపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఆయా గ్రామ పంచాయితీలలో ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల జాబితాలో ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30వత తేదీ వరకు స్వీకరిస్తామన్నారు. జిల్లాలో 2025, జూలై 1న అందుబాటులోకి వచ్చిన అసెంబ్లీ నియోజకవర్గాల వారి ఓటరు జాబితాననుసరించి గ్రామ పంచాయితీ, వార్డుల వారిగా ఓటరు జాబితా సిద్ధం చేయడం జరిగిందని, వీటిలో ఏమైనా అభ్యంతరాలు ఉ ంటే ఈ నెల 30 వరకు సరిచేసుకోవచ్చని అన్నారు. అలాగే పోలింగ్ బూత్ ల జాబితా, పోలింగ్ కేంద్రాల విషయం ఏవేని అభ్యంతరాలు ఉన్నట్లు అయితే తెలియజేయవచ్చని ఆయన తెలిపారు. ఈ నెల 30న ఆయా మండలాల్లో ఎంపీడీఓలు నిర్వహించే రాజకీయ పార్టీల సమావేశంలో కూడా అభ్యంతరాలు తెలుపవచ్చని అన్నారు. దీని ఆధారంగా ఈ నెల 31న ఆయా అభ్యంతరాలను జిల్లాలోని జిల్లా పంచాయితీ అధికారులు పరిష్కరిస్తారని అన్నారు. ఈ నెల 2న గ్రామ పంచాయితీలలో వార్డుల వారిగా ఫోటోలతో కూడిన తుది జాబితా విడుదల చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. జిల్లాలోని 594 గ్రామ పంచాయతీలలో 5058 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు . జిల్లాలో 6,98,478 ఓటర్లు నమోదు అయ్యారని, ఇందులో 343672 మంది పురుషులు, 354790 మంది మహిళలు, 16 మంది ఇతర ఓటర్లు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డీపీఓ జయసుధ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి కింది ఆక్రమణలు తొలగించాలి..

సిద్దిపేట,ఆగస్టు 29(ప్రజాజ్యోతి):– సిద్దిపేట పాత బస్టాండ్ నుండి కొత్త బస్టాండ్ వెళ్లే మార్గంలోని ప్రధాన బ్రిడ్జి కింది ఆక్రమణలు తొలగించాలని బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు



బైరి శంకర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు.ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ హైమావతిని కలిసి వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బావిస్ కానా(22 కానాల) బ్రిడ్జిగా పేరున్న ఆ బ్రిడ్జి నేడు ఆక్రమణలకు గురికావడంతో కేవలం మూడు,నాలుగు కానాలే ఉ న్నాయన్నారు.బ్రిడ్జ్ పరిసర ప్రాంతాల్లో ఆక్రమణల మూలంగా కానాలు మూసివేయడంతో వర్షాలు పడ్డప్పుడు వరద నీరు పోవడానికి దారి లేక పట్టణంలోని ప్రధాన రోడ్లతో పాటు లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.రెండు రోజులపాటు కురిసిన భారీ వర్షాలకు పట్టణంలోని పలు కాలనీలు,ప్రధాన రోడ్లు జలమయం కావడానికి కారణం బ్రిడ్జి ఆక్రమణే అన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే 22 కానాలు తెరిపిస్తే వరద నీటితో ఇబ్బంది ఉ ండదన్నారు.ఎఫ్టిఎల్,బఫర్ జోన్లో లేఅవుట్ లకు పర్మిషన్ ఇవ్వద్దన్నారు.ఎఫ్టిఎల్,బఫర్ జోన్లో లేఅవుట్ పర్మిషన్ ఇచ్చేటప్పుడు అధికారులు వర్షాభావ పరిస్థితులు దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు.ఈ పర్మిషన్ల మూలంగా లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఏర్పరచుకుంటున్నవారు వర్షాలతో ఇబ్బందులు పడి నిరాశ్రయులు అవుతున్నారని అన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగించాలని డిమాండ్ చేశారు.తొడుపునూరి వెంకటేశం, రాజు,జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## తీరనున్న యూరియా కష్టాలు

మొదటిపేజీ తరువాయి..

భాగంగానే వచ్చే రెండు రోజుల్లో గద్వాల, పెద్దపల్లి, జగిత్యాల, వరంగల్, సనత్ నగర్, జడ్చర్ల, కరీంనగర్, పందిళ్లపల్లి, గజ్వేల్, మిర్యాలగూడ, నాగిరెడ్డిపల్లికి 21,325 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని తెలిపారు. 2025, సెప్టెంబర్ మొదటి వారంలోగా గంగవరం, దామ్ర, కరాయికల్ పోర్టుల నుంచి మరో 29,700 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని చెప్పారు. పోర్టుల నుంచి ఆదిలాబాద్, జడ్చర్ల, గద్వాల, వరంగల్, మిర్యాలగూడ, పందిళ్లపల్లి, సనత్ నగర్, గజ్వేల్ ప్రాంతాలకు యూరియా చేరుకుంటుందని.. అక్కడి నుంచి డిమాండ్ పరంగా జిల్లాలకు పంపిణీ చేస్తామని తెలిపారు.

గత రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షం కురిసిన విషయం తెలిసిందే. ఈ వర్షానికి రాష్ట్రంలోని చాలా జిల్లాలో తీవ్రంగా పంట దెబ్బతిన్నది. ఈ క్రమంలో శక్రవారం సాయంత్రంలోగా పంట నష్టంపై సమగ్ర నివేదిక అందించాలని అధికారులను మంత్రి తుమ్మల ఆదేశించారు. బృందాలుగా ఏర్పడి జిల్లాలలో పర్యటించి, పంట నష్టం వివరాలను సేకరించాలని అధికారులకు సూచించారు. ఈ మేరకు వరద ప్రభావిత జిల్లా కలెక్టర్లతోమంత్రి తుమ్మల మాట్లాడారు. తెలంగాణ కాంగ్రెస్ నేతల ఒత్తిడి వల్ల కేంద్ర ప్రభుత్వం యూరియాను సరఫరా చేసిందని పేర్కొన్నారు. యూరియా కొరతతో కొంతమంది రాజకీయలు చేశారని మండిపడ్డారు. యూరియాను త్వరలోనే అన్ని జిల్లాలకు సరఫరా చేస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా సాయంత్రం వరదల పంట నష్టంపై సమావేశం నిర్వహిస్తారని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

## నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ

మొదటిపేజీ తరువాయి..

కార్యదర్శి రామకృష్ణారావు, సెక్రటరీ రఘునందన్ రావు, అడిషనల్ సెక్రటరీ (ఫైనాన్స్)- రాయ రవి, డైరెక్టర్ (ప్రోటోకాల్)- శివలింగయ్య హాజరయ్యారు. హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ- రవి గుప్తా, మహేష్ భగవత్, విక్రమ్ సింగ్ మాన్, సైబరాబాద్,రాచకొండ కమిషనర్లు సుధీర్ బాబు, అవినాష్ మహంతి, ఇంటెలిజెన్స్ ఐజి- కార్తికేయ, అసెంబ్లీ ఛీఫ్ మార్షల్- కర్ణాకర్, కౌన్సిల్ చీఫ్ మార్షల్ సంజీవ రెడ్డిలు హాజరయ్యారు. కాళేశ్వరంపై కమిషన్ నివేదికపై చర్చించడమే ప్రధాన అజెండాగా శనివారం నుంచి రాష్ట్ర అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు ప్రారంభం కానున్నాయి. అత్యంత కీలకమైన అంశం కావడంతో.. అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాడివేడి చర్చ జరుగనున్నది. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో నిర్ణయాలు తీసుకున్న తీరు.. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగడంపై 16 నెలలపాటు- విచారణ జరిపిన జస్టిస్ పిసి ఘోష్ కమిషన్, జూలై 31న ప్రభుత్వానికి నివేదికను అందజేసింది. కాళేశ్వరం నివేదికపై ఇప్పటికే కేబినెట్‌లో చర్చ జరిగింది. అధికారులతో పాటు- బిఆర్ఎస్ పార్టీకి చెందిన కీలక నేతలు బాధ్యులు అని పిసి ఘోష్ తేల్చడంతో అసెంబ్లీలో చర్చించి అందరి నిర్ణయాలు తీసుకున్న తర్వాత ముందుకెళ్తామని సిఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. తమకు పూర్తి నివేదిక అందిన తర్వాత అసెంబ్లీలో ఈ అంశంపై ప్రభుత్వాన్ని నిలదీస్తామంటూ ఇప్పటికే హరీష్‌రావు వెల్లడించారు. కాళేశ్వరం కమిషన్ నివేదిక ప్రభుత్వానికి అందినప్పటి నుంచే అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది.

## కమిషన్ చెల్లింపులో నిర్లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

ఆరోపించారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి రాష్ట్రంలోని అన్ని రేషన్ షాప్‌ల బంద్ నిర్వహిస్తున్నట్లు-, సెప్టెంబర్ 4వ తేదీన అసెంబ్లీ ముట్టడిస్తామని ఆయన గురువారం సివిల్ స్లపై భవన్ వద్ద ఆయన విలేకరుల సమావేశంలో ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు నెలల నుంచి డి రేషన్ డీలర్లకు కమిషన్ డబ్బులు, రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న గన్ని బ్యాగ్స్ డబ్బులు రావడంలేదన్నారు. దీంతో రేషన్ డీలర్లు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆగస్టు 31వ తేదీ వరకు రేషన్ డీలర్లకు కమిషన్ డబ్బులు విడుదల చేయకుంటే సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి రేషన్ షాపులు మూసివేసి తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాలు చేస్తామన్నారు. రెండో తేదీన ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా, మూడో తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industri
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967